# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

మంగళవారం 3, డిసెంబర్ 2024 16 పేజీలు


## విద్యుత్ సరఫరా పనులను వేగవంతంగా పూర్తి చేయాలి



16లో.. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

# భారమైన బడి బ్యాగు

- పిల్లల ఆరోగ్యం పై ప్రభావం చూపనున్న బరువు
- అమలుకు నోచని నో బ్యాగ్ డే
- బ్యాగు బరువు నిర్ణయించిన నూతన జాతీయ విద్యా విధానం
- బుట్ట దాఖలైన ఎస్ఎంసి సభ్యుల సూచనలు





ప్రభాతవార్త,కరీంనగర్ : విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వము ఎన్నో కార్యక్రమాలు, పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. మౌలిక సదుపాయాల కల్పనకు మన ఊరు మనబడి, అమ్మ ఆదర్శ పాఠశాలల కింద లక్షలాది రూపాయలు మంజూరు చేసిన సంగతి తెలిసిందే. విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేందుకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్నారు. పదవ తరగతిలో మెరుగైన ఫలితాల సాధనకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. విద్యార్థులకు రెండు జతల యూనిఫామ్ పంపిణీ చేస్తున్నారు. పాఠ్యపుస్తకాలు ఉచితంగా అందజేస్తున్నారు. పక్క భవనాల నిర్మాణానికి..

2 లో..

## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కోచింగ్



కరీంనగర్, ప్రభాతవార్త: ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల సమన్వయంతో విద్యార్థులకు పలు పోటీ పరీక్షలకు కోచింగ్ ఇవ్వనున్నట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వ పాఠశాలల యజమానులతో ఒప్పందం కుదుర్చుకున్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల యాజమానులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు వివిధ రంగాల్లో రాణించేందుకు గాను ప్రైవేటు పాఠశాల యజమానులు చేయూతనివ్వాలనీ, గతంలో కోరడం జరిగిందని తెలిపారు. అందుకు పలు ప్రైవేట్ సంస్థల యజమానులు ముందుకు వచ్చి ప్రభుత్వంతో పలు ఒప్పందాలు కుదుర్చుకోవడం అభినందనీయమన్నారు.

9లో..



16వ పేజీలో...

### రామగుండంలో నాణ్యమైన వైద్యం

## ప్రతి నిరుపేదకు అందేలా ప్రత్యేక ప్రణాళిక

**రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

**ప్రభుత్వ నర్సింగ్ కళాశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే**

గోదావరిఖని, ప్రభాతవార్త:


రామగుండంలో నాణ్యమైన వైద్యం ప్రతి నిరుపేదకు అందే విధంగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. గోదావరిఖనిలో ప్రభుత్వ నర్సింగ్ కళాశాలను శిలాఫలం ఆవిష్కరించి, రిబ్బన్ కట్ చేసి ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సోమవారం ప్రారంభించారు. అదేవిధంగా రామగుండం నియోజక వర్గంలో ఉన్న ట్రాన్స జెండర్లను దృష్టిలో ఉంచుకొని మైత్రి ట్రాన్స్ క్లినిక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రామగుండం పారిశ్రామిక ప్రాంతాన్ని మంత్రి శ్రీధర్‌బాబు సహకారంతో పూర్తి స్థాయిలో మెడికల్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వం కూడా పూర్తి సహాయ, సహకారాలు అందజేస్తుందని తెలిపారు. గడీల పాలనకు తెరపడి ప్రజా పాలన అధికారంలోకి వచ్చి నేటితో సంవత్సర కాలం పూర్తయిందని అన్నారు.

# భారమైన బడి బ్యాగు

మొదటి పేజీ తరువాయి

నిధులు మంజూరు చేయడంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టి ప్రైవేటు పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వము అన్ని రకాల చర్యలు తీసుకుంటుంది. విద్యార్థుల సంక్షేమానికి వారు చదువులో రాణించేందుకు వినూత్న పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారు. అంతేకాకుండా క్రీడల్లో రాణించేందుకు కూడా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్న సంగతి తెలిసిందే. కానీ విద్యార్థులకు భారంగా పరిణమించిన స్కూల్ బ్యాగ్ల బరువు విషయంలో మాత్రం ప్రభుత్వము, అధికారులు పట్టనట్లుగా వ్యవహరించడంపై సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ఉదయాన్నే విద్యార్థులు బరువుతో కూడిన స్కూల్ బ్యాగులను భుజాన వేసుకొని భారంగా నడుస్తూ వెళ్లడం ప్రతి ఒక్కరు గమనిస్తున్నారు. బడి బ్యాగుల బరువు పిల్లల ఆరోగ్యం పై ప్రభావం చూపే అవకాశాలు లేకపోలేదు. విద్యార్థుల బంగారు భవిష్యత్తు అటు ఉంచితే భారమైన బ్యాగులు వారిని అనారోగ్యానికి గురి చేసే పరిస్థితులు కనిపిస్తున్నాయి. బ్యాగుల మోత తల్లిదండ్రులకు ఇబ్బందిగా అనిపిస్తున్నప్పటికీ తప్పని పరిస్థితుల్లో వారు కూడా ఏమి అనలేకపోతున్నారు. పిల్లలు మంచిగా చదువుకొని ప్రయోజకులు కావాలని ఆశిస్తున్నారు. బ్యాగుల బరువు విషయంలో మాత్రం పరిస్థితులప్రకారం నడుచుకుంటున్నారు. పిల్లల శరీర బరువులు బ్యాగు బరువు 10 శాతం మించవద్దని విద్యావేత్తలు పలుసార్లు సూచించారు. కానీ అమలు జరగడం లేదు. పాఠశాలల మేనేజ్మెంట్ కమిటీల సభ్యులకు ప్రభుత్వానికి సూచించారు. లిఖితపూర్వకంగా బడి బ్యాగు బరువు విషయమై విన్నవించారు. అయినప్పటికీ వారి వినతులు బుట్ట దాఖలు అయ్యాయి. విద్యా సంవత్సరం ప్రారంభంలో బడి బ్యాగుల బరువు తగ్గించాలని అనుకోవడం వరకే సరిపోతుంది తప్ప ఆచరణలో కార్యరూపం దాల్చడం లేదు. జాతీయ విద్యా కమిషన్ 2005 స్కూల్ బ్యాగ్ 2020 విధానంలో పుస్తకాల బ్యాగుపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నెలలో ఒకరోజు పుస్తకాల నుంచి విముక్తి (నో బ్యాగ్ డే) కల్పించాలని సూచించారు. రాష్ట్ర విద్యాశాఖ విద్యా కమిషన్ సూచనలను ఆమోదించింది. ప్రతి నెల మూడో శనివారం అమలు చేయాలని నిర్ణయించినప్పటికీ అమలు మాత్రం జరగడం లేదు. యధా ప్రకారం విద్యార్థులు భారమైన బ్యాగులతో పాఠశాలలకు వెళ్తున్నారు. పలు రాష్ట్రాల్లో నో బ్యాగ్ డే అమలు చేస్తున్నప్పటికీ తెలంగాణలో మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్న పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ పాఠశాలల్లో రెండు లక్షల 11 వేల మంది విద్యార్థులు చదువుకుంటున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు సైతం బరువుతో కూడిన బ్యాగులను భుజాన వేసుకొని వెళ్తున్నారు. ప్రైవేటు యాజమాన్యాల పాఠశాలల్లో మరింత బరువైన బ్యాగులు వేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. నూతన జాతీయ విద్యా విధానం 2020 ప్రకారం బ్యాగు బరువు ఎంత ఉండాలో నిర్ణయించింది. ప్రథమ, ద్వితీయ తరగతి చదివే విద్యార్థుల బ్యాగు బరువు 1.6 నుండి 2.5 కిలోలు ఉండాలి. మూడు నుంచి 5వ తరగతి వరకు చదువుకునే విద్యార్థుల బ్యాగు బరువు 1.7 నుంచి 2.5 కిలోల బరువు ఉండాలి. ఆరు , ఏడు తరగతులు చదివే విద్యార్థుల బ్యాగు బరువు రెండు నుంచి మూడు కిలోలు ఉండాలి. ఎనిమిదవ తరగతి చదివే విద్యార్థుల బ్యాగు బరువు 2.5 కిలోల నుండి మూడు కిలోల బరువు ఉండాలి. 9, 10 తరగతులు చదివే విద్యార్థుల బ్యాగు బరువు 3.5 నుండి 5 కిలోల బరువు ఉండాలి. కానీ అంతకంటే ఎక్కువగానే బరువు ఉంటుంది. ఇప్పటికే ఎంతోమంది విద్యార్థులు భారమైన బడి బ్యాగులతో అనారోగ్యంతో బాధపడుతున్న సంఘటనలు లేకపోలేదు. నూతన జాతీయ విద్యా విధానము 2020 ప్రకారము నిర్ణయించిన బ్యాగుల బరువులను అమలు చేస్తే తప్ప సమస్యకు పరిష్కారం దొరకదు. లేనిపక్షంలో విద్యార్థులు బరువైన బ్యాగులు భుజాన వేసుకొని వెళ్లక తప్పదు. పిల్లలపై అధిక బరువు పడితే రానున్న రోజుల్లో నాడీ వ్యవస్థ పై ప్రభావం చూపే అవకాశాలు ఉంటాయని పలువురు డాక్టర్లు అభిప్రాయపడుతున్నారు. నడుము, మెడ, భుజాల నొప్పులు వస్తాయంటున్నారు. కండరాల నొప్పితోపాటు ఛాతి మీద ఒత్తిడి కూడా పెరిగే అవకాశం ఉంది. వెన్నుముకలో కూడా సమస్యలు వచ్చే అవకాశాలు లేకపోలేదు. దీంతో పిల్లల్లో ఎముకల పెరుగుదల తగ్గుతుందని డాక్టర్లు అంటున్నారు. ప్రైవేటు పాఠశాలల్లో చదివే విద్యార్థుల ఇళ్ల ముందుకే బస్సులు వస్తాయి. వారికి బ్యాగులు ఎక్కువ దూరము మోసే అవసరము ఉండదు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు మాత్రం బ్యాగులు భుజాన వేసుకొని పాఠశాలలకు వెళ్లడంతో ఇబ్బందులు తప్పడం లేదు. సీసీఈ పద్ధతి పాఠశాలల స్థాయిలో అమలు జరుగుతున్నప్పటినుంచి పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు సంఖ్య పెరిగింది. ప్రాజెక్టు వర్కులు చేయాల్సి వస్తుంది. దీంతో బ్యాగుల బరువు కూడా పెరిగింది. ముందు ముందు మరింత బ్యాగుల బరువు పెరిగే అవకాశం ఉన్నందున ప్రభుత్వము, అధికారులు ముందు జాగ్రత్తగా బ్యాగుల బరువు నివారణకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు ఎస్ఎంసి సభ్యులు అభిప్రాయపడుతున్నారు.

## కాంగ్రెస్ సర్కార్ వైఫల్యాలపై బిజెపి నిరసన



కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలు, వాగ్దానాలు , ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో బిజెపి శ్రేణులు ఆందోళన కార్యక్రమాలు సోమవారం నిర్వహించారు. ఆయా నియోజకవర్గాల్లో ఈ సందర్భంగా భారీ వాహన ర్యాలీ నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా, నినాదాలు చేశారు. కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట చేపట్టిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు బాస సత్యనారాయణరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి అడ్డగోలు హామీలు వాగ్దానాలు చేసిందన్నారు.. ముఖ్యంగా 100 రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని ఏ ఒక్క గ్యారెంటీ పథకాన్ని కూడా సక్రమంగా అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్ అన్ని వర్గాల ప్రజలను నమ్మించి మోసం చేసిందన్నారు. ఎన్నికల ముందు పంటకు 500 బోనస్ అని , నేడు కేవలం సన్నవడ్లకే 500 బోనస్ అని రైతాంగాన్ని కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. రైతు భరోసా ను ఎగ్గొట్టిందన్నారు. రుణమాఫీ ప్రక్రియను గందరగోళంగా మార్చి, రైతుల జీవితాలతో ఆడుకుంటూనరని అన్నారు. కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుగ్గిలపు రమేష్, కొట్టే మురళీకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు కళ్లెం వాసుదేవ రెడ్డి , మీడియా కన్వీనర్ కటకం లోకేష్, అసెంబ్లీ కన్వీనర్ దూబల శ్రీనివాస్, కార్పొరేటర్లు కోలగని శ్రీనివాస్, పెద్దపల్లి జితేందర్, పవన్, బండ రమణారెడ్డి, శ్రీనివాస్ , కన్న బోయిన ఓదెలు, సోమిడి వేణు, జాన పట్ల స్వామి, బల్వీర్ సింగ్ , మామిడి చైతన్య , తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో బిజెపి బైక్ ర్యాలీ..



మానకొండూరు, ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మానకొండూరు నియోజకవర్గం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ బైక్ ర్యాలీ చేపట్టారు. సోమవారం కేశవపట్నం మండలం కొత్తగట్టు నుండి కేశవపట్నం, తాడికల్, గట్టుదుద్దనపల్లి, చెంజర్ల, మానకొండూర్,మన్నెంపల్లి, ఇందిరానగర్, రామకృష్ణకాలనీ, తిమ్మాపూర్, ఎల్ఎండి కాలనీ, అలుగునూర్ చౌరస్తా వరకు బిజెపి మానకొండూర్ నియోజకవర్గ స్థాయి "బైక్ ర్యాలీని చేపట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పలు నినాదాలు చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి యేడాది గడుస్తున్న ఏ ఒక్క హామీ నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసి, కాంగ్రెస్ విజయోత్సవ సంబరాలు జరుపుకోవడం సిగ్గుచేటు అన్నారు.. కాంగ్రెస్ పార్టీ ప్రజలను 6 గ్యారెంటీలు, 66 మోసాలతో మోసం చేసిందని ఆరోపించారు. ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయకపోతే రానున్న రోజుల్లో బిజెపి ఆధ్వర్యంలో ప్రజల పక్షాన ఉద్యమిస్తామన్నారు. మానకొండూర్ బిజెపి మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధులు అలివేలు సమ్మిరెడ్డి, బొంతల కళ్యాణ్ చంద్ర, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య, కిసాన్ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షుడు ఏలేటి చంద్రారెడ్డి, కేశపట్నం మండల అధ్యక్షులు ఏనుగు అనిల్,గన్నేరువరం మండల అధ్యక్షులు నగునూరి శంకర్, బెజ్జంకి మండలం అధ్యక్షులు కొలిపాక రాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మైత్రి ట్రాన్స్ క్లినిక్ ని వినియోగించుకోవాలి
## కలెక్టర్ పమేలా సత్పతి వర్చువల్ గా ప్రారంభించిన ముఖ్యమంత్రి

కొత్తపల్లి,ప్రభాత వార్త:

కరీంనగర్ ప్రధాన ఆస్పత్రిలో ఏర్పాటుచేసిన మైత్రి ట్రాన్స్ క్లినిక్ ని



ట్రాన్స్ జెండర్లు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కోరారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో మైత్రి ట్రాన్స్ క్లినిక్ లను, ప్రభుత్వ



పారామెడికల్ నర్సింగ్ కళాశాలలను వర్చువల్ గా సోమవారం ప్రారంభించారు. కరీంనగర్ జిల్లాలోని కొత్తపెల్లి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో నర్సింగ్ కళాశాలను, ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో మైత్రి ట్రాన్స్ క్లినిక్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రంగారెడ్డి జిల్లా నుండి వర్చువల్ గా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవాలకు హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మైత్రి ట్రాన్స్ క్లినిక్ ను ఉద్దేశించి మాట్లాడారు. ట్రాన్స్ జెండర్ ల కోసం ఏర్పాటుచేసిన మైత్రి క్లినిక్ లో ట్రాన్స్ జెండర్లు ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ఆస్పత్రి సూపరింటెండెంట్ వీరారెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి సబిత, ఆర్ఎంఓ నవీన, సఖి అడ్మిన్ లక్ష్మీ పాల్గొన్నారు

## ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను
# వెంటనే అమలు చేయాలి

శంకరపట్నం ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభుత్వ 6 గ్యారెంటీలు,ఎన్నికల హమీల అమలులో వైఫల్యాలను,పాలనా వైఫల్యాలను నిరసిస్తు,తెలంగాణ రాష్ట్ర బీజేపీ శాఖ పిలుపు మేరకు సోమవారం మానకొండూర్ నియోజకవర్గ స్థాయి శంకరపట్నం మానకొండూరు, తిమ్మాపూర్ మండలాలు బైక్ ర్యాలీ" నియోజకవర్గ బీజేపీ శాఖ అధ్వర్యంలో శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామం నుండి మానకొండూర్ మండలం రామకృష్ణకాలనీ మీదుగా అలుగునూరు చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమములో బిజేపి జిల్లా ప్రధానకార్యదర్శి,మాడ వెంకట్ రెడ్డి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేదా మహిపాల్ రెడ్డి .బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల



వేంకట్ రెడ్డి . బీజేపీ జిల్లా అధికార ప్రతినిధులు అలుగువెల్లి సమ్మిరెడ్డి, బొంతాల కల్యాణ్ చంద్ర బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు కొమురయ్య ఏలేటి చంద్రరెడ్డి శంకర పట్టణం మనకొండోర్ గన్నెరువరం బెజ్జంకి.మండల అధ్యక్షులు ఏనుగుల అనిల్,రాపాక ప్రవీణ్,నగునూరి శంకర్ కోలి పాక రాజు దసరపు నరేందర్. కత్తి ప్రభాకర్ గొట్టే ముక్కల తిరుపతి రెడ్డి సొన్నకుల శ్రీనివాస్ బోణాల మోహన్ ఎర్రోజు లక్షమన్ కోటా శ్రవణ్ రెడ్డి కనుకం సాగార్ బీజిలి సారయ్య ప్రదీప్ పల్లె శివారెడ్డి .అడప రవి. చిగురు శ్రీనివాస్. రాసమల శ్రీనివాస్. బోడ తిరుపతిరెడ్డి. దాసరి సంపత్. బొజ్జా సాయి ప్రకాష్. పుదారి రమణ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ఏడాది పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారు

**ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

ధర్మపురి ప్రభాతవార్త:



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయిందని, కాంగ్రెస్ ఏడాది పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం లక్ష్మణ్ కుమార్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 4న పెద్దపల్లి జిల్లాలో యువ వికాస్ పేరుతో నిర్వహించనున్న బహిరంగ సభకు ధర్మపురి నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని, రూ .2 లక్షల లోపు రైతుల రుణాలను మాఫీ చేయడం జరిగిందని, టెక్నికల్ సమస్యలతో కొందరు రైతుల వి మాఫీ కాలేదని, వాటిని కూడా త్వరలో మాఫీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులు వరి ధాన్యం విక్రయించే విషయంలో రైస్ మిల్లర్స్ కోతల పేరుతో రైతులకు నష్టం కలిగించారని, ఆ సమయంలో మంత్రిగా ఉన్న కొప్పుల ఈశ్వర్ నియోజకవర్గ రైతుల కోసం ఏనాడు చర్యలు తీసుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక రైతులకు సన్నరకం ధాన్యంపై బోనస్ అందించడం జరుగుతుందని, వరి ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఉద్యోగాల నియమాకులతో పాటు, అభివృద్ధి ,సంక్షేమ పథకాలను అమలు చేసే విషయంలో చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని అన్నారు. ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వానికి పలు అంశాలలో ప్రతి పాదాలను పంపించడం జరిగిందని అన్నారు. డిసెంబర్ 7న ధర్మపురిలో ప్రజా పాలన విజయోత్సవ సభను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే నియోజకవర్గ ప్రజలు తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనభట్ల దినేష్, వేముల రాజేష్, చిలుముల లక్ష్మణ్, చీపిరిశెట్టి రాజేష్, కుంట సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## టాలెంటెడ్ టెస్టులో ప్రథమ బహుమతి పొందిన గాయత్రిని

**-అభినందించిన ఎంఈఓ**

ఓదెల ప్రభాతవార్త:



ఓదెలమండలకేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల లో రామానుజం జన్మదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ గణిత ఫోరంఆధ్వర్యంలో సోమవారం మ్యాస్ టాలెంట్ టెస్టు నిర్వహించగా ఈపోటీలోమండల పరిధి లోని అన్నిఉన్నపాఠశాలలలోని పదవ తరగతి చదుచున్న విద్యార్థులు పాల్గొన్నారు డి.పి.హెచ్. జి.ప.ఉన్నత పాఠశాల కనగర్తి విద్యార్థిని కొలిపాక గాయత్రీ( 28/30)మార్కులతో మండలం లోప్రథమస్థానంలో నిలిచింది విద్యార్థి గాయత్రీ పెద్దపల్లి జిల్లా లో డిసెంబర్ 11న పెద్దపల్లి జిల్లా స్థాయిలో జరిగే టాలెంటెడ్ టెస్ట్ లో పాల్గొనబోయే కుమారి గాయత్రిని ఎంఈఓ మరియు ప్రధానోపాధ్యాయులు ఎర్రం రమేష్, స్కూల్ అసిస్టెంట్ గణితం ఉపాధ్యాయులు డి .రామచందర్ నాతోపాటు ఉపాధ్యాయులు అభినందించారు

## 4న జరిగే సీఎం సభను విజయవంతం చేయండి

ఓదెల ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు , పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజి చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ అన్నారు ఓదెల మండలం లోని కొలనూరు గ్రామంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించినారు ఈ సందర్భంగా ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సీఎం రేవంత్ రెడ్డి వేలాదిగా నర్సింగ్ ఆఫీసర్స్, పోలీసు కొలువులు, గ్రూప్ 4 తదితర ఉద్యోగాలు ఏడాది తిరగకముందే సుమారు 60 వేల వరకు ఉద్యోగాలు చేపట్టారన్నారు. నిరుద్యోగులకు కొలువులు రావాలన్న, రైతులకు రుణమాఫీ కావాలన్నా, ప్రజలకు సంక్షేమ ఫలాలు అందాలన్నా కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందన్నారు. మూడు లక్షల మంది రైతులకు రుణమాఫీ చేయడంతో పాటు పంట పండించిన ప్రతి రైతుకు పంట గిట్టుబాటు ధరతో పాటు క్వింటాలకు 500 బోనస్ ఇవ్వడంతో రైతన్నలు సీఎం రేవంత్ రెడ్డికి పరిపాలన బాగుంది అని అన్నారు. పెద్దపెల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తూ గింజ కటింగ్ లేకుండా వరి ధాన్యం అమ్మి స్తూ రైతన్నల పంటకు బాసటగా నిలుస్తున్నారు అన్నారు. ఈనె ల 4న పెద్దపెల్లిలో జరిగే ప్రజా పాలన విజయోత్సవ సభలో గ్రూప్ ఫోర్త్ లో ఉద్యోగాలు సాధించిన తొమ్మిది వేల మందికి ఉద్యోగ పత్రాలు ఇవ్వడంతోపాటు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తున్న సందర్భంగా మన ఓదెల మండలం నుండి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు



## సనాతన ధర్మాన్ని హిందువులు పాటించాలి

పెద్దపల్లి టౌన్ ప్రభాతవార్త :



సనాతన ధర్మాన్ని ప్రతి ఒక్క హిందువు పాటించాలని సనాతన ధర్మ విశిష్టతను గుర్తించి అనేకమంది హిందూ విధానాలను అవలంభిస్తున్నారని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ స్వరూప్ కిరణ్ అన్నారు. సోమవారం జిల్లాకేంద్రంలోని వైశ్యభవనంలో జరిగిన శ్రీశ్రీమద్భగవద్గీత శ్లోకాల కంఠస్థ పోటీలను నిర్వహించారు. 22 పాఠశాలకు చెందిన విద్యార్థులు 130 మంది కంఠస్థ పోటీల్లో పాల్గొన్నారు పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు నగదు తో పాటు బహుమతులు అందజేశారు. సనాతన ఆధ్యాత్మికతే హిందువులను ఒక్కటి చేస్తుందన్నారు. భగవద్గీతను తప్పనిసరిగా చదవాలని, ప్రతీ ఒక్కరి జీవితంలో భగవద్గీతను భాగం చేసుకోవాలని సూచించారు. అయోధ్య రవీందర్, నాగుల మల్యాల సత్యం, ఆసరి రమేష్, బొమ్మకంటి రవి, మురళిమోహన్, రాజేందర్, తిరుమల, తారాబాయి, కవితక్క, వేదశ్రీ, తదితరులు పాల్గొ న్నారు విజేతలుగా నిలిచిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు పంపించను న్నట్లు తెలిపారు

## ప్రభుత్వ విప్‌పై విమర్శలు అర్ధరహితం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

నిత్యం ప్రజాక్షేత్రంలో ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రజల సమస్యలు పరిష్కరిస్తున్న వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి పై బిఆర్ఎస్ నాయకులు తోట ఆగయ్య విమర్శలు చేయడం అర్ధరహితమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమీద్ అన్నారు. సోమవారం పార్టీ నాయకులతో కలిసి గంభీరావుపేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. తోట ఆగయ్య వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఈ విధంగానే మాట్లాడితే బుద్ధి చెప్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 11 నెలల కాలంలోనే 50 వేల ఉద్యోగాలు ఇచ్చినటువంటి ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి దక్కుతుందని, గృహ అవసరాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇచ్చి రుణమాఫీ సన్న వడ్లకు 500 బోనస్ తదితర ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం బి ఆర్ ఎస్ నాయకులకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ అధికారంలో ఉండగా రేవంత్ రెడ్డి పై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించారన్నారు. చట్టం తన పనితాను చేసుకుంటుందని చట్టం ఎవరికి చుట్టం కాదని సిరిసిల్ల జిల్లాలో బొల్లి రామ్మోహన్ ఏ విధంగా అయితే ఇసుక అక్రమ రవాణా, భూములు కబ్జా చేశాడని పోలీసులు అరెస్టు చేస్తే అక్రమ అరెస్టులని ఇష్టం వచ్చినట్టు మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఎద్దేవ చేశారు. ఇలాగే మాట్లాడితే తోట ఆగయ్య ఇంటిని ముట్టడి చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పాప గారి రాజు గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మూల రామచంద్ర రెడ్డి, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు దేశెట్టి రాజశేఖర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాతూరు అంజిరెడ్డి, ఎడబోయిన ప్రభాకర్, రాజనర్సు, విట్టల్ నాయక్,గుర్రం రాజు గౌడ్,మల్యాల రాజ్వీర్, ఒరుగంటి నరసింహులు గౌరీ శంకర్, గోపగారి లక్ష్మీనారాయణ గౌడ్, లక్కం బాబు,బంగ్లా రాజు గౌడ్, రాజిరెడ్డి,ప్రసాద్ రావు,లచ్చయ్య,జంగం రాజు, తో పాటు తదితర నాయకులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## భూవివాదంలో అన్నదమ్ముల మధ్య ఘర్షణ

**- ఇద్దరిపై కేసు నమోదు**

చందుర్తి డిసెంబర్ 2 ప్రభాత వార్త :

భూ వివాదం లో అన్నదమ్ములు ఒకరిపై ఒకరు కర్రలతో దాడి చేసుకున్న సంఘటన చందుర్తి మండలం కొత్తపేట గ్రామంలో సోమవారం జరిగింది. పోలీసుల, గ్రామస్తుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన పిట్టల శంకర్, పిట్టల లక్ష్మణ్ అన్నదమ్ముల మధ్య దారి విషయంలో గొడవ తలెత్తింది. దీంతో ఇరువురు కర్రలతో దాడి చేసుకోవడంతో శంకర్ తలకు గాయం కాగా, లక్ష్మణ్‌కు చేతికి గాయం అయింది. శంకర్ ను కరీంనగర్ తరలించగా, లక్ష్మన్ ను వేములవాడలోని ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

## నీటి సంపులో పడి చిన్నారి మృతి

**-మిన్నంటిన కుటుంబీకుల రోదనలు**

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ముద్దులొలికే మాటలతో ఇంట్లో తిరిగాడుతున్న పాపకు అప్పుడే నూరేళ్లు నిండాయి. పాప మృతి కుటుంబీకులు జీర్ణించుకోలేక వారి రోదనలు మిన్నంటాయి. ప్రమాద వశాత్తు నీటి సంపులో పడి చిన్నారి మృతి చెందిన సంఘటన సోమవారము గంభీరావుపేట మండలంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని నర్మాల గ్రామానికి చెందిన ఉప్పలయ్య శ్రీనివాస్, మాధవిల మూడవ సంతానమైన దేవిక(18) నెలల బాలిక ఆడుకుంటూ నీటి సంపు వద్దకు వెళ్లి ప్రమాదవశాత్తు సంపులో పడి మృత్యువాతకు గురైంది. తల్లిదండ్రులు పొలం పనులకు వెళ్లారు. తాత నీటి సంపు వద్దకు వెళ్లి కాళ్లు కడుక్కునే తరుణంలో నీటి సంపులో పాపని చూసి బోరుణ విలపించారు. తక్షణం 108 సహాయంతో ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకవెళ్లగా పాప అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై శ్రీకాంత్ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. నీటి సంపులో పడి పాప మృతి చెందిన విషయం గ్రామంలో దహనంలా వ్యాపించడంతో పాపని చూడడానికి వెళ్ళిన వారంతా కన్నీటి పర్వతమయ్యారు. అప్పుడే నీకు నూరేళ్లు నిండాయని కుటుంబీకుల రోదనలు మిన్నంటాయి. అక్కడి ఉండి చూసిన వారంతా కంటతడి పెట్టారు.

## ధాన్యం వ్యాను బోల్తా

గొల్లపల్లి, ప్రభాతవార్త:

జగిత్యాల నుండి ధర్మారం వైపు వరి దాన్యం లోడుతో వెళ్తున్న డీసీఎం వ్యాను సోమవారం సాయంత్రం గొల్లపల్లి మండలం లోని దట్నూర్ మూలమలుపు వద్ద బోల్తా పడింది. ఈ ఘటనలో డ్రైవర్ కు స్వల్ప గాయాలయ్యాయని మూలమలుపు వద్ద కంట్రోల్ కాక బోల్తా పడినట్టు స్థానికులు తెలిపారు

## పత్తిపాక రిజర్వాయర్ పై సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే

ప్రభాత వార్త ఎలిగేడు:



పత్తిపాక లక్ష్మీనరసింహ రిజర్వాయర్ పై సోమవారం పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు శివ పెల్లి గ్రామంలోని ఆయన స్వగృహంలో నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ 2950 కోట్ల గేయంతో 5 టీఎంసీ నీటి నిలువ సామర్థ్యంతో పత్తిపాక లక్ష్మీనరసింహ రిజర్వాయర్ నిర్మించడానికి ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేసిందన్నారు ప్రాజెక్టు పూర్తయితే పెద్దపెల్లి మంథని రామగుండం ధర్మపురి చొప్పదండి నియోజకవర్గం లో ప్రత్యక్షంగా 15 వేల ఎకరాలకు పరోక్షంగా రెండు లక్షల 40 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు

# యువత డ్రగ్స్ కు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దు

మేడిపల్లి, ప్రభాతవార్త :



నేటి యువత ఎక్కువగా డ్రగ్స్ కు బానిసై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, యువత డ్రగ్స్ కు బానిస కాకుండా దూరంగా ఉండాలని కోరుట్ల సీఐ సురేష్ బాబు అన్నారు. మండలంలోని కొండాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రహరీ క్లబ్ ఆధ్వర్యంలో పోలీసులచే విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత సెల్ ఫోన్‌కు దూరంగా ఉండాలని, కుటుంబ సభ్యులకు, ఉపాధ్యాయులకు విలువ ఇవ్వా లన్నారు . బాలికలు ఎన్నవర్మెంటు కలిగి ఉండాలని సూచించారు. జి సి ఈ సి క్లబ్ హెల్ప్ డెస్క్ ను ప్రారంభించారు. అనంతరం పాఠశాల ఆధ్వ ర్యంలో సీఐ సురేష్ బాబు, ఎస్సై శ్యామ్ రాజు లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి ఎస్సై శ్యామ్ రాజ్, ప్రధానోపా ధ్యాయులు సుధాకర్, విసి మెంబర్ మల్హారావు, ఉపాధ్యాయులు రుక్సానా, సదాలక్ష్మి, సుమ లత, నవ్య, మనోహర్, రాజేందర్ రెడ్డి, రాజేందర్ చంద్రప్రకాష్, నరసయ్య, పవన్, దయాకర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన ఏజెన్సీ తో సమీక్ష సమావేశం

కోరుట్ల టౌన్ ప్రభాత వార్త :



కోరుట్ల మండలం లోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత, మోడల్ స్కూల్ మధ్యాహ్న భోజన ఏజెన్సీ సభ్యులకు పట్టణంలోని మండల విద్య వనరుల కేంద్రంలో మధ్యాహ్న భోజనం పై సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి రామక్రిష్ణ మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విధిగా మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం ను విద్యార్థులకు అందించాలని, వంట పాత్రలను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని,నీటినిల్వలు ఉండ కుండా చూడాలని, త్రాగునిటీ ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేవిధంగా చూడాలని ఏజెన్సీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గంగుల నరేశం,సి. ఆర్. పిలు, సి.సి.ఓలు పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లాకు పెద్దపీట వేసిన సీఎం రేవంత్ రెడ్డి -పెద్దపల్లి జిల్లాకు వరాల జల్లులు

పెద్దపల్లి ప్రభాత వార్త: ఈ నెల 4 న పెద్దపల్లి జిల్లాలో జరగబోయే యువ వికాసం పేరుతో ఏర్పాటు చేస్తున్న సభ లో 9 వేల మంది ఉద్యోగులకు నియామక పత్రాలను అందజేయడానికి జిల్లా పర్యటనకు వస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపెల్లి జిల్లాకు సీఎం వరాల జల్లు కురిపించారు. రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావుకు అత్యంత సన్నిహితుడు కావడంతో పెద్ద పెల్లి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలని ఉద్దేశంతో పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు మొన్న జరిగిన ఎన్నికల హామీలో భాగంగా ప్రజలకు ఇచ్చిన హామీలు వాగ్దానాలను అన్నిటిని నెరవేరుస్తున్నారు సీఎం వస్తున్న సందర్భంగా పెద్దపెల్లి జిల్లాలో మహిళా పోలీస్ స్టేషన్ రూరల్ పోలీస్ స్టేషన్ పెద్దపల్లి టౌన్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎలిగేడు మండల పోలీస్ స్టేషన్ తదితర వాటిని మంజూరు చేయిస్తూ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ ఆదేశాలు జారీ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు ఒక్కరోజు ముందే వీటన్నింటికీ మంజూరు కావడం వెనక ఎమ్మెల్యే విజయరమణారావు కృషి చెప్పలేనిది పెద్దపల్లి జిల్లా ప్రజలు, పలు స్వచ్ఛంద సంస్థలు, టీఎన్జీవో సంస్థలు జిల్లాను అభివృద్ధి పథకంలో నడిపిస్తున్న విజయరమణారావుకు కృతజ్ఞతలు తెలిపారు

## యువ వికాస్ సభను పరిశీలించిన మంత్రి దుద్దిళ్ళ

పెద్దపల్లి ప్రభాత వార్త:



డిసెంబర్ 4 న పెద్దపల్లిలో జరగబోయే యువ వికాస్ యువ శక్తి సభ ప్రాంగణాన్ని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణా రావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి సోమ వారం రాత్రి సభా ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లు వేణు, అరుణశ్రీ, రామగుండం సిపి శ్రీనివాస్ ,ఉన్నత అధికారులు, రెవెన్యు డివిజనల్ అధికారులు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, పెద్దపల్లి ,సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ లు మినుపాల ప్రకాష్ రావు, ఈర్ల స్వరూప, చేతి ధర్మయ్య, మస్రత్, పోలీస్ యం త్రాంగం, విద్యుత్ శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపి, పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం

కోరుట్ల టౌన్, ప్రభాత వార్త :




పట్టణంలోని ఇస్తా హోటల్లో ఆర్.ఎం.పి, పి.ఎం.పి అసోసియేషన్ సర్వసభ్య సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొని ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన కమిటీ అధ్యక్షునిగా సంద శ్రీపతి, ఉపాధ్యక్షులుగా ఎండి సిద్ది అలీ, క్యాషియర్ గా సాంబారు అశోక్, సహాయ కార్యదర్శిగా నజీబుల్లా, గౌరవాధ్యక్షులుగా అబ్దుల్లా, కమిటీ గౌరవ సలహదారులుగా ఆడేపు వెంకటేష్, ముఖ్య సలహాదారులుగా ఆకుల స్వామి, కొండబత్తిని సత్యం, జిందం రమేష్ ,ఆడెపు గంగాధర్ ,పసికంటి రామ్మోహన్, అంజాత్ లు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు సంద శ్రీహరి మాట్లాడుతూ ఆర్ఎంపి, పి.ఎం.పి అసోసియేషన్ సభ్యుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీపీ అసోసియేషన్ డాక్టర్లు పాల్గొన్నారు.


## పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం

తంగళ్ళపల్లి,డిసెంబర్ 2,ప్రభాతవార్త:



సంక్షేమ పథకాలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పార్టీలకు అతీతంగా పని చేస్తుందని కాంగ్రెస్ నాయకులు గుగ్గిల శ్రీకాంత్ గౌడ్,అభి గౌడ్ పేర్కొన్నారు.ఈ మేరకు తంగళ్ళపల్లి బద్దెనపల్లి గ్రామంలో కొలాపురి దేవయ్యకు రూ.60000/ సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరు కాగా అందజేసి మాట్లాడారు.పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించడానికి సీఎంఆర్ఎఫ్ ఎంతో సహాయ పడుతుందని అన్నారు.సబ్బండ వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన ధ్యేయమని పేర్కొన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలా ప్రజలను మభ్యపెట్టి పరిపాలన సాగించకుండా...ప్రజల శ్రేయస్సు కోసం పరిపాలన సాగిస్తోన్న నేత సీఎం రేవంత్ రెడ్డి అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి కి,మండలాధ్యక్షుడు టోని లకు లబ్ధిదారుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంఛార్జ్ గుగ్గిల్ల అభి గౌడ్ ,గ్రామశాఖ అధ్యక్షుడు సిరివేరి ఎల్లయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు కొక్కిరాల సూర్యారావు,గుగ్గిల్లా యెల్లయ్య, కోధాధి అంజయ్య,హోలియుద్దీన్, గుగ్గిల్లా ప్రకాష్,తాడగొండ చంద్రయ్య, షాదుల్లా, సరుగు కరుణాకర్,కరికే దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

# కోరుట్ల వార్త



## శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు

కోరుట్ల, ప్రభాతవార్త :



పట్టణంలోని బస్టాండ్ రోడ్ లో గల శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో పోలి పాడ్యమి సందర్భంగా స్వామి వారికి పంచామృతాభిషేకం, రుద్రాభి షేకం, సహస్రనామ మాన్యుసూక్త సహిత అభిషేకం నిర్వహించారు. ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొని ఆలయంలో చేపట్టిన పూజల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారికి అన్న పూజ నిర్వహించగా ఈ వేడుకల్లో పాల్గొన్న భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ చేపట్టారు. షిరిడి సాయి భజన మండలి వారిచే భజన కీర్తనలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో విక్రం, ఆలయ జూనియర్ అసిస్టెంట్ పెడిపల్లి నరసయ్య, ఆలయ అర్చకులు ఉద్దండి శ్రీకాంత్, శ్యాం సుందర్, శ్రీహరి, ఆలయ మాజీ అధ్యక్షులు గుంటుక జ్ఞానేశ్వర్, మాజీ ధర్మకర్తలు అన్నం హరీష్ గాండ్లోజి రాజయ్య, షిరిడి సాయి భక్తమండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు

## రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందన

భీమారం, ప్రభాతవార్త;



ఉమ్మడి జిల్లా హ్యాండ్ బాల్ అసోషియేషన్ జూనియర్స్ అండర్ 19 క్రీడా పోటీల్లో పుప్పాల రచన, చిలువేరి రుచ్చితలు ప్రతిభ కనబరిచారు. నిజామాబాద్ జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనీ ప్రతిభ చూపినట్లు ప్రధానోపాధ్యాయులు జవ్వాజి అశోక్, వ్యాయామ ఉపాధ్యాయుడు పెసరి తిరుమలేశ్ తెలిపారు. వీరిని మండల విద్యాధికారి యాళ్ళ మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యాయులు, సదుల ప్రసాద్, నరుకుల శ్రీధర్, నజీమా సాహెబా, ఎండి అఫ్సర్, కొప్పుల నరేందర్, కొక్కుల జయశ్రీ, నాగమల్ల రమేష్, మిన్నేని నీలిమ, చెరుకు సంధ్యారాణి, ఎస్టేరు రాణీ, నవ్య మరియు గ్రామ మాజీ సర్పంచ్ చెక్కపల్లి అరుణరఘు, మాజీ ఎంపీటీసీ పల్లి అర్జున్, ఏఏపి చైర్మన్ డిండిగల లావణ్య, మాజీ ఉపసర్పంచ్ బసవరాజుల రాజు, మాజీ ఎస్ఎంసి చైర్మన్ నాంపల్లి లక్ష్మినర్సయ్య, గ్రామ పెద్దలు అభినందించారు.

## అధికారుల పర్యవేక్షణ లేకుండా ఎర్ర మట్టి తరలింపు

ముత్తారం, డిసెంబర్ 02, ప్రభాతవార్త.



ముత్తారం మండలం ఖమ్మంపల్లిలో అధికారుల పర్యవేక్షణ లేకుండా ఎర్ర మట్టిని తరలిస్తున్నారని, దీంతో గ్రామ పంచాయతీకి వచ్చే సినారేజ్ నిధులకు పంగనామాలు పెడుతున్నారని గ్రామానికి చెందిన తీర్థాల కొమురయ్య ఆరోపించారు. ఖమ్మంపల్లి గ్రామం సందరెల్లిలో అటవీ ప్రాంతం వద్ద గత కొద్ది రోజులుగా ఎర్రమట్టిని తరలిస్తున్నారని అన్నారు. అధికారుల పర్యవేక్షణ లేకుండా మట్టి తరలింపు జరుగుతుండటం వల్ల గ్రామ పంచాయతీకి వచ్చే సినారేజ్ నిధులు రావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు స్పందించి, అధికారులు పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# పంచాయితీ కార్మికుల పెండింగ్ జీతాలు చెల్లించాలి

## కలెక్టర్‌కు ఏఐటీయూసీ నాయకుల వినతి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:
గ్రామపంచాయతీ కార్మికులకు చెల్లించాల్సి న పెండింగ్ వేతనాలు దీర్ఘకాలికంగా ఉన్న సమస్య లను పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు ముసుగురి హనుమంతు, ఏఐటీయూసి కార్యదర్శి ఎండి ఉస్మాన్ లు మాట్లా డుతూ జగిత్యాల జిల్లాలోని అన్ని గ్రామపం చాయతీలో పనిచేస్తున్న టువంటి సిబ్బందికి సుమారు 3 నెలలుగా వేతనాలు లేక కార్మికులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని మండిపడ్డారు. పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే విడుదల చేస్తూ జీవో నెంబర్ 51ని సవ రించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దుచేసి పాత కేటగిరిలోనే యధావిధిగా అమలు చేయాల న్నారు. పే కమిషన్ నిర్ణయిం చిన మినిమం బేసిక్ ప్రకారం 19వేలు వేతనంగా చెల్లించాలని, అలోపు జీవో నెంబర్ 60 ప్రకారం స్వీపర్లకు రూపాయలు 15,600, పంప్ ఆపరేటర్లు, ఎలక్ట్రిషన్లు, డ్రైవర్లు, కారోబార్, బిల్ కలెక్టర్లకు 19,500 వేలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. కార్మికులందరికీ ఈఎస్ఐ, పిఎఫ్, వారాంతపు, పండుగ, జాతీయ ఆర్థిక సెలవులు మంజూరు చేయాలని, 2011 జనాభా లెక్కల ప్రకారం కాకుండా గ్రామపంచాయతీ అవసర ప్రాతిపదికన కార్మికులను నియమించు కోవాలన్నారు. ట్రాక్టర్ డ్రైవర్ల అందరికీ



పంచాయతీల ద్వారానే డ్రైవింగ్ లైసెన్సులు ఇప్పించాలని, సంవత్సరానికి 3 జతలు యూనిఫాం, సరిపడా చెప్పులు, సబ్బులు, నూనెలు ఇవ్వాలన్నారు. కరోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శిలుగా నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు వెన్న మహేష్, గ్రామపంచాయతీ యూనియన్ అధ్య క్షులు బిట్కు రాములు, మోతి మహేష్, సతీష్, తిరుపతి, గంగు, నర్సు పాల్గొన్నారు.

## జాతీయ కాలుష్య నివారణ దినోత్సవ ప్రతిజ్ఞ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జాతీయ కాలష్య నివారణ దినోత్సవం సందర్భముగా జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ కె.రాము ఆదేశాల మేరకు జిల్లా లోని అన్నీ ఉన్నాత పాటశాలల్లో పర్యవరణ పరిరక్షణలో భాగం గా ఉదయము ప్రార్థన సమయములో కాలుష్య నివారణ ప్రతిజ్ఞ కార్యక్రమము సోమవారము నిర్వహించి నారు. విద్యార్థులకు పర్యవరణ పట్ల అవగాహన కల్పిస్తు భావితరాలకు మంచి ఆరోగ్యము, భవిష్యతు అందెట్లు ప్రతి ఒక్కరు కలిసికట్టుగా కృషి చేయలని ఒకే భావనతో ప్రజలలో కూడా పర్యవరణం పట్ల చైతన్యం తీసుకరావాలని అవగాహన కల్పించారు. ఇట్టి కార్యక్రమములో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లాలో మైత్రి ట్రాన్స్ జెండర్ క్లినిక్ ప్రారంభోత్సవం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:
ట్రాన్స్ జెండర్ లకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం 33 జిల్లాలో మైత్రి ట్రాన్స్ క్లినిక్ లను ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీనిని వర్చువల్ గా సోమవారం ప్రారంభించారు. దీనిలో భాగంగా జగిత్యాల జిల్లాలోని మాత శిశు ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక క్లినిక్ ను జిల్లా అధికారులు ప్రారంభించారు. ఈ క్లినిక్ ల ద్వారా ఆరోగ్య /ఆరోగ్యేతర సేవలపై కౌన్సిలింగ్, లింగ ఆధారిత సేవలు, సాధారణ ఆరోగ్య సేవలు, లైంగికంగా సంక్రమించే వ్యాధులకు చికిత్స, సామాజిక అర్హత సేవలు, ఇతర క్లినిక్ ల్యాబ్ సమాచారం సేవలను ట్రాన్స్ జెండర్లకు అందిస్తారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి డా. నరేష్, మాత శిశు ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ రాములు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ట్రాన్స్ జెండర్ లకు వైద్య సేవలు అందించడానికి ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ట్రాన్స్ జెండర్ లపై ఎలాంటి వివక్ష లేకుండా వారు సమాజంలో అన్ని అభివృద్ధి ఫలాలు పొందాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమంలో చేపట్టినట్లు తెలిపారు. ట్రాన్స్ జెండర్ లకు ప్రభుత్వ ఆర్థిక పునరావాస పథకం కింద నాన్ బ్యాంక్ లింకేజీ కింద 100 శాతం సబ్సిడీ కింద 50,000 రూపాయలు మరియు బ్యాంక్ లింకేజీ ద్వారా 80 సబ్సిడీతో 1 లక్ష రూపాయలు మరియు 70 సబ్సిడీతో 2 లక్షల రూపాయలు అందించడం జరుగుతుందని చెప్పారు. స్వయం ఉపాధి పథకాలపై అవగాహన కల్పిస్తారు. ట్రాన్స్ జెండర్ లకు ఏదైనా సమస్యలు వచ్చినప్పుడు హెల్ప్ లైన్ నెంబర్ : 155326 సంప్రదించగలరు



## రాజకీయ విరమణ ప్రకటించిన మాజీ శాసనమండలి సభ్యులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో మాజీ శాసనమండలి సభ్యులు ప్రొఫెసర్ శ్రీనివాస్ రెడ్డివారి రాజకీయ జీవితానికి విరమణ ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు మరియు సిద్దిపేట శాసనసభ్యులు టి.హరీష్ రావు మాజీ మంత్రులు జి.రాజేశం గౌడ్ , వి.శ్రీనివాస్ గౌడ్, జగదీశ్వర్ రెడ్డి, మాజీ వక్ బోర్డ్ చైర్మన్ మీర్ యూ సుఫ్ అలీ, బి.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు మాజీ మంత్రులు మాజీ శాసనసభ్యులు మాజీ శాసనమండలి సభ్యులు శాసన సభ్యులు, శాసనమండలి సభ్యులు మాజీ శాసనమండలి సభ్యులు ప్రొఫెసర్ శ్రీనివాస్ రెడ్డి ని సన్మానించడం జరిగింది.

## విజేతలకు బహుమతి ప్రధానం

బుగ్గారం ప్రభాతవార్త 2:



డిసెంబర్ జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీల లో గెలుపొందిన విజేతలకు సోమవారం మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు చేతుల మీద బహుమతులు ప్రధానం చేశారు. ప్రథమ బహుమతి ఠీ. అశ్విత్ కుమార్ (జడ్పీహెచ్ఎస్ వెలుగొండ), ద్వితీయ బహుమతి ఠీ. శ్రావ్య (జడ్పిహెచ్ఎస్ బుగ్గారం ), తృతీయ బహు మతి బి. సృజన్ (శ్రీ గ్లోబల్ బుగ్గారం) గెలుపొందారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, సిఆర్పి పురుషోత్తం, ఎంఐఎస్ రాజేష్, సి సి ఒ హరిత, ఐ ఈ ఆర్ పి సమత, ఉపాధ్యాయులు శ్రీనివాస్, శేఖర్, సాయి పాల్గొన్నారు

## నేడు ప్రజాపాలన విజయోత్సవాలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త :
రాష్ట్ర ప్రభుత్వ ప్రజాపాలన విజయోత్సవ సాంస్కృతిక కార్యక్రమాలు మంగళవారం ఘనంగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. జగిత్యాల పట్టణంలోని ఎస్వీఎల్ఆర్ గార్డెన్ లో ప్రాంగణంలో మంగళవారం సాయంత్రం 6.00 గంటలకు సంగీత నాటక అకాడమీ చైర్ పర్సన్ అలేఖ్య పుంజల గారి కళా బృందంచే జయ జయహే ప్రజాపాలన పేరుతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, జిల్లాలోని ప్రజాప్రతినిధులను ఆహ్వానించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ పథకాలు, సాధించిన విజయాలను వివిధ కళారూపాల్లో ప్రదర్శిస్తారని వివరించారు. అధిక సంఖ్యలో నగరప్రజలు, ఉద్యోగులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ అట్టి ప్రకటనలో కోరారు.

# జగిత్యాల వార్త

## కార్యకర్తకు ప్రమాద బీమా చెక్కును అందజేసిన బిఆర్ఎస్ పార్టీ

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ గుల్ల పేట్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త మేడపట్ల లక్ష్మణ్ ప్రమాదవశాత్తు చనిపోయారు వారికి పార్టీ సభ్యత్వ ప్రమాద బీమా ఉండటంతో ప్రమాద బీమా చెక్కు 2లక్షలు వారి కుటుంబ సభ్యులకు అందజేసిన జిల్లా తొలి మహిళ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ పార్టీకి కార్యకర్తలే కన్న బిడ్డలు అని వారికి ఏ కష్టం వచ్చినా ఎల్లవేళలా అండగా ఉంటామని కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు ఆనంద రావు గుల్లపేట్ మాజీ సర్పంచ్ తిరుపతి మాజీ ఎంపిటిసి సురేందర్ రెడ్డి రూరల్ మండలం నాయకులు గంగా రెడ్డి పట్టణ ప్రధాన కార్యదర్శి ఆనందరావు నాయకులు చింత గంగాధర్ మ్యకల పవన్ తదితరులు ఉన్నారు.

## అక్రమ అరెస్టులు సరికాదు..

**- ప్రజాక్షేత్రంలో పర్యటిస్తూ సమస్యలపై దృష్టి పెట్టండి**
**-బిఆర్ఎస్ నాయకులు మాట్ల మధు**

తంగళ్ళపల్లి, డిసెంబర్ 2, ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ఫ్రెండ్స్ క్లబ్ లో బిఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్ ల జిల్లా ఫోరం అధ్యక్షులు మాట్ల మధు సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిరిసిల్లలో ఈనెల 29న దీక్ష దివాస్ ఏర్పాటు చేసుకొని ఉద్యమకారులను తెలంగాణ అమరవీరులను స్మరించుకుంటూ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడంతో కాంగ్రెస్ నాయకులు ఓర్వలేక కుట్రపూరిత చర్యలు పూనుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కృషిచేసిన బిఆర్ఎస్ నాయకులు బొల్లి రామ్మోహన్ ని అక్రమ కేసుతో అరెస్టు చేయడం సరికాదన్నారు. తెలంగాణ ఉద్యమం నుండి వచ్చిన వాళ్లకి కేసులు కొత్తేమీ కాదన్నారు. కాంగ్రెస్ నాయకులు బ్లాక్ మెయిల్ రాజకీయాలు మానుకోని, ప్రజా సమస్యల పైన, గురుకుల విద్యార్థులపై దృష్టి పెట్టాలని అన్నారు. ప్రభుత్వం వచ్చినప్పటి నుండి రైతుబంధు రైతు బీమా, పెన్షన్లు లేకపోవడం గ్రామాల్లో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు అని విటి పైన దృష్టి పెట్టాలన్నారు. 30 ఏళ్లుగా వెనుకబడిన సిరిసిల్ల ప్రాంతాన్ని కేటీఆర్ అభివృద్ధి చేశాడని దీనిలో సగమైన కాంగ్రెస్ నాయకులు చేసి చూపించాలన్నారు. టూరిస్ట్ లా సిరిసిల్ల ప్రాంతంలో పర్యటించకుండా ప్రజాక్షేత్రంలో నిరంతరం పర్యటిస్తూ సిరిసిల్లాను అభివృద్ధి చేయాలని అన్నారు. వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తూ దూషిస్తే ఊరుకునేది లేదు అని హెచ్చరించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు కొయ్యడ రమేష్, కురుమ రాజయ్య, కుంటయ్య, కొమురయ్య, సిలివేరి చిరంజీవి, అమర్ రావ్, గుండు ప్రేమ్, శ్రీకాంత్ రెడ్డి, బొడ్డు శ్రీధర్, అఫ్రోజ్, నవీన్ రెడ్డి, జంగపల్లి శేఖర్, బండి జగన్, చందు, పూర్ణచందర్, తిరుపతి, బాల్రెడ్డి, ఎడ్ల రవి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి రైతులే బుద్ధి చెబుతారు

**బిజెపి మండల అధ్యక్షులు బాయి లింగారెడ్డి**

**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :**

కాంగ్రెస్ ప్రభుత్వం అబద్దాలతో కాలం వెళ్లగకుతుందని రాబోయే రోజుల్లో రైతులే కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడం ఖాయమని ఇబ్రహీంపట్నం మండల బిజెపి అధ్యక్షుడు బాయ్ లింగారెడ్డి అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతు రుణమాఫీ చేసామని గొప్పలు చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం నేటికీ పూర్తిస్థాయిలో రుణమాఫీ కాలేదని రేవంత్ రెడ్డి అబద్దాలు చెప్పున్నాడని రైతులు గమనిస్తున్నారని అన్నారు. సన్నవడ్లకు 500 బోనస్ అని చెప్పి రైతులందరూ సన్నవడ్లు బయట అమ్ముకున్న తర్వాత ఇప్పుడు బోనస్ ఇస్తానని చెప్పడం శోచనీయమన్నారు. రైతు భరోసా పై వ్యవసాయ శాఖ మంత్రి ఈనెల ఆ నెల అని చెప్పి కాలం వెల దీస్తే, ఇప్పుడేమో ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్రాంతి తరు వాత అని చెప్పడం విడ్డూ రంగా ఉంద న్నారు.



# తెలంగాణ యూత్ డే సదస్సు పోస్టర్ ఆవిష్కరణ

**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :**



తెలంగాణ జన సమితి అనుబంధ సంఘాలు యువ జన సమితి, విద్యార్థి జన సమితి ఆధ్వర్యంలో మలిదశ తెలంగాణ అమరుడు శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా డిసెంబర్ 3 న బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ యూత్ డే సదస్సు గోడ పత్రికను విద్యార్థి జన సమితి జగిత్యాల జిల్లా అధ్యక్షులు జిల్లపల్లి దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ ప్రభుత్వం అమరుల త్యాగాలను మరచి పాలన చేసిందని, గత నాలుగు సంవత్సరాలుగా అమరుడు శ్రీకాంత్ ఆచారి వర్ధంతిని యూత్ డిమాండ్స్ డేగా నిర్వహించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వానికి నిరుద్యోగుల సమస్య పరిష్కారానికై కొత్త కార్యచరణను, సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాము. కానీ గత బిఆర్ఎస్ ప్రభుత్వం మేము లేవనెత్తిన జాబ్ క్యాలెండర్ ఏర్పాటు, రెగ్యులర్గా ఉద్యోగం నోటిఫికేషన్ విడుదల, మేస్ బిల్లుల పెంపు తదితర డిమాండ్లను పట్టించుకోలేదని కాని పది నెలల కాంగ్రెస్ ప్రభుత్వం వీటిని పరిష్కరించిందన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగాల పేరుతో తెలంగాణ యువతను మోసం చేస్తూ వచ్చిన తరుణంలో శ్రీకాంతాచారి స్పూర్తితో యువతలో చైతన్యం వచ్చే దిశగా ముందడుగు వేస్తూ, గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగాలను భర్తీ చేయకుండా నిరుద్యోగులను తయారు చేసిందని, కానీ ఒక లక్షా యాభైవేల ఉద్యోగాలు భర్తీ చేశామని తప్పుడు ప్రచారం చేశారని అన్నారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలో ఇప్పటికే 50 వేల ఉద్యోగాలను భర్తీ చేసి జాబ్ క్యాలెండర్ ద్వారా మరిన్ని నోటిఫికేషన్లను జారీచేస్తుంది. గత బీఆర్ఎస్ పాలనలో ప్రయివేటు, ఐటీ రంగాలలో కూడా తెలంగాణ యువతకు ఉద్యోగాలు దక్కలేదు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసి ఈ రంగాలలో ఉద్యోగ ఉపాధి కల్పన మీద దృష్టి పెట్టింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుద్యోగులు, యువత తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి జిల్లా నాయకులు దశరథ్ రెడ్డి, తెలంగాణ జన సమితి ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు కంతి రమేష్, తిరుపతి, సోమేష్, దీపక్, మణిదీప్, గంగాధర్, మనోజ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**-తహసిల్దార్ ప్రసాద్**

**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :**



ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని తహసిల్దార్ ప్రసాద్ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో సోమవారం మధ్యాహ్న భోజన కార్మికులకు, ప్రధానోపాధ్యాయులకు మధ్యాహ్న భోజనం పథకం అమలుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతు మధ్యాహ్న భోజన కార్మికులు పరిశుభ్రమైన వాతావరణంలో వంటలు శుభ్రంగా చేయాలని సూచించారు. మధ్యాహ్న భోజన విషయంలో ఎక్కడ అలసత్వం ప్రదర్శించకూడదని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మధు, ఇబ్రహీంపట్నం జడ్పీ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు రాజన్న, వివిధ పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు మధ్యాహ్న భోజన నిర్వాహకులు పాల్గొన్నారు.

# మహిళలపై హింసను అరికట్టాలి

**ఎండపల్లి ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలోని గుల్లకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం రోజున అంతర్జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళలపై హింసకు వ్యతిరేకంగా 16 రోజుల క్రియాశీలత (నవంబర్ 25 నుండి డిసెంబర్ 10 వరకు) కట్టుబాట్లను పునరుద్ధరించడానికి, జవాబుదారీతనం మరియు నిర్ణయాధికారుల నుండి చర్య కోసం పిలుపునిచ్చే అవకాశానికై ఐద్వ తెలంగాణ రాష్ట్ర ఆదేశాలను అమలు చేస్తూ ఐద్వ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి వెల్గొండ పద్మ పిలుపు మేరకు ఎండపల్లి మండలం గుల్లకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం అంతర్జాతీయ స్త్రీ హింసా వ్యతిరేక దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఐద్వ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి వెల్గొండ పద్మ మాట్లాడుతూ మహిళలపై హింసను, వివక్షతను, దాడులను అరికట్టాలని, హింసకు వ్యతిరేకం గా మహిళందరు సంఘటితంగా ఉద్యమించాలన్నారు.

# అర్హులందరికీ రుణమాఫీ

**-బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి**

**మెట్ పల్లి, ప్రభాతవార్త:**



రుణమాఫీ విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హులందరికీ రుణమాఫీ ప్రభుత్వం అమలు చేస్తుందని మెటుపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి అన్నారు. మండలం లోని వేంపేట్ గ్రామంలో సోమవారం మహేందర్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ.. రెండు లక్షల లోపు రుణమాఫీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం జరిగిందని, ఇతర సాంకేతిక సమస్య ఉండి రెండు లక్షల మాఫీ కానీ రైతులు అధైర్య పడవద్దని, వారు స్థానిక వ్యవసాయ అధికారులని కలిసి వివరాలు సమర్పించాలి అని తెలిపారు. అలాగే రెండు లక్షల పైబడి లోన్ ఉన్న రైతులకి కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో రుణ మాఫీ ప్రకటిస్తారని, ప్రతిపక్ష పార్టీ నేతల మాటలు నమ్మవద్దని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని, అర్హులందరికీ వంద శాతం రుణమాఫీ చేస్తుందని తెలిపారు.

# ఎమ్మార్పీఎస్ నూతన కమిటీల ఎన్నిక

**జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:**

జగిత్యాల రూరల్ అర్బన్ మండలాల ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నికను పట్టణ మాదిగ సంఘ భవనంలో గాంధీ నగర్ లో రూరల్ మండలం అర్బన్ మండల నిర్మాణ కమిటీ ఇంచార్జి ఎంఎస్పీ జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులు బోనగిరి కిసాన్ కొల్లూరి సురేందర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్పి ఉమ్మడి జిల్లా కన్వీనర్ రుద్రరపు రామ చంద్రయ్య జిల్లా అధ్యక్షులు దుమల గంగారాం మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్ మాదిగ హాజరై మాట్లాడుతూ మంద కృష్ణమాదిగ ఆదేశాల నూతన మండల కమిటీ ఏర్పాటు చేసి రానున్న రోజుల్లో ఎమ్మార్పీఎస్ ని బలోపేతం చేసి మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టడానికి జగిత్యాల రూరల్ మండల అర్బన్ మండలం పూర్తి స్థాయి కమిటీ ఏర్పాటు చేశామన్నారు రూరల్ మండలం అధ్యక్షులు గా దాసరి సతీష్ ప్రధాన కార్యదర్శిగా నలవాల లక్ష్మణ్ ఉపాధ్యక్షులుగా ముప్పట్ల శేఖర్ మల్యాల జీవన్ కార్యదర్శులుగా బొల్లె గంగారం దుమల సుమన్ ను ఎన్నుకొన్నారు అర్బన్ మండల అధ్యక్షుడిగా బాపురపు గంగారం ఉపాధ్యక్షులుగా బాలె నరసయ్య అధికార ప్రతినిధిగా రేగుంట అంజయ్య గౌరవ అధ్యక్షులుగా బిరుదుల గంగారం గౌరవ సలహాదారుల సంగెపు ముత్తు లను ఎన్నుకున్నారు ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ ఎమ్మార్పీఎస్ జగిత్యాల నియోజకవర్గ కన్వీనర్ నక్క సతీష్ కో కన్వీనర్ పొడేటి సునీల్. సీనియర్ నాయకులు బొల్లె గంగారం దుమల తిరుపతి ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మెట్‌పల్లి వార్త



## మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో గోవర్ధన్ కు సన్మానం

**మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త :**



మున్నూరు కాపు (రామ్‌నగర్) సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన కూన గోవర్ధన్ ను ఘనంగా సన్మానించారు. సోమవారం పట్టణంలోని క్లబ్ లో నిర్వహించిన సంఘ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, టీపీసీసీ డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజీత్ రావు లను పూలమాలలు ,శాలువా తో సన్మానించారు. మున్నూరు కాపు అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని కూన గోవర్ధన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు సంఘం అధ్యక్షుడు మాసుల ప్రవీణ్, బొడ్ల రాజేష్, బెజ్జంకి నవీన్, కృష్ణ బాబు, ఒడ్యటి వేణు గోపాల్, సంగు సంజీవ్, దోమకొండ రమేష్, ఆగ సురేష్, చౌడరావు సంజీవ్, అందె మారుతీ తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్శుద్ధ పనులను పర్యవేక్షించిన కమిషనర్

**ప్రభాత వార్త, మెట్‌పల్లి టౌన్ :**



ప్రజా పాలన విజయోత్సవంలో భాగంగా సోమవారం మున్సిపల్ కమిషనర్ శ్రీ టి మోహన్ వదో వార్డులో గల అంబేద్కర్ పార్కులో క్లీన్ చేయటాన్ని మరియు మండల ఆఫీసులో గల సెంటర్ పాయింట్ వద్ద చెత్తాచెదారాన్ని క్లీన్ చేయటాన్ని పరిశీలించారు కమిషనర్ మాట్లాడుతూ ప్రజా పాలన విజయోత్సవంలో భాగంగా ఈరోజు అంబేద్కర్ పార్కును క్లీన్ చేసి చెత్తాచెదారాన్ని ట్రాక్టర్ ద్వారా లిఫ్ట్ చేయించడం జరుగుతుందని ప్రతి వార్డులో ఎక్కడైతే సెంటర్ పాయింట్ల వద్ద చెత్తాచెదారం ఉన్నవో క్లీన్ చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లడం జరుగుతుందని తెలిపినారు స్పెషల్ సానిటేషన్ ద్వారా వార్డులలో మురికి కాలువలు తీయించడం జరుగుతుందని గవర్నమెంట్ హాస్పిటల్స్ మరియు గవర్నమెంట్ స్కూల్స్ క్లీన్ చేయడం జరుగుతుందని తెలిపినారు ప్రజలు చెత్తను రోడ్లమీద కాకుండా మున్సిపల్ వాహనాలకు అందివ్వాలని ప్రజలు సహకరించాలని కోరినారు ప్రజలు పరిసరాలను పరిశుభ్రతగా ఉంచుకోవాలని తెలిపినారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ నిజాం అశోక్ నరేష్ పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా చెన్నమనేని వికాస్ రావు జన్మదిన వేడుకలు

**చందుర్తి డిసెంబర్ 2 ప్రభాతవార్త :**

భారతీయ జనతా పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి, ప్రతిమ ఫౌండేషన్ అధినేత చెన్నమనేని వికాసరావు జన్మదిన వేడుకలను చందుర్తి మండలం మల్యాల గ్రామంలో బిజెపి పార్టీ శ్రేణులు సోమవారం ఘనంగా నిర్వహించారు, బస్టాండ్ కూడలిలో కేకు కోసి జన్మదిన వేడుకలను జరిపారు, ఈ కార్యక్రమంలో నాయకులు లోకోజు సతీష్, తిరుమల్, పాటి సుధాకర్, దొంతుల అశోక్, లింగంపల్లి మధు, జగన్ రావు,బిటుకు లచ్చయ్య, మాదం సంతోష్ ,కొట్టే వంశీ, బాబు,మోత్కుపల్లి మధు, గోల్లపల్లి సాయి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి ముషం రమేష్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అర్హులైన డబుల్ బెడ్ రూమ్ డ్రాలో రానివారికి ఇందిరమ్మ ఇండ్లును మొదటి ప్రాధాన్యత ఇండ్లను అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ డిమాండ్ చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట లబ్ధిదారులు తో సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కు సిపిఎం సిరిసిల్ల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి ముషం రమేష్ మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ డ్రాలో రాని వారికి ఇందిరమ్మ ఇళ్ల పథకంలో మొదటి ప్రాధాన్యతగా గుర్తించి నివేశస్థలంతో పాటు ఇల్లు నిర్మించుకోవడానికి ఐదు లక్షలు ఇవ్వాలని కలెక్టర్ గారికి సూచించారు ఎన్నో ఏళ్ల నుండి ఇల్లు లేక కిరాయికుంటూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సొంత ఇల్లు వస్తుందని ఆత్మగౌరవంతో బతకవచ్చు ఆశతోటి ఎదురుచూసిన వారి ఆశలు అడి ఆశలు అయ్యాయి అన్నారు. గత ప్రభుత్వంలో అనేక సర్వేలు నిర్వహించి ఎంపిక చేసి అందరికీ సరిపోయే అన్ని నిర్మించకుండా డ్రా. ద్వారా ఎంపిక చేయడం వలన వీరికి అన్యాయం జరగడం అన్నారు. అధికారులు సరియైన సర్వే నిర్వహించకపోవడంతో అనర్హులకు కూడా చాలా మందికి డబుల్ బెడ్ రూమ్ రావడం జరిగింది అన్నారు. నిజమైన అర్హులైన వాళ్ళందరికీ ప్రభుత్వం అండగా ఉండి కచ్చితంగా ఇందిరమ్మ ఇండ్లు అందించాలని అన్నారు. గతంలో అనర్హులకు కేటాయించిన డబల్ బెడ్ రూమ్ లను కూడా దర్యాప్తు చేయించి తొలగించి అర్హులకు



అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు కోడం రమణ, కార్యదర్శ వర్గ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి , సీపీఎం సిరిసిల్ల సిరిసిల్ల పట్టణ కార్యదర్శి అన్నల్ దాస్ గణేష్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సూరం పద్మ , బెజిగం సురేష్. మోర తిరుపతి నల్ల బాలు దాసరి రూప గట్ల సప్న బోనాల లక్ష్మి 150 మంది డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు పాల్గొన్నారు

# మహిళలు ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలి

**-ర్యాగింగ్, ఈవ్ టీజింగ్,లకు గురైతే వెంటనే జిల్లా షీటీమ్ వాట్సాప్ నెంబర్ 87126 56425 కాల్ చేయాలి**

**- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త

జిల్లాలో ఉన్న షీ టీమ్స్ బృందం విద్యాసం స్థలల్లో విద్యార్థినీ విద్యార్థులకు ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలపై నూతన చట్టాలపై 410 అవగాహన కల్పించడం జరుగుతుందని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అ ఖిల్ మహాజన్ తెలిపారు. ఈ యాడది లో మహిళలను, విద్యార్థినులను, వేధిస్తున్న వారిని అదుపులోకి తీసుకొని 44 కేసులు నమోదు చేయడం జరిగిందని, 60 మందిపై పెట్టి కేసులు నమోదు చేసి 110 మంది ఆకతాయిలకు తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించి మహిళలకు, బాలికలకు భద్రత, భరోసా కల్పించామని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... నూతన చట్టాలలో నేరస్తులకు కఠిన శిక్షలు అమలు చేయడం జరుగుతుందన్నారు. మహిళలు బాలికల రక్షణ గురించి జిల్లాలో ఏర్పాటు చేసిన షీటీమ్స్ ఏదైనా ఫోన్ వస్తే తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని ఆకతాయిలను అదులోకి తీసుకొని బాలబాలికల, విద్యార్థిని, విద్యార్థులకు రక్షణగా నిలుస్తూ సేవలు అందిం చడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో గుర్తించిన హాట్స్పాట్ వద్ద నిఘా ఉంచడం జరుగుతుందని మహిళలు బాలికలు విద్యార్థినిలు షీటీమ్స్ సేవలు వినియోగించుకోవాలని కోరారు. విద్యాసంస్థలల్లోఎవరైనా వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు, పని చేసే ప్రదేశాల్లో అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100, జిల్లా షీ టీమ్ నెంబర్ 87126 56425 కు



పిర్యాదు చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని ఎస్పీ తెలిపారు. జిల్లాలో పాఠశాల, కలశాల వద్ద ఆకతాయిలు బైక్ లపై ట్రిబుల్ రైడింగ్, ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ విద్యార్థినులకు ఇబ్బందులు గురి చేస్తున్నారని వచ్చిన పిర్యాదుల మేరకు సిరిసిల్ల ,వేములవాడ పట్టణాల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 30 మంది ఆకతయి లను అదుపులోకి తీసుకొని వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగిందని ఎస్పీ తెలిపారు.

## ఘనంగా జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం సోమవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జరిగాయి. ప్రిన్సిపాల్ విజయలక్ష్మి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాలుష్యం ఎలా ఏర్పడుతుంది, కాలుష్యం నివారించడంలో తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. కాలుష్యాన్ని నివారించుటలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని పరిసరాలను శుభ్రంగా ఉంచి కాలుష్య రహిత దేశాన్ని నిర్మించాలన్నారు. విద్యార్థిని విద్యార్థులు చేత కాలుష్యనివారణ కు సంబంధించిన పోస్టర్లను ప్రదర్శింప చేశారు. అదేవిధంగా ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎయిడ్స్ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. వివిధ కార్యక్రమాలను కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీల పరిష్కారంలో జాప్యం వద్దు

**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



ప్రజావాణికి వచ్చే అర్జీల పరిష్కారంలో జాప్యం చేయవద్దని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పష్టం చేశారు. జిల్లా సమీకృత కార్యాలయాల సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు ఆయా శాఖలకు వస్తున్న అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, జిల్లా అధికారులకు తదితరులు పాల్గొన్నారు

## ప్రజాపాలన కళా యాత్ర

**తంగళ్ళపల్లి, డిసెంబర్ 2, ప్రభాత వార్త:**

తంగళ్లపల్లి మండలంలోని చిన్నలింగాపూర్, కస్బెకట్కూరు, మండేపల్లి గ్రామాలలో కళా ప్రదర్శన నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాలు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, యువతకు 56 వేల ఉద్యోగ ఉపాధి అవకాశాలు, గృహజ్యోతి కింద పేదలకు 200 యూనిట్స్ వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకు సిలిండర్, ఆరోగ్య శ్రీ కార్డ్ 5లక్షల నుండి 10లక్షల రూపాయలవరకు పెంచడం, రైతులకు ఎకకాలంలో 2 లక్షల రుణ మాఫీ చేసిన తీరు, ముఖ్యమంత్రి, స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం, మహిళా శక్తి క్యాంటీన్ ల ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదిగ తీరును పాటలు పాడుతూ ప్రజలకు వివరించారు. మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు, జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం టీం లీడర్ ఎడమల శ్రీధర్ రెడ్డి, కళాకారులు పొత్తూరి రాజు, శ్రీరాముల రామచంద్రం, గడ్డం శ్రీనివాస్, వంతడుపుల గణేష్, పూడూరు సంజీవ్, అంతడుపుల ఝాన్సీ, అంతడుపుల లావణ్య, కిన్నెర శ్రీలత, అనుముల శిరీష, ఆయా గ్రామాల ప్రజలు పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## అక్రమ అరెస్టులు సరికాదు

**తంగళ్ళపల్లి, డిసెంబర్ 2, ప్రభాతవార్త:**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ఫ్రెండ్స్ క్లబ్ లో బిఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్ ల జిల్లా ఫోరం అధ్యక్షులు మాట్ల మధు సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిరిసిల్లలో ఈనెల 29న దీక్ష దివాస్ ఏర్పాటు చేసుకొని ఉద్యమకారులను తెలంగాణ అమరవీరులను స్మరించుకుంటూ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడంతో కాంగ్రెస్ నాయకులు ఓర్వలేక కుట్రపూరిత చర్యలు పూనుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కృషిచేసిన బిఆర్ఎస్ నాయకులు బొల్లి రామ్మోహన్ ని అక్రమ కేసుతో అరెస్టు చేయడం సరికాదన్నారు. తెలంగాణ ఉద్యమం నుండి వచ్చిన వాళ్లకి కేసులు కొత్తేమీ కాదన్నారు. కాంగ్రెస్ నాయకులు బ్లాక్ మెయిల్ రాజకీయాలు మానుకోని, ప్రజా సమస్యల పైన, గురుకుల విద్యార్థులపై దృష్టి పెట్టాలని అన్నారు. ప్రభుత్వం వచ్చినప్పటి నుండి రైతుబంధు రైతు బీమా, పెన్షన్లు లేకపోవడం గ్రామాల్లో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు అని విటి పైన దృష్టి పెట్టాలన్నారు. 30 ఏళ్లుగా వెనుకబడిన సిరిసిల్ల ప్రాంతాన్ని కేటీఆర్ అభివృద్ధి చేశాడని దీనిలో సగమైన కాంగ్రెస్ నాయకులు చేసి చూపించాలన్నారు. టూరిస్ట్ లా సిరిసిల్ల ప్రాంతంలో పర్యటించకుండా ప్రజాక్షేత్రంలో నిరంతరం పర్యటిస్తూ సిరిసిల్లాను అభివృద్ధి చేయాలని అన్నారు. వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తూ దూషిస్తే ఊరుకునేది లేదు అని హెచ్చరించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు కొయ్యడ రమేష్, కురుమ రాజయ్య, కుంటయ్య, కొమురయ్య, సిలివేరి చిరంజీవి, అమర్ రావ్, గుండు ప్రేమ్, శ్రీకాంత్ రెడ్డి, బొడ్డు శ్రీధర్, అఫ్రోజ్, నవీన్ రెడ్డి, జంగపల్లి శేఖర్, బండి జగన్, చందు, పూర్ణచందర్, తిరుపతి, బాల్రెడ్డి, ఎడ్ల రవి తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న సభ్యులు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



రాజన్న సిరిసిల్ల జిల్లా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఫోటో గ్రాఫర్ కుటుంబానికి ఆర్థిక సహాయం జిల్లా అధ్యక్షులు గాజుల శ్రీనివాస్ అందజేశారు. సోమవారం ఫ్యూజీ ఫిలిం ఆర్ట్ వెడ్డింగ్ ఫోటోగ్రఫీ క్లాసులకు ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే హుస్సేన్ గారు హాజరయ్యారు. జిల్లా ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఫోటోగ్రాఫర్స్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ రాష్ట్ర సంక్షేమ సంఘం ఏర్పాటుచేసిన కుటుంబ భరోసా పథకంలో భాగంగా ఆర్థిక సాయం అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంక్షేమ సంఘం కార్యదర్శి ముత్యాల ప్రభాకర్ రెడ్డి జిల్లా కోశాధికారి సుధగొని సురేష్ గౌడ్ పట్టణ అధ్యక్షులు జిల్లా సిరిసిల్ల జిల్లా అన్ని మండలాల అధ్యక్షులు ఫోటో వీడియో గ్రాఫర్స్ 300 మంది ఫోటోగ్రాఫర్లు హాజరయ్యారు.

## ఘనంగా జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం సోమవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జరిగాయి. ప్రిన్సిపాల్ విజయలక్ష్మి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాలుష్యం ఎలా ఏర్పడుతుంది, కాలుష్యం నివారించడంలో తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. కాలుష్యాన్ని నివారించుటలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని పరిసరాలను శుభ్రంగా ఉంచి కాలుష్య రహిత దేశాన్ని నిర్మించాలన్నారు. విద్యార్థిని విద్యార్థులు చేత కాలుష్యనివారణ కు సంబంధించిన పోస్టర్లను ప్రదర్శింప చేశారు. వివిధ కార్యక్రమాలను కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సైన్స్ అభివృద్ధి చెందితే మూఢనమ్మకాలు తొలగిపోతాయి. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

*కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:*

కొత్తపల్లిలోని సెంట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న 52వ బాలల జిల్లా వైజ్ఞానిక ప్రదర్శన ముగింపు కార్యక్రమంలో సోమవారం ముఖ్య అతిథిగా చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొన్నారు..ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ భారతదేశంలో వేదాలోనే శాస్త్రీయ జ్ఞానం ఉందన్నారు.. ఆనాడు శస్త్ర చికిత్సలో సుశ్రుతుడు ప్రపంచంలోనే మొదటి వాడని అక్కడి నుండి సైన్స్ అనేది క్రమేణా రోజురోజుకు దశలవారీగా అభివృద్ధి చెందుతుందన్నారు.. నిప్పులు కనుగొన్న హోమోసెఫియన్స్ నుంచి ఈరోజు కృత్రిమ మేధస్సు ద్వారా మరమనుషులను తయారు చేస్తూ సైన్స్ అనేది దినదినం అభివృద్ధి చెందుతుందని తెలిపారు.. ఇంకా అడ్వాన్స్ గా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యుగంలోకి పరుగులు తీస్తున్నామని చెప్పారు. దేశంలో మొట్టమొదటిసారిగా 1975 వ సంవత్సరంలో ఆర్యభట్ట ఉపగ్రహాన్ని మొట్టమొదటిసారిగా ప్రయోగించి ,ఈరోజు చంద్రయాన్ 1,2,3 దాకా పంపుచున్నామని ఇది దేశ ఔన్నత్యమని అన్నారు.. ప్రపంచం అజ్ఞానంలో మగ్గినప్పుడు భారతదేశం ప్రపంచానికి వెలుగులు నింపిందన్నారు.వేల సంవత్సరాల క్రితమే భారతదేశం శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని ముందుకెళుతుందని కొత్త కొత్త ఆవిష్కరణలన్నింటికీ మూలం భారతదేశమేనని వారు తెలిపారు. సైన్స్ అభివృద్ధి చెందితే మూఢ నమ్మకాలు తొలగిపోతాయని ప్రతి ఇల్లు ప్రతి కుటుంబం శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించుకొని భారతీయ సంస్కృతిని కాపాడుకోవాలని తెలిపారు. ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు..అందుకే నైపుణ్య శిక్షణ కేంద్రాల పేరిట స్కిల్ యూనివర్సిటీలకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు..అనంతరం జిల్లా అదనపు పాలనాధికారి ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అవలంబించుకొని నూతన ఆవిష్కరణల వైపు వాళ్ళ మేధస్సును వినియోగించాలన్నారు.సైన్స్ అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు.. సాంప్రదాయ శాస్త్రీయ విజ్ఞానం నుండి ఆధునిక శాస్త్రీయ విజ్ఞానం వైపు మన ఆలోచనలు సాగాలని అప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.విద్యార్థులు ఒకసారి వైఫల్యం చెందినంత మాత్రాన నిరుత్సాహ పడకూడదని మరింత ఉత్సాహంతో తిరిగి ప్రయత్నించి నూతన ఆవిష్కరణలు చేపట్టాలన్నారు. సమస్యను గుర్తించడం అందుకు అనుగుణమైన పరిష్కారాలు చూడడం లేదా తామే పరిష్కారం కనుగొనడం అనే విధంగా శాస్త్రీయ ఆలోచనలు సాగాలని తెలిపారు.అనంతరం వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొని రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. జిల్లా సైన్స్ వేము లో జూనియర్స్ విభాగంలో ప్రథమ స్థానంలో ఏడుగురు విద్యార్థులను, ద్వితీయ స్థానంలో ఏడుగురు విద్యార్థులను అలాగే సీనియర్స్ విభాగంలో ప్రథమ స్థానంలో ఏడుగురు విద్యార్థులను, తృతీయ స్థానంలో ఏదుగురు విద్యార్థులను ఎంపిక చేయడం జరిగిందన్నారు... ఈ మూడు రోజుల కార్యక్రమాన్ని వివిధ ప్రాంతాల నుండి 77 పాఠశాలలకు చెందిన 6860 మంది విద్యార్థులు,తల్లిదండ్రులు, ఉపాద్యాయులు,పురప్రజలు సందర్శించడం జరిగిందన్నారు..కార్యక్రమ ముగింపు ఉత్సవంలో సెయింట్ జార్జ్ పాఠశాలల,బాలభవన్ విద్యార్థుల నృత్యాలలో అతిథులను అలరించారు.. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్,జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు, జిల్లా సైన్స్ అధికారి చాడ జయపాల్ రెడ్డి,డిసిఇబి సెక్రటరీ మారం స్వదేశీ కుమార్, మహ్మద్అజీం ,భగవంతయ్య,ఏనుగు ప్రభాకర్ రావు , మిల్కూరి శ్రీనివాస్, గాజుల రవీందర్,నంది శ్రీనివాస్, కె.ఎస్.అనంతాచార్య తదితరులు పాల్గొన్నారు.




# టెట్ అభ్యర్థులకు ఉచిత కోచింగ్

## పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

*కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:*

విఎన్ఆర్ క్లాసెస్ ఆధ్వర్యంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న టెట్ అభ్యర్థులకు ఉచిత శిక్షణ తరగతులను టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో అల్ఫోర్స్ విద్యా సంస్థ ఆధ్వర్యంలో ఐఐటి నీట్ లో శిక్షణ ఇచ్చిన మాదిరిగానే టెట్ అభ్యర్థులకు శిక్షణ ఇవ్వనున్నట్లు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి తెలిపారు..సోమవారం కరీంనగర్ క్యాంప్ ఆఫీస్ లో టెట్ శిక్షణకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పటికే పలు నియోజకవర్గాల పర్యటించిన పర్యటనలో భాగంగా నిరుద్యోగులకు అందుబాటులో ఉచితంగా అల్ఫోర్స్ ఈ క్లాస్ యాప్ ను అందజేయగా అందులో ఇప్పటికే 50000 మంది అభ్యర్థులు రిజిస్టర్ చేసుకున్నట్లు తెలిపారు. అందులో 56 కాంపిటీటివ్ ఎగ్జామ్స్ సంబంధించి స్టడీ మెటీరియల్ ఉంచినట్లు వివరించారు.అలాగే కరీంనగర్ చెందిన యువత కోసం టెట్ అభ్యర్థులకు ఉపయోగపడేలా వీఎన్నార్ క్లాసెస్ పేరుతో తరగతులు నిర్వహించనున్నట్లు స్పష్టం చేశారు. అందులో భాగంగా తరగతులు జిల్లా కేంద్రంలోని టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో తరగతులు ఉంటాయన్నారు.అందుకోసం అభ్యర్థులు డిసెంబర్ 3,4 తేదీలలో ఆన్లైన్లో రిజిస్టర్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న అభ్యర్థులను ఎంపిక చేసి తరగతులు నిర్వహిస్తామన్నారు.. హైదరాబాదు నుంచి సీనియర్ ఫ్యాకల్టీ తో తరగతులు నిర్వహిస్తామని చెప్పారు. అందుకు సహకరించిన కిడ్స్ ట్యుటోరియల్ నిర్వాహకుడు,సత్యం టీచర్స్ అకాడమీ నిర్వాహకుడు చందులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ తరగతులు ఉదయం 9 గంటల నుంచి ఐదు గంటల వరకు ఉంటాయని అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు...



# పారమిత పాఠశాల విధ్యార్థుల క్షేత్ర పర్యటన

*కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:*

కరీంనగర్ పారమిత ఉన్నత పాఠశాల విధ్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా సోమవారం భువనగిరి జిల్లాలోని ఉద్యానవనాన్ని విద్యార్థులు సందర్శించారని పాఠశాల ప్రధానోపాద్యాయుడు ప్రశాంత్ తెలిపారు. క్షేత్ర పర్యటనలో భాగంగా 5వతరగతి చదువుతున్న 200 మంది విధ్యార్థులు భువనగిరి పట్టణంలోని ఉద్యానవనాన్ని ప్రత్యక్షంగా చూసి వివిధ రకాల పంటలు పండించే వ్యవసాయ క్షేత్రాలను కలియ తిరిగినట్లు తెలిపారు.. పొలం దున్నటం, వరి నాటు వేయడం, పంట పొలాలకు నీటిని అందించే విధానాలు అక్కడి రైతులను ఇంటర్వ్యూ విధానంలో అడిగి తెలుసుకున్నారనీ చెప్పారు. ఈ క్షేత్ర పర్యటనను ఉద్దేశించి పారమిత పాఠశాలల చైర్మన్ డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు మాట్లాడుతూ "అన్నం పరబ్రహ్మ స్వరూపం" అలా అందరికీ అన్నం పెట్టె రైతు యొక్క కష్ట సుఖాలు చిన్నతనం నుండే తెలుసుకొని రైతు యొక్క గొప్పతనాన్ని తెలుసుకునేలా వివరించడం హర్షించదగిన శుభ పరిణామమనీ అన్నారు.. ఇలాంటి విజ్ఞాన విహారయాత్రలు విద్యార్థులకు మానసికోల్లాసానికి విషయ పరిజ్ఞానానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ క్షేత్ర పర్యటనకు సహకరించిన తల్లిదండ్రులకు, పాఠశాల యాజమాన్యం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ అనుకర్ రావు, వినోదరావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, సమన్వయ కర్త శ్వేత,ఉపాధ్యాయులు,విధ్యార్థులు పాల్గొన్నారు.



# పశువైద్య శిబిరం....

*తిమ్మాపూర్, ప్రభాత వార్త :*

పీవి నర్సింహారావు తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీ కోరుట్ల పశువైద్య, పశుసంవర్ధక శాఖ జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో మండలం లోని తిమ్మాపూర్, పోరండ్ల, మొగిలిపాలెం గ్రామాల్లో సోమవారం పశు వైద్య శిబిరం నిర్వహించారు. మండల వైద్య అధికారి సురేందర్ మాట్లాడుతూ 95 జంతువులులకు గర్భ పరీక్ష గర్భా ఆశయ వ్యాదుల చికిత్స, 279 మెడిసిన్ కేసులు 6జంతువులకు శస్త్ర చికిత్స లు నిర్వహించినట్లు తెలిపారు. పాథాలాజీ డాక్టర్. వై. రవికుమార్ బ్లడ్ స్మియర్, రక్త సంబధిత వ్యాదులు పరన్నా జీవుల పరీక్షలు నిర్వహించారు. జాతీయ సేవా పథకం విద్యార్థులు రైతులకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు.,వైద్యులు డాక్టర్ మోనికా, డాక్టర్ భారతి డాక్టర్ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

*కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:*

ప్రజావాణిలో ఫిర్యాదు చేసే దరఖాస్తులను,నిర్లక్ష్యం చేయకుండా సత్వరం పరిష్కరించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు లక్ష్మీ కిరణ్ (రెవెన్యూ), ప్రపుల్ దేశాయ్(స్థానిక



సంస్థలు), నగర పాలిక కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, శిక్షణ కలెక్టర్ అజయ్ యాదవ్ తో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించారు. ప్రజావాణికి మొత్తం 259 దరఖాస్తులు వచ్చాయనీ తెలిపారు. వాటిలో ప్రధానంగా భూ సమస్యల పరిష్కారానికి అధికంగా వచ్చాయన్నారు. అత్యధికంగా కరీంనగర్ నగరపాలక సంస్థ 24 దరఖాస్తులు, కరీంనగర్ ఆర్డిఓ కార్యాలయానికి 22, హుజురాబాద్ ఆర్డీవో కార్యాలయానికి 15, కరీంనగర్ రూరల్ తహసీల్దార్ కార్యాలయానికి 17, జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయానికి 15 దరఖాస్తులు వచ్చాయనీ వెల్లడించారు.. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్ మాట్లాడుతూ.. సీఎం ప్రజా దర్బార్ లాగిన్ లో ఉన్న అన్ని అర్జీలను పరిష్కరించాలని ఆదేశించారు. ఇప్పటివరకు వచ్చిన పిటిషన్లు, పరిష్క రించిన వాటి వివరాల కాపీలను బుధవారం కార్యాలయానికి తీసుకు రావాలని జిల్లాలోని మండలాల డిప్యూటీ తహసీల్దార్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# భగవద్గీత పోటీల్లో గెలిచిన బ్లు బెల్స్ విద్యార్థులు

*కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:*

కరీంనగర్ శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆదివారం రోజున చిన్మయ మిషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు జిల్లాస్థాయి భగవద్గీత పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో హనుమాన్ నగర్ బ్లూ బెల్స్ పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొని విజేతలుగా నిలిచారు. అందులో




కే. వేదాన్షిక (యూకేజీ) టి. హర్షిని (రెండవ తరగతి) ఆర్. శ్రీ శాన్వి (ఆరవ తరగతి ) ఈ స్నితిక (మూడవ తరగతి) ప్రథమ విజేతలుగా ఉన్నారు.. ఎం. శాన్విక (మూడవ తరగతి) పి. హర్షిత్ (ఐదవ తరగతి) ద్వితీయ విజేతలుగా,సిహెచ్. రిషిక్ (రెండవ తరగతి )టి. రశ్మిత (ఆరవ తరగతి) తృతీయ విజేతలుగా గెలుపొందారు. చిన్మయ మిషన్ వారు విజేతలకు నగదు బహుమతి, ప్రశంసా పత్రాలు అందజేశారు. ప్రథమ స్థానంలో గెలుపొందిన విద్యార్థులు ఈనెల 15వ తేదీన కడప జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి భగవద్గీత పోటీలకు ఎన్నికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ జంగా సునీత మనోహర్ రెడ్డి తెలియజేశారు..

# నేడు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

*కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:*

మహిళలు, పిల్లలు, వికలాంగులు, వృద్ధుల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించనున్నట్లు ఇంచార్జ్ జిల్లా సంక్షేమ అధికారి సబితాకుమారి ఒక ప్రకటనలో సోమవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా నగరంలోని పురాతన పాఠశాల నుంచి కలెక్టరేట్ వరకు ఉదయం 9 గంటలకు దివ్యాంగులతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీకి దివ్యాంగులు హాజరు కావాలని కోరారు. ర్యాలీ అనంతరం కలెక్టరేట్ ఆడిటోరియంలో దివ్యాంగుల దినోత్సవం నిర్వహించనున్నాట్లు తెలిపారు....

కరీంనగర్ వార్త

# శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చర్యలు :సిపి అభిషేక్ మొహంతి

**కరీంనగర్ క్రైమ్,ప్రభాత వార్త:**

కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి, సోమవారం తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ చర్యల దృష్ట్యా నియమ నిబంధనలు అమలు చేస్తున్నామన్నారు.. సంబంధిత ఏసీపీ ల నుంచి అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ఊరేగింపులను నిర్వహించకూడదని అన్నారు.. అనుమతులు లేకుండా ఎటువంటి సభలు సమావేశాలు,ర్యాలీలు నిర్వహించకూడదని సంబంధిత అధికారుల నుండి అనుమతులు తప్పనిసరి అని తెలిపారు. అనుమతుల కోసం దరఖాస్తు చేయడం ద్వారా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అట్టి కార్యక్రమానికి తగిన విధంగా పోలీసు శాఖ భద్రతాపరమైన చర్యలు చేపడుతుంది అన్నారు.ఈ చట్టం అమలులో వుండగా ఇతరులను గాయపరిచే విధంగా ఉండే వస్తువులు, మారణాయుధాలను ధరించి సంచరించకూడదన్నారు.. రోడ్లు, ప్రజలకు ఉపయోగపడే ఇతర స్థలాల్లో జనాన్ని సమీకరించకూడదన్నారు..ఈ ఉత్తర్వులు ఈనెల 31 వరకు అమల్లో ఉంటాయని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే వారిపై హైదరాబాద్ నగర పోలీస్ చట్టం, 1348 ఫసలీ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని నగర పోలీస్ కమీషనర్ స్పష్టం చేశారు... డ్రోన్ల వినియోగంపై నిషేదాజ్ఞలు: కరీంనగర్ కమీషనరేట్ పరిధిలో భద్రత కారణాల దృష్ట్యా పారాగ్లైడర్స్, రిమోట్ కంట్రోల్ డ్రోన్స్, రిమోట్ కంట్రోల్ మైక్రోలైట్ ఏయిర్ క్రాఫ్ట్ ల వినియోగాన్ని నిషేదించడం జరిగిందని పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిషేదాజ్ఞలు ఈనెల 31 వరకు అమల్లో ఉంటాయన్నారు..పైన తెలుపబడిన సాంకేతిక పరికరాలను ఈ మధ్యకాలంలో వివాహాది శుభకార్యాలు, వివిధ కార్యక్రమాల సందర్భంగా వినియోగించబడుతున్నాని తెలిపారు. ఉగ్రవాదులు, అసాంఘికశక్తులు వీటిని వినియోగించే అవకాశాలుండటంతో సదరు సాంకేతిక పరికరాల వినియోగాన్ని నిషేదించడం జరిగిందన్నారు. ఎవరైనా వినియోగించదలచినట్లయితే సంబంధిత పోలీసుల అనుమతి తీసుకోవాలని,అనుమతి తీసుకున్నట్లయితే ఆ మేరకు భద్రతాపరమైన చర్యలను చేపడతామని తెలిపారు. ఈ మేరకు సంబంధిత పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై ఐపిసి సెక్షన్ 188 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కోచింగ్ :కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్,ప్రభాత వార్త:**

ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల సమన్వయంతో విద్యార్థులకు పలు పోటీ పరీక్షలకు కోచింగ్ ఇవ్వనున్నట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వ పాఠశాలల యజమానులతో ఒప్పందం కుదుర్చుకున్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల యాజమానులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు వివిధ రంగాల్లో రాణించేందుకు గాను ప్రైవేటు పాఠశాల యజమానులు చేయూతనివ్వాలనీ, గతంలో కోరడం జరిగిందని తెలిపారు. అందుకు పలు ప్రైవేట్ సంస్థల యజమానులు ముందుకు వచ్చి ప్రభుత్వంతో పలు ఒప్పందాలు కుదుర్చుకోవడం అభినందనీయమన్నారు.అందులో భాగంగా పారమిత విద్యాసంస్థల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు టెడ్ ఎడ్ కోచింగ్ ఇప్పటికే ప్రారంభమైందని తెలిపారు. అల్ఫోర్స్, సెయింట్ జార్జ్, వివేకానంద, సాధన, నందిని వంటి విద్యాసంస్థలు ఐఐటి, ఒలంపియాడ్, బాస్కెట్ బాల్, మోరల్ ఎడ్యుకేషన్ టిఎస్ఆర్ జెసి వంటి వివిధ పోటీలకు ప్రభుత్వ విద్యార్థులకు ఉచితంగా కోచింగ్ ఇచ్చేందుకు ముందుకు వచ్చాయని స్పష్టం చేశారు. ఎం.ఓ.యు ప్రకారం వారికి శిక్షణ ప్రారంభమవుతుందని తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల సమన్వయంతో విద్యార్థులను వివిధ రంగాల్లో ముందుకు తీసుకెళతామని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు ఒక మంచి మార్గాన్ని చూపాలని సూచించారు. ఏ పాఠశాలలో చదివినా పిల్లలంతా ఒకటేనని, వారి మధ్య ఐక్యతను పెంపొందించాలని అన్నారు. ఈ సందర్భంగా గన్నేరువరం మండలంలోని జంగపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు టెడ్ ఎడ్ కోచింగ్ అందించేందుకు అనుమతి రావడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులను కలెక్టర్ అభినందించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ప్రైవేటు పాఠశాలల చైర్మన్లు పాల్గొన్నారు.



# హెచ్ఐవి వ్యాధి నివారణపై అవగాహన కల్పించాలి:కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్,ప్రభాత వార్త:**

హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధి నివారణకు వైద్య సిబ్బంది ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ పమేలా సత్పతి పిలుపునిచ్చారు. హెచ్ఐవి వచ్చిన వారు క్రమం తప్పకుండా మందులు వాడుతూ వ్యాధిని నియంత్రణలో ఉంచుకోవాలని సూచించారు. సోమవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం వద్ద జెండా ఊపి అవగాహన ర్యాలీని కలెక్టర్ ప్రారంబించారు.ర్యాలీ ఫిలింభవన్ వరకు కొనసాగింది. ఈ అవగాహన ర్యాలీలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.వెంకట్ రమణ ప్రోగ్రామ్ అధికారులు, నర్సింగ్ స్టాఫ్, ఆఫీస్ స్టాఫ్, ఐ.ఎం.ఏ డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా వైద్యాధికారి కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో హెచ్ఐవి వ్యాధి రోజురోజుకు తగ్గుముఖం పడుతున్నదన్నారు.. ప్రజల్లో అనేక అపోహలు ఉన్నాయని, హెచ్ఐవి వ్యాధి నివారణకు ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. వ్యాధి సోకిన వారు ధైర్యంగా ఉంటూ ఎప్పటికప్పుడు మందులు వాడుతూ ఉండాలని తెలిపారు అనంతరం స్థానిక ఫిలింభవన్ లో ఎయిడ్స్ నివారణ, కుష్టు వ్యాధి కేసుల గుర్తింపు పక్షోత్సవాలపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎయిడ్స్ వ్యాధి నివారణ చర్యలు, వాతావరణ మార్పులపై అందరితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి అంటుకునే వ్యాధి కాదు, అంటించుకునే వ్యాధి అని తెలిపారు. యువకుల్లో ముఖ్యంగా దీనిపై మరింత అవగాహన కల్పించాలని కోరారు. హెచ్ఐవి వ్యాధి నివారణకు గానూ టీకా తయారు చేసేందుకు పరిశోధనలు జరుగుతున్నాయని, త్వరలో అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్షయ నివారణ అధికారి, డా రవీందర్ రెడ్డి, ఎయిడ్స్ ప్రోగ్రామ్ అధికారి సురేందర్ రెడ్డి, పి.ఓ.ఎం.హెచ్. ఎన్ డా సనా జవేరియా, ఐ.ఎం.ఏ ప్రెసిడెంట్, సెక్రెటరీలు డా. నరేశ్, కిషన్, పలు ఎన్జీవో సంఘాల ప్రతి నిధులు, ట్రాన్స్ జెండర్ అసోసియేషన్ అధ్యక్షురాలు, కాలేజీల విద్యార్థులు, హెచ్ఐవి ఎయిడ్స్ కౌన్సిలర్స్, ఆశా కార్యకర్తలు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు




# ముసుగులు తొలగించాలని జె ఏ సీ నాయకుల వినతి...

## లేదంటే ఆందోళనలకు సిద్ధం.

**తిమ్మాపూర్, ప్రభాత వార్త.**

తిమ్మాపూర్ మండల కేంద్రం ఆర్టిసి బస్టాండ్ ముందు నెలకొల్పిన మహనీయుల విగ్రహాలపై ముసుగులు తొలగించేందుకు అవసరమైన చర్యలు చేపట్టేలా ప్రభుత్వానికి నివేదించాలని తిమ్మాపూర్ జేఏసి నాయకులు సోమవారం తహసీల్దార్ కార్యాలయం లో వినతిపత్రం అందించారు.గత ప్రభుత్వం లో రెండేళ్ల క్రితం నెలకొల్పిన అంబేద్కర్ మరియు బాబు జగ్జీవన్ రాం ల విగ్రహాలపై ముసుగులు తొలగించడం లో



జరుగుతున్న కాలయాపన పై అఖిల పక్ష పార్టీ లు, ప్రజాసం ఘాలు,ప్రజాసామ్యవాదులంతా కలిసి ఇటీవల జేఏసి గా ఏర్పడిన క్రమంలో మొదటిసారిగా తహసీల్దార్ కు వినతిపత్రం ద్వారా కార్యాచరణ ప్రారంభించనున్నట్లు సభ్యులు పేర్కొన్నారు.విగ్రహాలపై ముసుగులు తీయకపోవడం తో మహనీయుల విగ్రహాలకు గౌరవం కల్పించడం లో ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళ్తాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు వినతిపత్రం లో పేర్కొన్నారు. ముసుగులు తొలగించడం లో జరుగుతున్న నిర్లక్ష్యం విషయంలో, స్థానికంగా ఏర్పడుతున్న సమస్యలపై ప్రభుత్వం అధికారులకు స్పష్టమైన నివేదిక ఇవ్వాలని తహసీల్దార్ ను వినతిపత్రం లో కోరారు. జేఏసి కన్వీనర్ లు మాతంగి శంకర్, దుండ్ర రాజయ్య, సుగుర్తి జగదీశ్వరాచారి, తీన్మార్ మల్లన్న సభ్యులు అఖిల్ పాషా లు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్, మాజీ ఉప ప్రధాని జగ్జీవన్ రాం ల విగ్రహాలపై ముసుగులు తొలగించాలని ఏర్పాటు చేసిన జేఏసి వెనక ఎవ్వరి ప్రొద్భలం లేదని ముఖ్యనాయకులు గమనించాలని తెలిపారు. ఒక వారం పాటు శాంతియుత నిరసన కార్యక్రమాల ద్వారా ప్రజల్లోకి వెళ్తామని అన్నారు. అధికార పార్టీ ప్రజాప్రతినిధులు స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యానారాయణ మరియు మంత్రి పొన్నం ప్రభాకర్ ను కూడా కలుస్తామని అన్నారు. అయినప్పటికీ సమస్య పరిష్కారం కనట్లాయితే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టుతామని పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎన్నో ప్రభుత్వ కార్యాలయాలకు స్థానిక గ్రామపంచాయతీ తీర్మానం తో అనుమతులిచ్చారని, కేవలం మహనీయుల విగ్రహాల విషయంలో ఎందుకు గ్రామ పంచాయతీ తీర్మానం ను పక్కన పెట్టుతున్నారని ప్రశ్నించారు. ముసుగులు తొలగించడం విషయం లో త్వరలో స్థానిక ఎమ్మెల్యే ను కలుస్తామని తెలిపారు.తహసీల్దార్ అందుబాటులో లేకపోవడం తో సీనియర్ అసిస్టెంట్ షరీఫ్ కు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసి కన్వీనర్ వంతడుపుల సంపత్,సభ్యులు పార్నంది జలపతి, కొయడ మురళీ,బోయిని తిరుపతి, సందుపట్ల మల్లేశం,కొమ్ము సంపత్,తుర్పాటి అజయ్, గజా సాగర్,ఇనుకొండ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి రూ. 12.500 ఆర్థిక సహాయం..

**మానకొండూర్. ప్రభాతవార్త :**

మండల పరిధిలోని గంగిపల్లి గ్రామానికి చెందిన జయారపు రాజయ్య ఇటీవల మృతి చెందారు. సోమవారం గంగిపల్లి గ్రామ శ్రీ రేణుక ఎల్లమ్మ వినాయక కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మృతుడి రాజయ్య కుటుంబానికి రూ. 12.500 రూపాయలను, బియ్యాన్ని అందజేశారు. అండగా మేమున్నామంటూ మృతుడి కుటుంబ సభ్యులను వినాయక కమిటీ సభ్యులు ఓదార్చారు



# ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ ర్యాలీ

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

డాక్టర్ రాజేష్ కుమార్, డాక్టర్ మొలుగు చందన ఆధ్వర్యంలో జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక కేంద్రం పరిధిలోని జమ్మికుంట పట్టణంలో సోమవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మొలుగు చందన మాట్లాడుతూ.... ఎయిడ్స్ వ్యాధీ పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని, ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు అందరూ కృషి చేయాలని అన్నారు. హెచ్ఐవి వైరస్ మానవ శరీరంలో రోగ నిరోధక శక్తిని తగ్గిస్తుందని అన్నారు. మన భారతదేశంలో 5 వ స్థానంలో మన తెలంగాణ రాష్ట్రం ఉందని అన్నారు. అన్ని పాఠశాలలో, జూనియర్ కళాశాలలో, డిగ్రీ కళాశాలలో ఎయిడ్స్ పై అవగాహన




కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అనానరు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, హెల్త్ సూపర్వైజర్స్ అరుణ, సదానందం, రత్న కుమారి, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, అర్బన్ ఏఎన్ఎంలు, అర్బన్ ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు అమలు చేయకుంటే దళిత ద్రోహిగా సిఎం మిగిలిపోతారు

**-- హుజురాబాద్ ఏసిపి చిట్టా నా చేతిలో ఉంది.... జాగ్రత్త**

**-- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**హుజురాబాద్, ప్రభాత వార్త:**

కేసీఆర్ ప్రవేశపెట్టిన దళిత బంధును దళితులకు చేరకుండా ఆపిన దద్దమ్మ రేవంత్ రెడ్డి కాదా... అని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ..... తెలంగాణ తొలి సిఎం కేసీఆర్ దళితుల అభ్యున్నతి కోసం పైలెట్ ప్రాజెక్టుగా దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టి హుజురాబాద్ లోని సుమారు 18500 కుటుంబాలను ఆదుకున్నారని, దీంతో వారు ఆర్థికంగా ఎదిగారని అన్నారు. వారు ఒక్కో బిజినెస్ మొదలుపెట్టి 50వేల నుంచి 2 లక్షల వరకు నెలకు సంపాదిస్తున్నారని అన్నారు. రెండో విడత విడత నిధులు వారి అకౌంట్ లో ఉన్నప్పటికి కాంగ్రెస్ ప్రభుత్వం అకౌంట్లను ఫ్రీజ్ చేసి దళితులను మోసం చేస్తుందని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రి భట్టివిక్రమార్క దళిత బంధు రెండో విడత ఎందుకు ఆపుతున్నారో చెప్పాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో కేసీఆర్ కంటే రెండు లక్షలు ఎక్కువగా ఇస్తామని చెప్పి దళితులను దగా చేసిందన్నారు. రేవంత్ రెడ్డి వెంటనే దళితులకు ఇచ్చిన మాట ప్రకారం 12 లక్షలు రాష్ట్రంలో అన్ని కుటుంబాలకు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. దళితులంతా రెండో విడత నిధులను విడుదల చేయాలని కలెక్టర్ ను కూడా వేడుకున్నారని అన్నారు. దళితులు మోకాళ్ళ మీద నిలబడి మంత్రి పొన్నం ప్రభాకర్ కు విన్నవించారని అన్నారు. నియోజకవర్గంలోని కొంత మంది దద్దమ్మలు రెండో విడత ఆపింది నేనేనని దళితులను తన మీదకి పంపారని, అయినప్పటికి దళితులంతా తనకే అండగా ఉన్నారని అన్నారు. దళితులంతా డిసెంబర్ 9న తనని కలిసి తమ కోసం పోరాడాలని చెప్పిన వెంటనే ఒక్క నిమిషం కూడా ఆలోచించకుండా వారి వెంట నడిచాను అని అన్నారు. దళిత బంధు కోసం పోరాడిన మహిళలను కూడా చూడకుండా కేసులు పెట్టడం




హేయనీయమన్నారు. దళిత మహిళ పై కేసులు పెట్టడాన్ని ఖండిస్తున్నానని అన్నారు. తన మీద ఎన్ని కేసులు అయిన పెట్టుకోండి... దళిత పేదల మీద కేసులు పెడితే చూస్తు ఊరుకోనని హెచ్చరించారు. దళితులను ఏసిపి బెదిరింపులకు పాల్పడితే మేమెంటో మీకు చూపిస్తామని హెచ్చరించారు. హుజురాబాద్ ఏసిపి హుస్నాబాద్ లో, జమ్మికుంటలో సిఐ గా విధులు నిర్వహించినప్పుడు ఏమేమి చేస్తున్నారో చిట్టా మొత్తం ఉందని, అధికారం శాశ్వతం కాదని, భవిష్యత్తులో దీనికి మూల్యం చెల్లించుకుంటారని అన్నారు. సురేష్, రాజేష్, నరేష్, రాకేష్ల మీద కేసులు నమోదు చేశారని అన్నారు. దళిత బంధు పై నిలదీసిన రాజేష్ పై కేసు పెట్టడమే కాకుండా విపరీతంగా కొట్టారని అన్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మిత్తితో సహా చెల్లిస్తామని హెచ్చరించారు. అధికారులు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోని పనిచేస్తున్నట్లు ఉందన్నారు. దళితులను అన్యాయంగా పోలీసులు పిలిస్తే తనకు ఫోన్ చేయాలని, బిఆర్ఎస్ పార్టీ దళితులందరికి అండగా ఉంటుందన్నారు. దళిత సంఘాలన్ని ఏకమవాల్సిన అవసరం ఉందని, దళిత బంధు కోసం ముక్తకంఠంతో పోరాడాలని అన్నారు. ఈ సమావేశంలో ఎస్సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, హుజురాబాద్ నియోజకవర్గ దళిత నాయకులు, దళిత బంధు సాధన సమితి నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను నెరవేర్చాలని బిజెపి నిరసన

**కమలాపూర్, ప్రభాత వార్త:**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా అధికార కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేపట్టిన నిరసన కార్యక్రమంలో భాగంగా కమలాపూర్ మండలంలో బిజెపి పార్టీ తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని కరీంనగర్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పుప్పాల రఘు, మండల అధ్యక్షుడు కట్కూరి అశోక్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఎన్నికల హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ర్యాలీలో బిజెపి నేతలు విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు హామీలు, 66 మోసాలతో అధికారంలోకి వచ్చిందని, ఆ హామీలు ఏ ఒక్కటి నేరవేర్చలేదని ఆరోపించారు. ప్రభుత్వ ఇచ్చిన హామీలను నేరవేర్చాలని డిమాండ్ చేస్తూ, ప్రభుత్వం చర్యలు తీసుకునేంత వరకు నిరసనలు కొనసాగిస్తామని బిజెపి నేతలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ మండల అధ్యక్షులు కట్కూరి అశోక్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పుప్పాల రఘు, హన్మకొండ జిల్లా అధికార ప్రతినిధి తుమ్మ శోభన్ బాబు, హన్మకొండ జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బండి కోటేశ్వర్, ఓబిసి మోర్చా హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల అరవింద్, మాజీ ఎంపిటిసి ఉమా రాజేందర్,



మండల ఉపాధ్యక్షులు గొర్రె మధుసూదన్, మండల దళిత మోర్చా అధ్యక్షులు ఇనుగాల రత్నాకర్, బిజెవైఎం మండల అధ్యక్షులు పుసుకూరి రాంబాబు, బిజెవైఎం మండల ప్రధాన కార్యదర్శి బూర కుమారస్వామి, సీనియర్ నాయకులు నద్దునూరి సదానందం, నరిగి ఓదెలు, మోటం సంపత్, జక్కుల రమేష్, వాసాల సత్తయ్య, సంతోష్, బోయిన సుభాష్, బోయిన రంజీత్, పెండ్యాల తిరుపతి రెడ్డి, బండి పవన్, కళ్యాణ్, రావుల ఆకాష్, కొత్తకొండ సాయికృష్ణ, కుమార్, చెరుపల్లి రాజు, జున్నుగారి రాజేందర్, శనిగర సంపత్, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీల అమలులో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం

**ఆలేరు ,డిసెంబర్ 2 ప్రభాతవార్త**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమైందని ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్రెడ్డి అన్నారు. సోమవారం ఆలేరు మండల పరిధిలోని గుండ్ల గూడెం గ్రామ శివారులో కనకదుర్గ చీల్ రెస్టారెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పర్ శంకరయ్య , పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్ బీ ఆర్ ఎస్ పట్టణ మాజీ అధ్యక్షులు మొరిగాడి వెంకటేష్, గుండ్ల గూడెం మాజీ సర్పంచ్ ఏసి రెడ్డి మహేందర్ రెడ్డి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ గాదపాక నాగరాజు, చెక్కిల శ్రీనివాస్ గౌడ్, పంతం కృష్ణ ,పిఏసిఏ డైరెక్టర్ బీసా కృష్ణంరాజు, ఏఎంసీ డైరెక్టర్ పత్తి వెంకటేష్ ,మాడిశెట్టి హేమెంధర్, నాయకులు పాల్గొన్నారు

# హుజూరాబాద్ వార్త

## ఎస్ఆర్ఎస్పి ప్రభుత్వ భూములను ఆదుకోవాలి

**హుజురాబాద్, ప్రభాత వార్త:**

ఎస్ఆర్ఎస్పి ప్రభుత్వ భూములను ఆదుకోవాలని ఇంజనీర్ ఇన్ చీఫ్ ఇరిగేషన్ కార్యాలయంలో ఈఎన్సి కి సోమవారం యువజన కాంగ్రెస్ నాయకులు టేకుల శ్రావణ్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... హుజురాబాద్ పట్టణ నడిబొడ్డున సైదాపూర్ రోడ్డులో గల ఎస్ఆర్ఎస్పి ప్రభుత్వ భూమిని కొంత మంది ఆక్రమించుకోని పలు నిర్మాణాలు చేపడుతున్నారని, ఎస్ఆర్ఎస్పి డివిజన్ (1)పరిధిలో గల ప్రభుత్వ భూమి ఎడమ, కుడి కాలువకు ఇరువైపులా భూములు కబ్జా చేసి యదేచ్ఛగా మున్సిపల్ కార్యాలయం నుండి ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్నారని, ఇదంతా జరుగుతున్న మున్సిపల్ అధికారులు అటు వైపు కన్నెత్తి చూడడం లేదని అన్నారు. ఈ విషయం పై హుజురాబాద్ ఆర్డివో కు, అడిషనల్ కలెక్టర్ దృష్టి కి సైతం తీసుకువెళ్ళిన్నట్లు ఆయన తెలిపారు. ఆ ప్రభుత్వ భూమిని ఆక్రమించుకోని అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై తగు చర్యలు తీసుకోని, స్వాధీనం చేసుకుంటే ప్రభుత్వ కార్యాలయాలకు, ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా ఉంటుందని అన్నారు. ఈ విషయం పై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో న్యాయపోరాటం చేస్తానని ఆయన తెలిపారు.

## కాంగ్రెస్ సంక్షేమ పథకాల పై కళా యాత్ర

**కమలాపూర్, ప్రభాత వార్త:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఆరు గ్యారంటీల సంక్షేమ పథకాల పై హన్మకొండ డిపిఆర్ఓ ఆధ్వర్యంలోని తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు కమలాపూర్ మండలంలోని కమలాపూర్, శనిగరం, లక్ష్మీపూర్ గ్రామాలలో మహిళలకు ఉచిత బస్సు, రైతులకు రుణమాఫీ, 500 కే వంట గ్యాస్, 50 వేల ఉద్యోగాలు మొదలగు సంక్షేమ పథకాల పై కళా యాత్ర నిర్వహించారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం పై కాంగ్రెస్ పాలకుల, అధికారుల కృషి అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో టీమ్ లీడర్ జీడి సుధాకర్, శనిగరం బాబ్జీ, పుల్ల వెంకన్న, ఎండి రహీం, మూషం యోగానందం, వేల్పుల విజేందర్, అంతడపుల శారద, అంబాల జయ, బొంకూరి రాణి, వీరబోయిన ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## దుప్పట్లు, చీరలు పంపిణీ చేసిన సెయింట్ జోసెఫ్ పాఠశాల కరస్పాండెంట్ సునీల్

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మారుతి నగర్ ప్రాంతంలో నివాసం ఉంటున్న నిరుపేద వృద్ధులు, వితంతువులకు చలి వణికిస్తున్న సమయంలో కన్న వారే పట్టించుకోని ఈ రోజుల్లో జమ్మికుంట సెయింట్ జోసెఫ్ హైస్కూల్ కరస్పాండెంట్ సునీల్ సోమవారం 10 కుటుంబాలకు వేలాది రూపాయల విలువ గల దుప్పట్లు, చీరలు పంపిణీ చేసి తమ ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన నంది అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ (ప్రభు) సెయింట్ జోసెఫ్ పాఠశాల కరస్పాండెంట్ సునీల్ ను అభినందించారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.



# కార్మికుల చిరకాల వాంఛ సొంతింటి కల నెరవేరుస్తాం

**- ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్**

గోదావరిఖని, ప్రభావార్త.

సింగరేణి కార్మికుల చిరకాల వాంఛ సొంతింటి కల నెరవేరుస్తామని, పెర్క్స్ మీద ఇన్‌కంట్యాక్స్ మాఫీ చేయిస్తామని రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్, ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ అన్నారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 11వ గనిలో సోమవారం ఏర్పాటు చేసిన యూనియన్ గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. సొంతింటి కల, పెర్ క్స్ మీద ఇన్‌కంట్యాక్స్ మాఫీపై ప్రభుత్వంలో మాట్లాడటం జరిగిందని, త్వరలోనే ఆచరణలో అమలు కానుందని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ముఖ్యంగా కార్మికుల కృషి వల్ల ఎన్నడూ లేని విధంగా సింగరేణిలో అత్యధిక ఉత్పత్తి, ఉత్పాదకతతో



అధిక లాభాలు సాధించడం జరిగిందని, ప్రభుత్వం సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక పెండింగ్‌లో ఉన్న డిపెండెంట్ ఉద్యోగుల వయో పరిమితి 35-40ఏళ్ల పెంపు, రామగుండంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, 800 మెగవాట్ల పవర్ ప్లాంట్, ఒడిసాలో నైని ప్రాజెక్ట్ నిర్మాణం, స్కిల్‌డెవలప్‌మెంట్ సెంటర్ల ఏర్పాటు, కోటి రూపాయల ప్రమాద బీమా, స్థానికులకే 80శాతం ఉద్యోగాలు, సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణం, బిసి లైజనింగ్ ఆఫీసర్ నియాకం ఇలా అనే కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. గతంలో కన్నా ఎక్కువ 796 కోట్ల లాభాలు ఇవ్వడంతోపాటు కాంట్రాక్టు కార్మికులకు 5వేల రూపాయల బోనస్ ఇప్పించామని తెలిపారు. భవిష్యత్‌లో రామగుండంలో 1000 క్వాటర్లతో గేటెడ్ కమ్యూనిటీ తరహా నిర్మాణాలు చేపడుతామని అన్నారు. 4న యుశక్తి బహిరంగ సభ పెద్దపల్లిలో జరుగుతుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరవుతారని, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆర్జీ 1 వైస్ ప్రెసిడెంట్ సదానందం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో యూనియన్ నాయకులు నర్సింహా రెడ్డి, ధర్మపురి,వంగ లక్ష్మిపతి గౌడ్, వికాస్ కుమార్ యాదవ్, వడ్డెపల్లి దాస్, లింగస్వామి, గడ్డం కృష్ణ, బత్తుల పోచయ్య, పోతరబోయిన సమ్మయ్య యాదవ్, మోసిన్,

## ప్రజలకు అందే వైద్య సేవలు గణనీయంగా పెరిగాయి

**- నవంబర్ వైద్య ఆరోగ్య శాఖ పని తీరు వివరాలను తెలిపిన కలెక్టర్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు అందే వైద్య సేవలు గణనీయంగా పెరిగాయని, దీనికి కృషి చేసిన వైద్య విభాగాన్ని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ నెలలో జిల్లా ఆసుపత్రిలో మొత్తం 10వేల 539 ఔట్ పేషంట్‌లు, 1289 మంది ఇన్ పేషంట్లు వైద్య సేవలు పొందారని, జిల్లా ఆసుపత్రిలో నవంబర్ నెలలో కంటి శస్త్ర చికిత్సలు నవంబర్ 22న ప్రారంభించామని, ఇప్పటి వరకు 18 మందికి కంటి శస్త్ర చికిత్స సర్జరీలు విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. జిల్లాలోని మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రంలో మొత్తం 5వేల 88 మంది ఔట్ పేషంట్లు, 667 మంది ఇన్‌పేషంట్లు వైద్య సేవలు పొందారని, నవంబర్ నెలలో మొత్తం 210 ప్రసవాలు విజయవంగా నిర్వహించామని అన్నారు జిల్లా ఆసుపత్రిలో ఆర్థో పెడిక్ విభాగం, కంటి శస్త్ర చికిత్స విభాగం, గైనకాలజిస్టులు, జనరల్ సర్జన్, ఈఎన్‌టి, డెంటల్ విభాగంలో నిపుణులైన డాక్టర్లు, అత్యాధునికమైన పరికరాలు, ప్రభుత్వ ఆసుపత్రిలో ఫిజియోథెరపీ సేవలు సైతం అందుబాటులో ఉన్నాయని, వీటిని అవసరమైన ప్రజలు వినియోగించుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## నిరుద్యోగ విజయోత్సవ సభను విజయవంతం చేయాలి

**పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**

పెద్దపల్లి ప్రభాతవార్త:



డిసెంబర్ 4 న పెద్దపల్లి లో జరుగబోయే నిరుద్యోగ విజయోత్సవ సభకు తెలంగాణ రాష్ట్ర సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి వస్తున్న సందర్భంగా పెద్ద ఎత్తున్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని ఎమ్మెల్యే విజయ రమణారావు కోరారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడుతూ 4 న జరగబోయే యువ వికాస బహిరంగ సభ ద్వారా ప్రభుత్వం వచ్చి సంవత్సర కాలం పూర్తి చేసిన సందర్భంగా గత 10 రోజుల నుండి అనేక కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ యంత్రాంగంతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యే లందరు పాల్గొంటున్నారని స్వర్గీయ ఇందిరా గాంధీ పేరు పై వరంగల్ లో మహిళా సభ, మహబూబ్నగర్ లో రైతు వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో బహిరంగ సభ 4 న పెద్దపల్లిలో తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో యువ వికాస బహిరంగ సభ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చింది కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తర్వాత ఉద్యోగకల్పనే ద్యేయంగా ముందుకు సాగుతుందన్నారు. గత ప్రభుత్వం లెక్క రైతులను మోసం చెయ్యలేదని ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల రుణమాఫీ చేశామని, ఔటర్ రింగురోడ్డు అమ్ముకొని గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం నామమాత్ర రుణమాఫీ చేస్తే రైతులకు అప్పులకు సరిపోలేదన్నారు. రైతుల విషయంలో నల్ల చట్టాలను అమలు చేసిన ఘనత బీజేపీ ప్రభుత్వానిదే కానీ ఇప్పుడు రైతుల పై మొసలి కన్నీరు కరుస్తున్నారని దమ్ము ధైర్యం ఉంటే రుణమాఫీ విషయం లో ఏ నాయకుడైనా పెద్దపల్లి జిల్లాకు వస్తే మేము నిరూపిస్తామన్నారు. తప్పుడు ఆరోపణలు మానుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ని ఓర్వలేక బి ఆర్ ఎస్ పార్టీ విష ప్రచారం చేస్తుందని ,అబద్ధాల పునాదుల మీద పుట్టిన పార్టీ బి ఆర్ ఎస్ పార్టీ అని బి ఆర్ ఎస్ పార్టీ బ్రోకర్ ముచ్చట్లు బంద్ చేయాలన్నారు. ఇప్పటికైనా నిజాలు చెప్పాలని అన్నారు . ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దాని కాంగ్రెస్ పార్టీ ముమ్మాటికి రైతు ప్రభుత్వమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు, నాయకులు,, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బైపాస్ రోడ్డు నిర్మించాలి

పెద్దపల్లి రూరల్ ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లాలో బైపాస్ రోడ్డు నిర్మాణం చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజావాణిలో వినతి పత్రం అందించారు. జిల్లా కమిటీ సభ్యులు కల్లేపల్లి అశోక్ సీ పెల్లి రవీందర్ లు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా కేంద్రంగా ఏర్పడ్డాక జిల్లా కేంద్రానికి అనేక గ్రామాల ప్రజలు వివిధ పనుల నిమిత్తం రావడం ఇబ్బందికరంగా మారిందని , బైపాస్ లేకపోవడం వలన పట్టణంలో అనేక ప్రమాదాలు జరిగే ఎంతో మంది మృతి చెందారని పేర్కొన్నారు. బైపాస్ రోడ్డు నిర్మించి రోడు ప్రమాదాలు తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు. ఈ



కార్య క్రమంలో సిపిఎం పార్టీ నాయకులు మోదుంపల్లి శ్రావణ్, జిల్లాల ప్రశాంత్, ఎండి కాజా, కల్లేపల్లి సూరజ్,నితిన్,ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు

### డిసెంబర్ 10న ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న తొమ్మిది వైద్య పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

డిసెంబర్ 10న ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న తొమ్మిది వైద్య పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని, ఆసక్తి అర్హత గల అభ్యర్థులు హాజరు కావాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వైద్యులు తమ యొక్క దరఖాస్తు బయో డేటాతోపాటు అన్ని విద్యార్హత ఒరిజినల్ సర్టిఫికేట్లతోపాటు జిరాక్స్ ప్రతులు ఒక సెట్‌తో హాజరు కావాలని, గైనకాలజిస్ట్, రేడియోలాజిస్ట్ జనరల్ మెడిసిన్ మత్తు వైద నిపుణులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్‌లకు నెలకు లక్ష రూపాయలు, సివిల్ అసిస్టెంట్ సర్జన్లకు నెలకు 52351 రూపాయల వేతనం ఉంటుందని, ఇతర వివరాలకు 94948 5396 నెంబర్ నందు సంప్రదించాలని తెలిపారు.

# పెద్దపల్లి వార్త

## శాస్త్రీయ నృత్య శిక్షణకు తోడ్పాటు

**- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండంలో శాస్త్రీయ నృత్య శిక్షణకు తనవంతు తోడ్పాటు అందిస్తానని ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. కూచిపూడి నృత్య కళాకారిని గుమ్మడి ఉజ్వల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శాస్త్రీయ నృత్య శిక్షణ అందించేందుకు ఏర్పాటు చేసిన కళా ఉజ్వల కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను రామ గుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ఠఆకూర్ చేతుల మీదుగా సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా, వ్యక్తిగతంగా అన్ని రకాల సహాయ సహకారాలు అందించి, ప్రాంతంలో ప్రతి విద్యార్థినీ కూచిపూడి నృత్యంలో శిక్షణ పొందేలా ఉజ్వల పని చేయాలని అన్నారు.

## సిఎం సభలో శాంతి యుతంగా నిరసన తెలుపుతాం

**- 25వ డివిజన్ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు**

గోదావరిఖని, ప్రభాతవార్త



పెద్దపల్లి రంగంపల్లిలో 4న జరుగనున్న యువశక్తి బహిరంగ సభలో రామగుండం కార్పొరేషన్ 25వ డివిజన్ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలియజేసే విధంగా శాంతియుతంగా నిరసన ప్రదర్శన చేపడుతామని కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు అన్నారు. గత 11 నెలలుగా డివిజన్‌లో సమస్యలను అధికారులు పట్టించుకోవడం లేదని, సమస్యలపై గత వర్షాకాలంలో రోడ్డు నిర్మాణం చేయాలని బురదలో సైతం కూర్చొని నిరసన తెలిపామని చెప్పారు. కౌన్సెల్ సమావేశంలో సెప్టెంబర్ 11న ప్లకార్డులతో మేయర్ పోడియం ముందు బైఠాయించి నిరసన తెలిపినప్పటికీ ఇప్పటి వరకు సమస్యలపై అధికారులు స్పందించకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. డివిజన్‌లో రోడ్లు, డ్రైనేజీ మంచినీటి సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిఎం సభలో శాంతియుతంగా నిరసన తెలియజేసేందుకు డివిజన్ ప్రజలతో కలిసి వెళ్తామని అన్నారు. సభలో రామగుండం కార్పొషన్ అధికారుల నిర్లక్ష్యాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లేందుకు నిరసన తెలుపుతామని తెలిపారు.



## ప్రజా దినోత్సవ సభను విజయవంతం చేయాలి

ప్రభాతవార్త ఎలిగేడు :

ఈ నెల నాలుగున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్ద పెల్లి పర్యటనకు వస్తున్నందున భారీ జన సమీకరణ చేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్ రెడ్డి అన్నారు సోమవారం ఎలిగేడులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పెద్దపెల్లి నియోజకవర్గ అభివృద్ధి ప్రణాళిక గ్రూప్ ఫోర్త్ లో ఉద్యోగాలు సాధించిన వారికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేత అనంతరం భారీ బహిరంగ సభను గ్రామాల్లో నుండి పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రజా విజయోత్సవ సభను విజయవంతం చేయాలని కోరారు మండలం నుండి 4000 మందిని తరలిస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు సంతోషరావు ఎలిగేడు మాజీ ఉపసర్పంచి కె వెంకటేశ్వరరావు నాయకులు అమ్ముల రమేష్ దేవరాజు బూర్ల సత్యం లతోపాటు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

చొప్పదండి వార్త




# కాంగ్రెస్ తోనే మహిళా సాధికారత

**..మా ఊరి మహాలక్ష్మి ట్రస్టు సేవలు అభినందనీయం**

**గల్ఫ్ కార్మిక కుటుంబాలకు అండగా ఉంటాం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

గంగాధర ప్రభాతవార్త కాంగ్రెస్ ప్రభుత్వం తోనే మహిళా సాధికారత సాధ్యమవుతుందని చొప్పదండిశాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. ఈ మేరకు మండలపరిధిలోని కొండయ్య పల్లి గ్రామంలో మా ఊరి మహాలక్ష్మి ట్రస్టు నిర్వాహకులు రేండ్ల శ్రీనివాస్ పద్మ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫిక్స్ డిపాజిట్ బాండ్ల పంపిణీ కార్యక్రమానికి ఆయనముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూగ్రామానికి చెందిన తుమ్మల హరెందర్ అనారోగ్యంతో చనిపోగా తన వంతు సహాయంగా 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారుఈ సందర్భంగా మా ఊరి మహాలక్ష్మి ట్రస్ట్ ఫౌండర్ రేండ్ల శ్రీనివాస్ పద్మను ఎమ్మెల్యే శ్రీ మేడిపల్లి సత్యం అభినందించారు. పదిమంది ఆడపిల్లలకు 5000 చొప్పున డిపాజిట్ చేసిన బాండులను అందజేశారు. మా ఊరి మహాలక్ష్మి ఫౌండేషన్ తరపున కొండయ్య పల్లె గ్రామంలో పుట్టిన ఆడపిల్లలకు గత ఏడు సంవత్సరాలుగా ఒక్కొక్కరికి ఐదు వేల చొప్పున ఫిక్స్ డిపాజిట్ లను చేస్తున్నారు. మావూరి



మహాలక్ష్మి ఫౌండేషన్ ఏడవ వార్షికోత్సవం సందర్భంగా పదిమంది ఆడపిల్లలకు ఫిక్స్ డిపాజిట్లను అందజేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 కి వంట గ్యాస్ సిలిండర్లను ఇస్తున్నామని అన్నారు గృహాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, వేముల భాస్కర్ జాగిరపు శ్రీనివాసరెడ్డి, సత్తు కనుకయ్య దుబ్బాసి బుచ్చయ్య, బూర్గు గంగన్న,రెండ్ల రాజిరెడ్డి,అట్ల రాజిరెడ్డి దోర్నాల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విజయోత్సవ సభకు వేలాదిగా తరలి వెళ్దాం..ఎమ్మెల్యే మేడిపల్లి సత్య సత్యం

*గంగాధర ప్రభాతవార్త*



విజయోత్సవ సభకు చొప్పదండి నియోజకవర్గం నుండి వేలాదిగా పార్టీ కార్యకర్తలు ప్రజలు తరలిరావాలని చొప్పదండి శాసనసభ్యులు మడిపల్లి సత్యం అన్నారు ఈ మేరకు మండల పరిధిలోని మధుర నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సన్నాహ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఏడాదికాలం పూర్తి చేసుకున్న సందర్భంగా పెద్దపెల్లి జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న విజయోత్సవ సభను విజయవంతం కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ నెల 4వ తేదీన నిర్వహిస్తున్న సభలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, రేవంత్ రెడ్డి హాజరవుతున్నట్టు తెలిపారు. చొప్పదండి నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలో నుండి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చి విజయోత్సవ సభను విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలే నిదానంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## అనుమతులు లేని నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి ప్రజావాణిలో ఫిర్యాదు

*రామడుగు ప్రభాతవార్త*



రామడుగు మండల పరిధిలోని వెలిచాల గ్రామంలో అనుమతులు లేకుండా నిర్మిస్తున్న నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని సోమవారం ప్రజా వాణిలో గ్రామానికి చెందిన బండపల్లి శ్రీధర్ ఫిర్యాదు చేశారు. 200708 వ సంవత్స రంలో ఇందిరమ్మ గ్రామీణ శాశ్వత గృహ నిర్మాణ పథకం కిం దమూడు సంవత్స రాల్లో ఇళ్ళు నిర్మించు కోవాలనే నిబంధనతో ఇతర ప్రాంతా లకు చెందిన వారికి మంజూరు చేశారని, కాని లబ్ది దారులు మంజూరు అయినప్పటి నుండి ఎలాంటి నిర్మాణాలు చేసుకో లేదని తెలిపారు గ్రామానికి చెందిన కొంతమంది నాయకుల రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుండటంతో వారి ప్రోద్బలంతో పదహారు సంవత్సరాల తర్వాత నిబంధనలకు విరుద్ధంగా వారు ఇతరులకు ఆరోపించారు. లబ్ధి దారుల నుండి కొనుగోలు చేసిన వారు ఎలాంటి అనుమతులు లేకుండా ఇళ్ళ నిర్మాణాలు చేసి గ్రామపంచాయతీ నుండి ఇంటి నెంబర్లు పొందే ప్రయత్నం చేస్తున్నారని వాటిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు

## కట్ చేసిన అండర్ గ్రౌండ్ అలవెన్స్ తిరిగి చెల్లించాలని వినతి

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.** సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని వకీలుపల్లి గనిలో ఆడిట్ విభాగం గత సంవత్సరన్నర క్రితంకు సంబంధించిన 597 మంది కార్మికుల 5376 మస్టర్స్ అండర్ గ్రౌండ్ అలవెన్స్ అమౌంట్ అక్టోబర్ నెల జీతంలో కట్ చేయడం జరిగిందని, కంపెనీ అవసరానికి సర్ఫేస్‌లో వాడుకున్నారని, వెంటనే ఆ డబ్బులను కార్మికులకు చెల్లించాలని గని మేనేజర్‌కు గుర్తింపు సంఘం ఏఐటియుసి నాయకులు సోమవారం వినతి పత్రాన్ని సమర్పించారు. గని మేనేజర్ రవి కిరణ్ స్పందిస్తూ ఈ విషయంపై జీఎం దృష్టికి తీసుకు వెళ్తామని, కార్మికులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. వినతి అందించిన వారిలో నాయకులు మామిడి మహేందర్, బొట్ల సంపత్, బొంత రాజు, అల్లకొండ నరేష్, ఎర్రోళ్ల విజయ్, నర్సింగ రావు, అరవింద్, కావేరి రాకేష్, మనోహర్, నాగరాజు, రమేష్, వెంకటేష్, గణేష్ తదితరులున్నారు.

## సింగరేణి సెక్యూరిటీ గార్డుకు నగదు పురస్కారం



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.** దొంగతనం జరగకుండా నిరోధించిన సెక్యూరిటీ గార్డ్ కె.ఆనంద రావ్‌ను సింగరేణి ఆర్జీ 2 జీఎం బి.వెంకటయ్య తన ఛాంబర్‌లో సోమవారం అభినందించి, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. గత నెల 25న నైట్ షిఫ్ట్ జిడికె 7ఎల్ఇపి వద్ద విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ గార్డ్ కె.ఆనంద రావు గని ఆవరణ ముందు ఉన్న చెట్ల పొదల నుంచి గుర్తు తెలియని వ్యక్తులు సింగరేణి సంస్థకు చెందిన ఇనుము స్క్రాప్ దొంగతనం చేస్తుండగా, గమనించిన సెక్యూరిటీ గార్డ్ త్వరగా స్పందించి, పరిగెత్తి వాళ్లని వెంబడించగా, వారు ఇనుము స్క్రాప్ వదిలి పారిపోయారు. విషయాన్ని పై అధికారులకు సమాచారం అందించి, సంస్థకు నష్టం కలగకుండా చూశారు. కాగా స్క్రాప్‌ను సెక్యూరిటీ సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండి సంస్థ ఆస్తులను పరిరక్షించడం అభినందనీయమని, దీనిని స్ఫూర్తిగా తీసుకొని సెక్యూరిటీ సిబ్బంది విధులు నిర్వహించాలని, అంకిత భావంతో పని చేస్తే సంస్థ ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని జీఎం బి.వెంకటయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో వికెపి ప్రాజెక్ట్ అధికారి ఎ.నెహ్రూ, డిజిఎం, అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డిజిఎం ఐఈ మురళీకృష్ణ, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, ఏరియా సర్వే అధికారి బి.దేశాయి, ఎస్ఇ పర్చేజ్ పందరీనాథ్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, ఫారెస్ట్ అధికారి నవీన్ కుమార్, జూనియర్ ఇన్‌స్పెక్టర్ పి.రాజయ్య, ఫిట్ సెక్రటరీ నర్సయ్య తదితరులున్నారు.

## ఐకెపి కేంద్రాల ద్వారా రూ.7 కోట్ల 31 లక్షల ధాన్యం కొనుగోళ్ళు

*మల్యాల/ప్రభాతవార్త*

మల్యాల మండలంలో వానకాలం లో రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలు కి ముత్యంపేట, తాటిపల్లి, లంబాడి పల్లి రామన్నపేట గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 624 మంది రైతులనుండి రూ, 7 కోట్ల 31లక్ష 18 వేల 976 విలువచేసే 31 516, 80 క్వింటాల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని మల్యాల ఐకెపి ఎపిఎం రాజయ్య తెలిపారు, ఆయా కేంద్రాలలో ధాన్యం కొనుగోలను పూర్తి చేసి మిల్లులకు తరలించినట్లు ఆయన పేర్కొన్నారు, ధాన్య విక్రయించి ఇప్పటికే డబ్బులు జమకాని రైతులు ఐకెపి కేంద్రంలో సంప్రదించాలని ఈ సందర్భంగా ఆయన రైతులకు సూచించారు

## నేడు 2 గ్రామాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం

**మల్యాల ప్రభా త వార్త** మల్యాల మండలం కొండగట్టు విద్యుత్తు ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం గా ఉన్న చెట్ల కొమ్మలు తొలగించడం కోసం మంగళవారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపి పడుతుందని మల్యాల విద్యుత్ ఏఈ దయానంద్ తెలిపారు, చెట్ల కొమ్మలు తొలగించడంలో భాగంగా తాటిపల్లి విద్యుత్ ఫీడర్ పరిధిలోని తాటిపల్లి, లంబాడి పెల్లి గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఇందుకు ప్రజలు సహకరించాలని ఏఈ కోరారు

## వాటర్ ట్యాంక్ కింద ఉన్న చెట్లను తొలగించాలని వినతి



**చొప్పదండి ప్రభాతవార్త** చొప్పదండి పట్టణంలోని 13వ వార్డులో ఉన్న వాటర్ ట్యాంక్ కింద టేకు చెట్ల వలన తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని వాటిని తక్షణమే తొలగించాలని అవార్డు నాయకులు జిట్ట కుమార్ ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు అదనపు జిల్లా కలెక్టర్ లక్ష్మీ కిరణ్ కు వినతి పత్రాన్ని సమర్పించారు వాటర్ ట్యాంకు 40 సంవత్సరాల క్రితం నిర్మించారని దాని కింద 25 సంవత్సరాల కిందట టేకు చెట్లను పెంపు చేశారని ఆ టేకు చెట్లు ఏపుగా పెరిగి ట్యాంకు చుట్టూ అలుముకోవడంతో వాటర్ ట్యాంకు శిథిలవస్థకు వస్తుందని తెలిపారు ఆ చెట్లపై కోతులు నిత్యం ఉండడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు పక్కన ఉన్న నివాస గృహాలపై కోతులు దాడులు చేస్తూ ఇంట్లోని సామాన్యులన్నీ ఎత్తుకెళ్తున్నాయని పేర్కొన్నారు వాటర్ ట్యాంకు నిర్మించి 40 సంవత్సరాలు గడుస్తుందని దానిని మరమ్మత్తులు చేయాలని కోరారు

## 6న ఆర్జీ 2లో దివ్యాంగుల దినోత్సవం


**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.** సింగరేణి ఆర్జీ 2 ఏరియా వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సిఇఆర్ క్లబ్‌లో ఈ నెల 6న దివ్యాంగుల దినోత్సవం నిర్వహించనున్నట్లు డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. దివ్యాంగులకు బాల్ ఇన్ బాస్కెట్, పరుగు పందెం, మ్యూజికల్ చైర్, బాల్ త్రో, లాంగ్ జంప్ క్రీడలను నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి జీఎం బి.వెంకటయ్య ముఖ్య అతిథులుగా హాజరై పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తారని తెలిపారు. ఆర్జీ 2 ఏరియా పరిధిలో పరిసర ప్రాంతాలు, ఉద్యోగుల కుటుంబాలలో ఎవరైనా దివ్యాంగులు ఉన్నట్లయితే 6న సిఇఆర్ క్లబ్‌లో ఉదయం 9గంటలకు నిర్వహించే కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు.

# పది నెలలుగా పెన్షన్ నిలిచి దివ్యాంగుడికి ఇబ్బందులు

**- రెన్యూవల్ కాని సర్టిఫికేట్**

**- పెన్షన్ కోసం వేడుకుంటున్న బాధితుడు**

కొనరావుపేట, ప్రభాతవార్త.



పెన్షన్ ద్వారా వచ్చే డబ్బులపై ఆధారపడి జీవనాన్ని కొనసాగిస్తున్న ఓ దివ్యాంగుడి పెన్షన్‌ను అధికారులు నిలిపివేశారు. పది నెలలుగా పెన్షన్ నిలిచిపోవడంతో ఆ దివ్యాంగుడి ఇబ్బందులు అంతా ఇంతా కాదు. అయితే తన పెన్షన్‌ను పునరుద్ధరించాలని అధికారుల కార్యాలయాల చుట్టూ చెప్పులరిగేలా తిరిగి అనేక అవస్థ పడుతున్నాడు. వివరాల్లోకి వెళ్తే... కొనరావుపేట మండలం కనగర్తి గ్రామానికి చెందిన లింగంపల్లి రాజుకు రెండు కాళ్లు సరిగ్గా పని చేయకపోవడంతో నడవలేని పరిస్థితి. ఫిబ్రవరి 2022లో సదరన్ శిబిరానికి వెళ్లగా, అధికారులు 50 శాతం వైకల్యం ఉన్నట్లు సర్టిఫికేట్ సైతం జారీ చేశారు. కొద్ది నెలలు సక్రమంగా వచ్చిన పెన్షన్ ఫిబ్రవరి 2024 నుంచి నిలిచిపోయిం దని రాజు తన గోడు వెల్లబు చ్చుకు న్నాడు. అధికారుల వద్దకు వెళ్లగా సదరన్ సర్టిఫికేట్ గడువు తేదీ అయిపో యిందని, రెన్యూవల్ చేసుకోవాలని సూచించారు. రెన్యూవల్ దరఖాస్తు చేసుకునేం దుకు మీ సేవకు వెళ్లగా సిస్టం తీసుకోవడం లేదని, సర్టిఫికేట్ ఉన్నట్లుగానే చూపిస్తోందని చెబుతున్నారని తెలిపారు. అధికారుల వద్దకు వెళ్తే.. మళ్లీ రెవెన్యూ చేసుకోవాలని చెబుతున్నారని, సర్టిఫికేట్ అటు రెన్యూవల్ కాక, కొత్త దరఖాస్తు తీసుకోక, పెన్షన్ రాకపోవడంతో తాను ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కో వాల్సిన పరిస్థితి దాపురించిందని గగ్గోలు పెడుతున్నాడు. ఎమ్మెల్యే, అధికారులు స్పందించి తనకు పెన్షన్ వచ్చేలా చూడాలని ముక్తకంఠంతో వేడుకుంటున్నాడు.

## రైతు సంక్షేమమే కో ఆపరేటీవ్ బ్యాంక్ లక్ష్యం

కొనరావుపేట, ప్రభాతవార్త.

రైతు సంక్షేమమే కో ఆపరేటీవ్ బ్యాంక్ లక్ష్యమని బ్యాంక్ మెనేజర్ రఘునాథ్ శర్మ అన్నారు. మంగళవారం మండలంలోని మామిడిపల్లి గ్రామంలో బ్యాంక్ పథకాలపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కో ఆపరేటీవ్ బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని, బ్యాంక్‌లో రైతులు డబ్బులు డిపాజిట్ చేసి, బ్యాంక్‌ను మరింత అభివృద్ధి చెందేలా సహకరించాలని కోరారు. అన్ని బ్యాంక్‌లకు ధీటుగా కో ఆపరేటీవ్ బ్యాంక్ రైతులకు సేవలను అందిస్తుందని, పంట రుణాలు, గృహ నిర్మాణంలో రుణాలతోపాటు సబ్సిడీ రుణాలను కూడా అందజేస్తామని అన్నారు. రైతులు బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది ప్రకాష్ రావు, నాగరాజు, రాజు, గ్రామస్తులున్నారు.

## తంగళ్ళపల్లిలో ప్రజా పాలన విజయోత్సవాలు

తంగళ్ళపల్లి, డిసెంబర్ 2 ప్రభాతవార్త

తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ప్రజా పాలన విజయోత్స వాలలో భాగంగా మండల కాంగ్రెస్ నాయకులు రుణమాఫీ అయిన రైతులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అని మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రజలందరికీ మేలు జరిగేందుకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర మంత్రులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి లకు రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ నేరెళ్ల నరసింగం గౌడ్,డైరెక్టర్ బాలు, నాయకులు లింగాల భూపతి,బైరినేని రాము, పెద్దూరు తిరుపతి,సుద్దాల శ్రీనివాస్,సుద్దాల కరుణాకర్, ఎగుర్ల ప్రశాంత్, భరత్,మిరాల శ్రీనివాస్ యాదవ్,జలంధర్ రెడ్డి, బాలసాని శ్రీనివాస్,లింగం రాణి,మహేందర్,సత్యనారాయణ రెడ్డి,రెడ్డి పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

## ముత్తారం ఎంపిఓగా సుదాటి గోవర్ధన్

ముత్తారం, డిసెంబర్ 02, ప్రభాతవార్త.

ముత్తారం మండల ఎంపిఓగా సుదాటి గోవర్ధన్ సోమవారం విధుల్లో చేరారు. ఇక్కడ ఎంపిఓగా పని చేసిన కిరణ్ కాల్వ శ్రీరాంపూర్ మండలానికి బదిలీ కాగా, ఆయన స్థానంలో కాల్వ శ్రీరాంపూర్ ఎంపిఓగా విధులు నిర్వహిస్తున్న సుదాటి గోవర్ధన్‌ను ఉన్నతాధికారులు ముత్తారం ఎంపిఓగా బదిలీ చేశారు. ఈ మేరకు ఆయన ఈ సందర్భంగా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మండల పరిషత్ సిబ్బంది ఎంపిఓ సుదాటి గోవర్ధన్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## యాసంగి పంటకు సాగునీరు విడుదల చేయాలి

**- మాజీ ఎంపిపి అత్తె చంద్రమౌళి**

ముత్తారం, డిసెంబర్ 02, ప్రభాతవార్త.

ముత్తారం మండలంలోని రైతులకు యాసంగి పంటకు సాగు నీరు విడుదల చేయాలని మాజీ ఎంపిపి అత్తె చంద్రమౌళి ఒక ప్రకటనలో కోరారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నుంచి గుండారం రిజర్వాయర్‌కు, అక్కడి నుంచి ముత్తారం మండలంలోని శుక్రవారంపేట చింతల చెరువులోకి సాగునీరు విడుదల చేసి, చివరి ఆయకట్టు అయిన అడవీ శ్రీరాంపూర్ వరకు నీరు విడుదల చేయాలని, తద్వారా చెరువులు, కుంటలు నిండి రైతులు యాసంగి పంటకు నారు మడులు సాగు చేసుకుంటారని తెలిపారు. అయితే ఇప్పటికే రైతులు యాసంగి పంటకు సాగునీరు విడుదల చేస్తారో లేదోననే సందిగ్ధంలో ఉన్నారని, ప్రభుత్వం స్పందించి యాసంగి పంట సాగుకు నీరు విడుల చేయాలని కోరారు.

## రుణమాఫీపై వ్యవసాయ శాఖ సమాచారం

**మండల వ్యవసాయ అధికారి నాయుడు**

చిగురుమామిడి, ప్రభాతవార్త

రెండు లక్షల పైన ఉన్న రైతు కుటుంబాలకు రుణమాఫీపై మండల వ్యవసాయ శాఖ అధికారి నక్క రాజుల నాయుడు సోమవారం రోజున విలేకరులతో మాట్లాడుతూ 4వ విడుత రుణమాఫీ డబ్బులను ప్రభుత్వం బ్యాంకు మెయిన్ బ్రాంచీలకు విడుదల చేసిందని, వారం తరువాత రుణమాఫీ డబ్బులు రైతుల రుణ ఖాతాల్లో జమ అవుతాయని, జాబితాలో పేరు ఉన్న రైతులు బ్యాంకు ఖాతాలో డబ్బులు పడలేదని ఆందోళన పడవద్దని, మెయిన్ బ్రాంచీ నుండి మీ బ్యాంకు ఖాతాలోకి రుణమాఫీ డబ్బులు వారం రోజుల తర్వాత జమ అవుతాయని అన్నారు. రేషన్ కార్డు లేని రైతు కుటుంబాలకు (వ్యవసాయ అధికారితో ఫోటో దిగిన రైతు కుటుంబాలవి)4వ విడుతలో రుణమాఫీ జరుగుతుందన్నారు. రేషన్ కార్డు లేక వ్యవసాయ అధికారితో ఫోటో దిగినటువంటి ఆ కుటుంబంలో అందరి మీద మొత్తం కలిపి రెండు లక్షల పైన ఉన్న రైతు కుటుంబాలకు ఈ విడతలో రుణమాఫీ జరగలేదని, త్వరలో జరుగుతుందన్నారు. ఫోటో దిగినప్పటికి మాకు రుణమాఫీ జరగలేదని ఆందోళన చెందకుండా కుటుంబం మొత్తం భార్య భర్తల మీద కలిపి 2 లక్షల పైన ఉన్నదేమో అని చూసుకోవాలన్నారు. 2లక్షల పైన రుణం ఉన్న రైతు కుటుంబాలు, 2లక్షల పైన రుణం డబ్బులు ఎప్పుడు చెల్లించాలనేది మీకు దిన పత్రికల ద్వారా తెలియజేస్తామన్నారు. రెండు లక్షల పైన ఉన్న రైతు కుటుంబాలకు 5వ విడుతలో రుణమాఫీ జరుగుతుందన్నారు. 2లక్షల లోపు ఉన్న బ్యాంకు, ఆధార్ కార్డులలో పేర్లు తప్పుగా పడిన రైతులు, మీ పేర్లకు బదులుగా వేరే తెలియని రైతుల పేర్లు మ్యాపింగ్ అయిన రైతు కుటుంబాలకు త్వరలో పేర్లు సరిచేసిన తర్వాత 5వ విడుతలో రుణమాఫీ జరుగుతుందని, కావున పేర్లు తప్పు పడిన రైతులు ఆందోళన చెందవద్దని విన్నవిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి తెలుపుతున్నారు. రెండు రోజుల నుండి సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న రుణమాఫీ జాబితాపై ప్రభుత్వం నుండి ఇంకా స్పష్టత రావాల్సి ఉన్నదని, రుణమాఫీకి సంబంధించిన సందేహాలు ఉంటే వ్యవసాయ అధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలని కోరుతున్నారు.

## సైన్స్ ల్యాబ్ ఏర్పాటుకు అన్నపూర్ణ సీడ్స్ విరాళం

**- రూ.1.50లక్షలు అందజేత**

ముత్తారం, డిసెంబర్ 02, ప్రభాతవార్త.




ముత్తారం మండలంలోని అడవీ శ్రీరాంపూర్ జడ్పిహెచ్ఎస్‌లో సైన్స్ ల్యాబ్ ఏర్పాటుకు అన్నపూర్ణ సీడ్స్ సంస్థ వారు విరాళాన్ని అందజేశారు. అన్నపూర్ణ సీడ్స్ పిఓ తరుణ్ రెడ్డి సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ ఓదెలుకు రూ.1.50లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా పిఓ తరుణ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ చిగురు స్రవంతి సాగర్, సీడ్ సబ్ ఆర్గనైజర్ తదితరులున్నారు.

# వేములవాడ వార్త

## రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ, ప్రభాతవార్త.



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిటకిటలాడాయి. భక్తులు పవిత్ర ధర్మ గుండంలోపుణ్య స్నానాలు ఆచరించి, మొక్కులు చెల్లించుకొని, క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. దాదాపు 40వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

కొనరావుపేట, ప్రభాతవార్త.



అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ద్వారా సిఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్న కొనరావుపేట మండలం వెంకట్రావ్‌పల్లి గ్రామానికి చెందిన బొల్లు వేణుకు 20వేల రూపాయల చెక్కు మంజూరు అయ్యింది. ఈ మేరకు సోమవారం కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో జిల్లా నాయకులు నాలుక సత్యం, మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా చెక్కును బొల్లు వేణుకు సోమవారం అందజేశారు. చెక్కు మంజూరు చేయించిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు, సహకరించిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషాకు ఈ సందర్భంగా బొల్లు వేణు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పల్లె మంజూల రవీందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు జోరీగ వెంకటేశం, ఉపాధ్యక్షులు మంతెన నరేష్, యూత్ అధ్యక్షులు నాలుక వేణు, బూత్ అధ్యక్షులు పారిపల్లి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు మంతెన మల్లేశం, చెరుకు నర్సింహా రెడ్డి, మంతెన శంకర్, చెరుకుపల్లి మాధవ రెడ్డి, చెరుకుపల్లి భాస్కర్ రెడ్డి, కుమ్మరి మల్లయ్య, పల్లం లింగయ్య, నాలుగ రాజేశం, కుమ్మరి రవి ఉన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మనోహర్ రెడ్డి

చందుర్తి,డిసెంబర్02:

చందుర్తి మండలం జోగాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త గరిడే మహేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా రామారావు పల్లె గ్రామానికి చెందిన మల్యాల గణేష్ రోడ్డు ప్రమాదంలో మరణించిన గుడిసె రమేష్, ఎన్గల్ గ్రామానికి చెందిన బోరు గాయ చిన్న లక్ష్మీ రాజం, గసికంటి నర్సయ్య, కుటుంబాలను బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి సోమవారం పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు, మనోహర్ రెడ్డి వెంట మండలబీఆర్ ఎస్ అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య, మాజీ సర్పంచ్ మ్యాకల పర్శారాములు, సమీర్, అడ్డగట్ల ఆనంద్, కుసుంబ జనార్ధన్, మాదాసు ప్రసాద్, ద్యావనపల్లి తిరుపతిరావు ఉన్నారు.



# ' రుడా' చైర్మన్ రేసులో ఆసంపల్లి వాసు

**- పుష్కలంగా ఉన్న మంత్రి, ఎమ్మెల్యేల మద్దతు**

**- మాదిగ సామాజిక వర్గానికి ఇవ్వాలని పెరుగుతున్న ఒత్తిడి**

మంథని - ప్రభాతవార్త



రామగుండం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (రుడా) చైర్మన్ రేసులో ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన సింగరేణి కార్మిక కుటుంబం నుండి వచ్చిన నాయకుడు పారిశ్రామి వేత్త ఆసంపల్లి శ్రీనివాస్ (వాసు) తీవ్రంగా ప్రయత్నం చేస్తుండగా అతనికి అధిష్టానం కూడ సాను కూలంగా ఉంది. ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల సమయంలో పెద్దపల్లి ఎస్సీ రిజర్వు స్థానాన్ని ఆశించిన ఆసంపల్లి శ్రీనివాస్‌కు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని మాదిగ సామాజక వర్గం వారంత ఏకతాటిపైకి వచ్చి ఆసంపల్లికి పెద్దపల్లి ఎంపి టికెట్ ఇవ్వాలని అధిష్టానంపైన తీవ్రస్థాయిలో ఒత్తిడి తీసుకవచ్చారు. ఒక దశలో అదిష్టానం కూడ మాదిగ సామాజిక వర్గం నుండి టికెట్ ఇస్తే ఆసంపల్లి శ్రీనివాస్‌కు మాల సామాజిక వర్గం నుండి టికెట్ ఇస్తే గడ్డం వంశీకృష్ణకు ఇవ్వాలని నిర్ణయానికి వచ్చారు. కాగా గడ్డం వంశీకృష్ణ ఢిల్లీ స్థాయిలో లాబీయింగ్ చేసుకోవటంలో సఫలీకృతుడై టికెట్ సాధించారు. కాగా ఇదే తరుణంలో పిసిసి పెద్దలు ఆసంపల్లి శ్రీనివాస్‌ను బుజ్జగించి ఏదైన అవకాశం వస్తే చూస్తామని పార్టీకి అండగా ఉండాలని చెప్పటంతో పిసిసి పెద్దల మాటలను గౌరవించి ఆసంపల్లి శ్రీనివాస్ పార్లమెంటు ఎన్నికల్లో గడ్డం వంశీకృష్ణ గెలుపుకోసం కృషిచేశారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం రామగుండం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (రుడా)ను ఏర్పాటు చేస్తూ దాని పరిధిలోకి మంథని, పెద్దపల్లి మున్సి పాలిటీలను తీసుకవస్తూ జిల్లాలోని అన్ని గ్రామాలను కలిపారు. కాగా ఈ రుడా చైర్మన్ పదవిని ఆశిస్తూ జిల్లాలోని అనేక మంది ఎవరి ప్రయత్నాలు వారు చేసుకుంటున్నారు. దీనిలో భాగంగా ఆసంపల్లి శ్రీనివాస్ తనకు రుడా చైర్మన్ పదవి ఇవ్వాలని కోరుతూ టిపిసిసి అధ్యక్షునితో పాటు మంత్రి శ్రీధర్‌బాబు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావులకు కలస వినతిపత్రాలు సైతం అందించారు. కాగా పెద్దపల్లి జిల్లాలో మాదిగ సామాజిక వర్గం వారు ఎక్కువగా ఉండటంతో పాటు మాల సామాజిక వర్గానికి పెద్దపల్లి ఎంపి టికెట్ ఇవ్వటంతో ఇక మాదిగ సామాజిక వర్గానికి రుడా చైర్మన్ పదవి ఇస్తే బాగుంటుందని అదిష్టానం భావిస్తుంది. దీనిలో భాగంగా అధిష్టానం ఆసంపల్లి శ్రీనివాస్ పేరును పరిశీలిస్తున్నట్లు తెలిసింది. ఇదిలా ఉండగా ఆసంపల్లి శ్రీనివాస్‌కు మంత్రి శ్రీధర్‌బాబు అండదండలు పుష్కలంగా ఉండటంతో పాటు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు మద్దతు కూడ ఉండటంతో రామగుండం అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ చైర్మన్‌గా ఆసంపల్లి శ్రీనివాస్ (వాసు) పేరును పరిశీలనలోకి తీసుకుంటున్నట్లు తెలుస్తుంది. స్థానిక ఎన్నికలకు ముందే రుడా చైర్మన్‌ను ప్రభుత్వం నియమించే అవకాశాలు ఉన్నాయి.

# సంబరాల పేరుతో ప్రజలను ఆగం చేస్తుండ్లు

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

రామగిరి ప్రభాతవార్త:



రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏడాది కాలంలో అన్ని చేశామంటూ మరోసారి సంబరాల పేరుతో ప్రజలను ఆగం చేస్తుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. కాంగ్రెస్ ప్రజా వంచన దినాల్లో భాగంగా సోమవారం రామగిరి మండలంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ సర్కార్ అన్ని రంగాల్లో విఫలం అయిందని, ఏ వర్గానికి మేలు చేయకుండా కేవలం గొప్పలు చెప్పుకోవడానికే పరిమితం అయిందన్నారు. రైతులకు రుణమాఫీ, రైతుభరోసా పేరుతో దగా చేసిన రేవంత్ సర్కార్ సంక్రాంతికి రైతు భరోసా ఇస్తామంటూ ముందస్తుగా రైతు సంబరాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికే రెండు సార్లు రైతు భరోసా ఇవ్వకుండా ఎగ్గొట్టిన ఘనత రేవంత్ సర్కారుకే దక్కుతుందన్నారు. ఈనెల 4న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పెద్దపల్లి జిల్లాకు వస్తున్నారని, యువకుల పేరుతో నిర్వహించే సభకు హాజరు కానున్నారని, అయితే యువతకు, విద్యార్థులకు ఏం చేశారో సమాధానం చెప్పాలన్నారు. విద్యాభరోసా కింద ఐదు లక్షల రూపాయల కార్డులు ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు ఐదు రూపాయలు కూడా ఇవ్వలేదని అన్నారు. రాష్ట్రంలో ఏ వర్గాన్ని వదిలిపెట్టలేదని, రైతులను, యువకులను, విద్యార్థులను, మహిళలను, ఆడబిడ్డలను అందరిని పథకాల పేరుతో దగా చేశారన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తే వాటికి సంబంధించిన ఆర్డర్ కాపీలు ఇచ్చి మేమే ఉద్యోగాలు ఇచ్చామంటూ గొప్పలు చెప్పుకుం టున్నారని ఆయన విమర్శించారు. ప్రభుత్వ పాలనపై ప్రజల్లో నమ్మకం పోయిందని, ఏడాదిలోనే కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును తెలుసుకున్న ప్రజలకు బీఆర్ఎస్ పార్టీనే మాకు అండగా నిలుస్తుందని విశ్వాసంతో తమ వద్దకు వస్తున్నారని ఆయన అన్నారు. లీడర్లను నిలదీస్తనే పథకాలు అందుతాయనే భావన ప్రజల్లో మొదలైందని, ఇప్పటి వరకు చరిత్రలో జరుగని రీతిలో నిర్మల్, లగచర్ల సంఘటనలు జరిగాయని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ప్రజలు తిరస్కరించే రోజులు దగ్గర పడ్డాయని, ఈ క్రమంలో కాంగ్రెస ప్రజావంచన దినాలను నిర్వహించడం జరుగుతోందని ఆయన ఈసందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, రైతుబంధు అధ్యక్షుడు మేదరవేన కుమార్ యాదవ్, బీఆరెస్ పట్టణ అధ్యక్షుడు కాపురవేన భాస్కర్, మాజీ వైస్ ఎంపీపీ కాపురవేన శ్రీదేవి, నాయకులు అశోక్, మేడగొని రాజన్న, బుద్దె ఉదయ్, కుమారస్వామి, మైదం కుమార్, బుర్ర శంకర్, మైదం స్వప్న, కొండవేన ప్రభాకర్, వేగోలపు శ్రీనివాస్, కొండవేన సుధాకర్, గద్దల శంకర్, జాపతి శేఖర్, కలవేన సదానందం, బాద్రపు ప్రశాంత్, మట్ట రాజు, ఆసం తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## నగదు రహిత లావాదేవీలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలి

**మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**

మంథనిరూరల్ ప్రభాతవార్త:

నగదు రహిత లావాదేవీలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. మంథని కెడిసిసి బ్రాంచ్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత నగదు రహిత లావాదేవీలపై మండలంలోని పుట్టపాక గ్రామంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశానికి సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. బ్యాంకుల లావాదేవీలన్ని డిజిటలీకరణ జరిగినందున ప్రతి ఒక్కరు ఆర్థిక లావాదేవీలపై నగదు రహిత లావాదేవీలపై అవగాహన ఏర్పర్చుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంత రైతులు ప్రజల ఆర్థిక జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు సహకార బ్యాంక్ సంఘాల ద్వారా అందిస్తున్న ఋణాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కెడిసిసి బ్యాంక్ మంథని మేనేజర్ కె. ఉదయశ్రీ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు పెరిగి పోతున్నందున ఏటిఎం పిన్ నెంబర్లు, ఓటీపీ పాస్వర్డ్ ఇతరులతో పంచుకోరాదని ఎటి ఎం కార్డు పిన్ నంబర్లు తరుచుగా మార్చు కోవాలని సూచించారు. సహకార బ్యాంక్ ద్వారా పాడి పశువులు గొర్రెలు పండ్లు ఆయిల్ ఫాం తోటల పెంపకం, పాలీహౌస్లు, పవర్ టిల్లర్స్, గోదాంలకు ట్రాక్టర్లు హార్వెస్టర్లు గోల్డ్ లోన్స్ స్వయం సహాయక సంఘాలకు గృహ నిర్మాణాలు కొనుగోళ్లకు వ్యాపారస్తులకు ఉద్యోగస్తులకు వ్యక్తిగత విదేశీ విద్యా మార్టిగేజ్ ఎస్ హెచ్ జి జె ఎల్ జి ఇళ్ల రిపేరుకు ఇంటీరియర్ డెకరేషన్స్ కు పిఎంఈజిపి కార్పొరేషన్ ఋణాలు అందిస్తు న్నామని పేర్కొన్నారు. ఫిక్స్ డ్ డిపాజిట్లపై సాధారణ పౌరులకు 7.60శాతం , సీనియర్ సిటిజన్స్ కు 8.10శాతం వడ్డీ కల్పిస్తున్నామని సాధారణ పౌరులకు కుమ్యులేటివ్ ఇంట్రెస్ట్ తో కలిపి 7.82 శాతం సీనియర్ సిటిజన్స్ కు 8.35 శాతం కల్పిస్తున్నామని తెలిపారు. అంతేగాకుండా బ్యాంక్ లాకర్ సదుపాయం ఉందని తెలిపారు. అలాగే సహకార బ్యాంక్ ద్వారా అందిస్తున్న యూపిఐ ఐఎంపిఎస్ గూగుల్ పే ఫోన్ పే ఆన్లైన్ సేవలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బ్యాంక్ యందు ఖాతా కలిగిన ప్రతి ఒక్క ఖాతాదారుడు తమ ఈ ఆధార్ బ్యాంక్ లో సమర్పించి కె వైసి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ డిఈ దిలీప్, అసిస్టెంట్ మేనేజర్లు పోతరాజు సతీష్, బూడిద వసంత, సిబ్బంది యం.మహేందర్, అమరేందర్, కె.రమేష్, నాయకులు చాట్లపల్లి సంతోష్, ఎల్ల శ్రావణ్, సవాయి గణేష్, కన్నూరి సుదర్శన్, రేపాక శంకర్, పెద్ద సంఖ్యలో బ్యాంకు ఖాతా దారులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# మంథని వార్త

## రైతులు అప్రమత్తంగా ఉండాలి

**-సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**

మంథనిరూరల్ ప్రభాతవార్త:



వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ సూచించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధి మంథని మండలం సూరయ్యపల్లి, కాకర్లపల్లి, ఎక్లాస్ పూర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తూకం వేసి వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు. ప్రతీ సెంటర్ లో హమాలీల సంఖ్యను పెంచి కొనుగోళ్లను వేగిరం చేయాలని అన్నారు. వరి ధాన్యం తడవకుండా టార్పాలిన్లతో కప్పి ఉంచుకోవాలని రైతులకు సూచించారు. ఈ సందర్భంగా కేంద్రాల్లోని కొనుగోలు ప్రక్రియను పరిశీలించి సెంటర్ ఇన్చార్జీలకు పలు సూచనలు చేశారు. సింగిల్ విండో చైర్మన్ వెంట సంఘ డైరెక్టర్ ఆకుల రాజబాబు, తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు గణిత ప్రతిబాపాటవ పోటీలు

మంథని ప్రభాతవార్త



జాతీయ గణిత దినోత్సవ సందర్భంగా పెద్దపల్లి జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు తెలంగాణ ఫోరం పెద్దపల్లి జిల్లా విభాగం సోమవారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థులకు పాఠశాలకు ముగ్గురు విద్యార్థులు చొప్పున మండల స్థాయి గణిత ప్రతి భాపాటవ పోటీని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మంథనిలో నిర్వహించినారు. గణిత ప్రతి బాపటవా పోటీకి తెలుగు ఆంగ్ల మాధ్యమాల నుండి 27 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వీరు జిల్లా స్థాయి ప్రతిభ పాటవా పోటీకి ఎంపికైనారని తెలిపారు. తెలుగు మీడియం విభాగంలో ఫస్ట్ ప్లేస్ అంజన్ కుమార్, సెకండ్ ప్లేస్ పి రశ్మిత, థర్డ్ ప్లేస్ అభిషేక్, ఇంగ్లీష్ మీడియం విభాగంలో ఫస్ట్ ప్లేస్ కె రానా, సెకండ్ ప్లేస్ ఎం అజయ్, థర్డ్ ప్లేస్ మనోజ్ఞ, ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంఈఓ దాసరి లక్ష్మీ పాల్గొని విద్యార్థులకు సర్టిఫికెట్స్ క్యాష్ ప్రైస్ అందించారు. ఎం ఎన్ ఓ హరిప్రసాద్,సురేష్ కుమార్,భరత్ రెడ్డి,గణిత ఉపాధ్యాయులు, తెలంగాణ గణితఫోరం మండల అధ్యక్షులు ఎన్ పరంజ్యోతి, ప్రధాన కార్యదర్శి ఎస్ శ్రీనివాస్, పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగులు జీవన ప్రమాణ పత్రం అందజేయాలి

రామగిరి ప్రభాతవార్త:

ఉద్యోగ విరమణ పొందిన సింగరేణి ఉద్యోగులు వారికి సమీపంలో గల మీ సేవా కేంద్రంలో సంప్రదించి జీవన ప్రమాణ పత్రం అందజేయాలని రామగుండం3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియా పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం ఒక ప్రకటనలో తెలియజేశారు. కోల్ మైన్స్ పెన్షన్ స్కీం క్రింద పింఛన్ పొందుతున్న వారు, అలాగే కాంట్రిబ్యూటరీ పోస్ట్ రిటైర్మెంట్ మెడికేర్ స్కీమ్ క్రింద వైద్య సేవలు పొందుతున్న సింగరేణి విశ్రాంత ఉద్యోగులు తప్పనిసరిగా నవంబర్ మాసంలో ఈ జీవన ప్రమాణ పత్రం అందజేయాల్సి ఉంటుందని, అందజేయని వారు వెంటనే మీసేవా కేంద్రంలో రెండింటికీ విడివిడిగా జీవన ప్రమాణ పత్రం అందజేయాలని కోరారు. జీవన ప్రమాణ పత్రం అందజేయనిచో వారి పింఛన్, వైద్య సేవలు నిలిపివేయబడతాయని తెలిపారు.

# లక్ష మందితో పెద్దపల్లిలో యువశక్తి బహిరంగ సభ

- ముత్తారం మండలం నుంచి అధిక సంఖ్యలో తరలి రావాలి
- కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ

ముత్తారం, డిసెంబర్ 02, ప్రభాతవార్త.
లక్ష మందితో పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఈ నెల 4న యువశక్తి బహిరంగ సభను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనుందని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ తెలిపారు. ముత్తారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో వారు సోమవారం సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. 4న సాయంత్రం 4గంటలకు భారీ బహిరంగ సభ జరుగుతుందని, ఈ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొంటారని తెలిపారు. ముఖ్యమంత్రి ఈ సభలో గ్రూప్ 4, ఇతర వివిధ పోటీ పరీక్షల కింద ఎంపికైన 9వేల మంది అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ముత్తారం మండలంలోని ప్రతి గ్రామం నుంచి రైతులు, మహిళలు, ప్రజలను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఈ బహిరంగ సభకు అధిక సంఖ్యలో తరలించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, ముత్తారం పిఎసిఎస్ చైర్మన్ అల్లాడి యాదగిరి రావు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోవిందుల



పద్మ ఆనంద్, బిసి సెల్ మండల అధ్యక్షులు కుమారస్వామి, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు వాజీద్ పాషా, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బక్కతట్ల వినీత్, మాజీ సర్పంచ్‌లు తూటి రజిత రఫీ, పులిపాక నగేష్, వెల్గారి సంపత్ రావు, వకులా రాణి శంకర్, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గణిత ఫోరం ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్

ముత్తారం, డిసెంబర్ 02, ప్రభాతవార్త.
తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో ముత్తారం మండల విద్యా వనరుల కేంద్రంలో మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్‌ను విద్యార్థులకు సోమవారం నిర్వహించారు. శ్రీనివాస రామానుజం జయంతిని పురస్కరించుకొని ఈ పోటీలను చేపట్టారు. పోటీల్లో ఎం.ఇంద్రాణి (జడ్పిహెచ్ఎస్ ముత్తారం) మొదటి స్థానం, టి.నక్షత్ర (జడ్పిహెచ్ఎస్ ముత్తారం) రెండవ స్థానం, సి.హెచ్.అశ్వంత్ (జడ్పిహెచ్ఎస్ ఖమ్మంపల్లి) మూడవ స్థానంలో నిలిచారు. అదేవిధంగా సొసైటీ పాఠశాలకు సంబంధించి యు.అక్షయ (మోడల్ స్కూల్ దరియాపూర్) మొదటి స్థానం, ఎం.సాయికీర్తన (కెజిబివి ముత్తారం) రెండవ స్థానం, టి.సహస్ర (కెజిబివి ముత్తారం) మూడవ స్థానంలో నిలిచారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులను ఈ సందర్భంగా ఎంఇఒ ఇ.ఓదెలు అభినందించి, ప్రశంసా పత్రాలు, మెడల్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఎంఎఫ్ ముత్తారం మండల



అధ్యక్షుడు ఆర్.నారాయణ రావు, ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. టాలెంట్ టెస్ట్‌లో మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించి, జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన దరియాపూర్ మోడల్ స్కూల్‌కు చెందిన విద్యార్థి యు.అక్షయను ప్రిన్సిపల్ కేసరి సంతోష్ కుమార్ అభినం దించారు.

# ఎండపల్లి ప్రభుత్వ పాఠశాలలో మాక్ పోలింగ్

ఎండపల్లి ప్రభాతవార్త
జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాక్ పోలింగ్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. భారత ఎన్నికల నిర్వహణ, పోలింగ్, ఈవీఎంపై ఓటింగ్ విధానం, కౌంటింగ్‌పై విద్యార్థులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విద్యార్థులే ఎన్నికల్లో పోటీ అభ్యర్థులుగా మరియు సంపూర్ణ భాగస్వామ్యంతో వ్యవహరించేందుకు గాను ఎన్నికల అధ్యక్షత అధికారి, సహాయ ఎన్నికల అధ్యక్షత అధికారి, ఇతర పోలింగ్ అధికారులు గా వివిధ హోదాల బాధ్యతలను విద్యార్థులు నిర్వహించారు. భారత దేశంలోని ప్రజాస్వామ్య వ్యవస్థ లో జరుగుతున్న రాజకీయ నేతల ఎన్నికల విధానంగా గూర్చి సంపూర్ణ అవగాహనతో కల్పించేందుకు ఉపాధ్యాయ బృందం వారి వారి అనుభావాలను వ్యక్తీకరించారు. ఎన్నికల పోటిలో ఉన్న అభ్యర్థులు నాయకత్వ లక్షణాలను ఎలా పెంపొందించుకోవడం అనే పలు అంశాలను ఒడిసి పట్టారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎండపల్లి ప్రధానోపాధ్యాయుడు బొమ్మ కంటి శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాలలో ఇలాంటి ఎకార్యక్రమాలు నిర్వహించడం వలన భారత




దేశంలో పల్లెల్లో విద్యార్థి దశ నుంచి ఎన్నికల ప్రక్రియ ఏ విధంగా జరుగుతుందనేది అవగతం అవుతుందన్నారు. కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులతో పాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలపై జానపద బృందం కళాజాత ప్రదర్శన

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సోమ వారం జిల్లా కలెక్టర్ ఆదేశా నుసారం ప్రజాపాలన దినోత్స వాల సందర్భంగా జానపద కళాకారులచే ప్రభుత్వ పథకాలను ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కళాకారులు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పాటల రూపంలో ప్రజలకు అర్థమ య్యేలా వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి మహేందర్, గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, నాయకులు ఒరుగల శ్రీనివాస్, చాట్ల విజయభాస్కర్, పురుషోత్తమ అనిల్ గౌడ్, ఎల్లయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కరాటేలో గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థికి ఎస్సై అభినందన

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని బతికపల్లి గ్రామానికి చెందిన వడకపురం జశ్వంత్ పూణేలో జరిగిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి మొదటి బహుమతి గోల్డ్ మెడల్ సాధించిన సందర్భంగా పెగడపల్లి ఎస్సై రవి కిరణ్ సోమవారం జశ్వంత్ ను, ఉత్తమ రిఫరీ రివార్డ్ సాధించిన కరాటే మాస్టర్ క్యాస రాజశేఖర్ ను అభినందించారు.

## ఎన్నారైల చేయూత

-పేద విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

ధర్మపురి, ప్రభాతవార్త:



ఆస్ట్రేలియాలో ఉంటున్న వసుదేవ కుటుంబానికి చెందిన ఎన్నారైలు అందించిన విరాళాలతో ధర్మపురి లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఏడుగురు పేద విద్యార్థిని విద్యార్థులకు సోమవారం సైకిళ్ళను పంపిణీ చేశారు. గత కొంతకాలం నుండి సదరు ఎన్నారై మిత్రులు నిరుపేద విద్యార్థులకు పలు రకాలుగా సాయం అందిస్తున్నారు. అందులో భాగంగా దూర ప్రాంతాల నుండి కాలినడకన వచ్చే విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేయాలని భావించారు. తదుపరి జగిత్యాలకు చెందిన సామాజిక సేవకుడు సామ ఉమాపతిని సంప్రదించి తమ తరపున పేద విద్యార్థులకు సైకిళ్ళు పంపిణీ చేయాలని డబ్బులు పంపారు. వాటితో ఆయన 7 సైకిళ్లను కొనుగోలు చేసి, ధర్మపురిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విజయవంతమైన ఉచిత కంటి ఆపరేషన్లు

గొల్లపల్లి ప్రభాతవార్త :




గొల్లపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, భీమ్ రాజ్ పల్లి బొమ్మన కుమార్ (బీబీకే) సౌజన్యంతో, రేకుర్తి కంటి ఆసుపత్రి చైర్మన్ లయన్ కొండ వేణుమూర్తి, వైస్ చైర్మన్ లయన్ చిదుర సురేష్ సహకారంతో శుక్రవారం భీమ్ రాజ్ పల్లి గ్రామంలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి భారీ స్పందన లభించిన విషయం తెలిసిందే. ఈ కంటి వైద్య శిబిరానికి వివిధ గ్రామాల నుంచి నేత్ర సంబంధిత వ్యాధులతో బాధపడే రోగులు శిబిరానికి రాగా 70 మందిని పరీక్షించగా 30 మందిని కంటి ఆపరేషన్ కోసం గుర్తించారు. వీరిలో 30 మందికి కంటి వైద్యులు ఆపరేషన్ నిర్వహించగా విజయవంతంగా పూర్తయింది. వీరిని లయన్స్ క్లబ్, రేకుర్తి కంటి ఆసుపత్రి వారు తిరిగి అదే గ్రామానికి బస్సులో పేషంట్లను తీసుకువచ్చి దింపారు. కంటి ఆపరేషన్ చేయించుకున్న వారు లయన్స్ క్లబ్, బి బి కె నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆపరేషన్లు విజయవంతం కావడం పట్ల అధ్యక్షులు ముస్కు కరుణాకర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ బొమ్మెన కుమార్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సాయిని నరహరి, కోశాధికారి పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

గొల్లపల్లి, ప్రభాతవార్త:



గొల్లపల్లి మండలం లోని వెనుగుమట్ల గ్రామంలో శివ మార్కండేయ స్వామి ఆలయం లో బండారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో, గురుస్వామి మార్త గంగాధర్ ఆదివారం అయ్యప్ప మహాపడిపూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. మహాపడి పూజ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామియే శరణం అయ్యప్ప.. శరణంశరణం అయ్యప్ప.. స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో వెనుగుమట్ల మార్మోగింది. ఈమహా పడిపూజ మహోత్స వానికి మండలం తో పాటు ఇతర ప్రాంతాల నుండి పెద్దఎత్తున అయ్యప్ప స్వాములు తరలివచ్చారు. అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మరణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు. అనంతరం అయ్యప్ప స్వాములు, భక్తులకు బండారి శ్రీనివాస్ అన్నప్రసాదం అందించారు. పూజా కార్యక్రమం లో పద్మశాలి సంఘం అధ్యక్షులు స్వర్గం లక్ష్మీ నారాయణ, ఉపాధ్యక్షులుసామల గంగాధర్, ఆలయ కమిటీ సభ్యులు వాసం తిరుపతి, గాజెంగి శ్రీనివాస్, వాసం గంగాధర్, పెద్దూరి సత్తయ్య, గౌరి లక్ష్మీపతి, ఎనగందుల నవీన్, పెద్దసంఖ్యలో భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విజయాలపై కళాకారుల అవగాహన

ముత్తారం, డిసెంబర్ 02, ప్రభాతవార్త.



కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది కానున్న సందర్భంగా చేపడుతున్న ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా ప్రభుత్వ విజయాలపై ముత్తారం మండలంలోని సర్వారం, లక్కారం, మచ్చుపేట గ్రామాలలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళా బృందం ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆరు గ్యారెంటీలు, ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై కళాకారులు తమ ఆట పాటలతో అవగాహన కల్పించారు. ఈ నెల 7 వరకు ప్రజా పాలన విజయోత్సవ కళా యాత్ర జిల్లా వ్యాప్తంగా కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాకారులు ఇల్లందుల మల్లేష్ గౌడ్, బుర్ర శంకర్ గౌడ్, శైలేంద్ర రాజన్న, ఢిల్లీ వెంకటస్వామి, కన్నూరి రేణుక, నారగోని సరిత, జక్కుల స్వప్న, శ్రీవల్లి తదితరులున్నారు.

# రామగుండంలో నాణ్యమైన వైద్యం ప్రతి నిరుపేదకు అందేలా ప్రత్యేక ప్రణాళిక

**- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

**- ప్రభుత్వ నర్సింగ్ కళాశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే**

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండంలో నాణ్యమైన వైద్యం ప్రతి నిరుపేదకు అందే విధంగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. గోదావరిఖనిలో ప్రభుత్వ నర్సింగ్ కళాశాలను శిలాఫలం ఆవిష్కరించి, రిబ్బన్ కట్ చేసి ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సోమవారం ప్రారంభించారు. అదేవిధంగా రామగుండం నియోజక వర్గంలో ఉన్న ట్రాన్‌స జెండర్లను దృష్టిలో ఉంచుకొని మైత్రి ట్రాన్స్ క్లినిక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రామగుండం పారిశ్రామిక ప్రాంతాన్ని మంత్రి శ్రీధర్‌బాబు సహకారంతో పూర్తి స్థాయిలో మెడికల్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వం కూడా పూర్తి సహాయ, సహకారాలు అందజేస్తుందని తెలిపారు. గడీల పాలనకు తెరపడి ప్రజా పాలన అధికారంలోకి వచ్చి నేటితో సంవత్సర కాలం పూర్తయిందని అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యపు పాలనలో అసంపూర్తిగా వదిలేసిన మెడికల్ కాలేజీ పూర్తి స్థాయిలో నిర్మించామని అన్నారు. తల్లి జన్మనిస్తే వైద్యుడు జీవం పోస్తున్నాడని, వైద్యుడు దైవంతో సమానమని, దేవుడి తరువాత అంతలా రెండు చేతులెత్తి మొక్కే ప్రతి రూపం వైద్యుడని అన్నారు. సమాజంలో వైద్యులకు, వైద్య రంగానికి ప్రత్యేకమైన గుర్తింపు ఉంటుందని తెలిపారు. నర్సింగ్ కాలేజీ విద్యార్థులు మదర్ థెరిసాను మార్గదర్శకంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ హిమబిందు సింగ్, గోదావరిఖని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్, సీనియర్ నాయకులు పాతపల్లి ఎల్లయ్య తదితరులున్నారు.





# విద్యుత్ సరఫరా పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- ముఖ్యమంత్రి సభ నిర్వహణ స్థలం ఏర్పాట్ల పరిశీలన**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొనే సభా ప్రాంగణం వద్ద విద్యుత్ సరఫరాకు సంబంధించిన పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష డిసెంబర్ 4న ముఖ్యమంత్రి పాల్గొనే సభా ప్రాంగణం (పెద్ద రంగంపల్లి సబ్ స్టేషన్ సమీపం) వద్ద జరుగుతున్న ఏర్పాట్లను డిజిఎన్‌పిడిసిఎల్ ఎండి.వరుణ్ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ లక్ష మంది ప్రజలతో భారీ బహిరంగ సభ డిసెంబర్ 4 సాయంత్రం పెద్దపల్లి జిల్లాలో జరుగనున్నదని, ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరవుతారని, ఇక్కడ అవసరమైన విద్యుత్ సంబంధిత పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి పాల్గొనే సాయంత్రం జరుగుతున్న నేపథ్యంలో వెలుతురుకు ఎటువంటి సమస్య లేకుండా లైటింగ్ ఏర్పాట్లు ఉండాలని అన్నారు. స్టేజ్‌పై బ్యాక్ గ్రౌండ్‌లో ఎల్‌ఈడి స్క్రీన్, ఆడియోసిస్టంలకు విద్యుత్ కనెక్షన్ పక్కాగా అందించాలని అన్నారు. ముఖ్యమంత్రి పాల్గొనే సభలో గ్రూప్ 4, ఇతర వివిధ పోటీల పరీక్షల కింద ఎంపికైన 9వేల మంది అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలను పంపిణీ చేయడం జరుగుతుందని,ఈ సభలో రుణ మాఫీ జరిగిన రైతులు, పెద్ద సంఖ్యలో మహిళలు, ప్రజలు పాల్గొనే అవకాశం ఉన్నందున అవసరమైన ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని కలెక్టర్ తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా సభాస్థలి వద్ద పార్కింగ్ సదుపాయాలను కలెక్టర్ పరిశీలించి, అక్కడ చేయాల్సిన ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఆర్డీఓ గంగయ్య, కమిషనర్ వెంకటేష్, తహశీల్దార్ రాజ్‌కుమార్, ఈఈ ఆర్‌అండ్‌బి భావ్‌సింగ్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.



# ముఖ్యమంత్రి పర్యటన సజావుగా జరిగేలా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలి

**- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**

**- సిఎం పర్యటన సందర్భంగా అధికారులతో సిపి సమీక్ష**

పెద్దపల్లి జిల్లా క్రైం, ప్రభాతవార్త.

పెద్దపల్లిలో ఈ నెల 4న ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, కార్యక్రమం సజావుగా జరిగేలా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అధ్యక్షతన రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి డిసిపి, ఎసిపిలు, సిఐలు, ఎస్ఐలతో బందోబస్తు ఏర్పాట్లు, పార్కింగ్‌స్థలాలు, విఐపిలు వచ్చే మార్గాలు, ప్రవేశ మార్గాలు, సభకు వచ్చే ప్రజల రాకపోకల సౌకర్యం, ట్రాఫిక్ మార్గ దర్శకాలపై, ప్రధాన రహదారులు, పార్కింగ్ ప్రత్యేక ప్రాంతాల గుర్తింపు అనుగుణంగా ఏర్పాట్లు, వివిధ శాఖల సమన్వయం, అత్యవసర పరిస్థితిలో అంబులెన్స్, ఫైర్ సర్వీస్ గురించి, బందోబస్తు విధులకు సంబంధించిన డ్యూటీ ఛార్జ్ స్పష్టంగా కేటాయింపు, స్పెషల్ టీమ్‌ల ఏర్పాట్లు తదితర అంశాలపై సమీక్ష సమావేశంలో సిపి అధికారులతో చర్చించి, సలహాలు, సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి చేతన, మంచిర్యాల డిసిపి భాస్కర్, అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఎసిపి రమేష్, పెద్దపల్లి ఎసిపి కృష్ణ, మంచిర్యాల ఎసిపి ప్రకాష్, జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఎసిపి రవికుమార్, సిసిఎస్ ఎసిపి వెంకటస్వామి, టాస్క్‌ఫోర్స్ ఎసిపి మల్లారెడ్డి, ట్రాఫిక్ ఎసిపి నర్సింహులు, ఎఆర్ ఎసిపి సుందర్ రావు, వివిధ వింగ్స్ ఇన్‌స్పెక్టర్‌లు, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.




# స్వామివారి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

**-- బ్రహ్మోత్సవాలకు హాజరైన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి**

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

శ్రీ దుప్ప మల్లిఖార్జున స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అన్నారు. మినీ కొమురవెల్లిగా పేరుగాంచిన జమ్మికుంట మున్సిపాలిటీలోని శ్రీదుబ్బ మల్లిఖార్జున స్వామి ఆలయంలో సోమవారం ప్రారంభమైన బ్రహ్మోత్సవాలకు హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి ఆలయ అధికారులు, పూజారులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతరలో నిర్వహించిన మల్లన్న స్వామి కళ్యాణమోత్సవ కార్యక్రమంలో పెద్దపట్నంలో





పాల్గొని భక్తులతో కలిసి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వామి వారి ఆశీస్సులతో నియోజకవర్గ అభివృద్ధి కృషి చేస్తానని పేర్కొన్నారు. జాతర ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పోల్నేని సత్యనారాయణ రావు, జమ్మికుంట పిఎసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, పోడేటి రామస్వామి, మల్లిఖార్జున్, పర్లపల్లి రమేష్, ఆలయ అధికారులు, పూజారులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**-- దేవాలయాల అభివృద్ధికి కృషి..... ప్రణవ్**

హుజురాబాద్ నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని, త్వరలోనే ఆలయ కమిటీలు నియమించి దేవాలయాల అభివృద్ధికి మరింత తోడ్పాటును అందిస్తామని, దానికి నిదర్శనమే సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన నిధులే ఇందుకు నిదర్శమని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ తెలిపారు. మినీ కొమురవెల్లిగా పేరుగాంచిన జమ్మికుంట మున్సిపాలిటీలోని శ్రీదుబ్బ మల్లిఖార్జున స్వామి ఆలయంలో సోమవారం ప్రారంభమైన బ్రహ్మోత్స వాలకు వొడితల ప్రణవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి ఆలయ అధికారులు, పూజారులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతరలో నిర్వహించిన మల్లన్న స్వామి కళ్యాణమోత్సవ కార్యక్రమంలో పెద్దపట్నంలో పాల్గొని భక్తులతో కలిసి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో దేశిని కోటి, ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, పూదరి శివ కుమార్ గౌడ్, ఎండి. సలీం, మేడిపల్లి రవీందర్, పెద్ది కుమార్, ముద్దమల్ల రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

# జనవాసాల మధ్య వడ్ల రైస్‌మిల్

**-- తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆ కాలనీవాసులు**

బోయినిపల్లి, ప్రభాత వార్త:

బోయినిపల్లి మండలం రత్నంపేట గ్రామంలో గత కొన్ని సంవత్సరాల నుంచి ఈ వడ్ల రైస్‌మిల్ వల్ల ఇక్కడ ఉన్న స్థానిక నివాస ప్రజలు తీవ్ర ఇబ్బందులు, దుమ్ము, ధూళి, ఉనుక వల్ల, గాలికి ఇండ్ల పై వ్యాపిస్తూ ఉండలేని పరిస్థితులలో అలాగే తీవ్ర అనారోగ్యాల పాలై ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామ కార్యదర్శికి, మండల అధికారులకు దృష్టికి తీసుకు వచ్చిన కూడా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ కార్యాలయం అధికారులు, జిల్లా ఆరోగ్య శాఖ అధికారి ఈ వడ్ల రైస్ మిల్ యాజమాన్యం పై చర్యలు తీసుకోని, వడ్ల రైస్ మిల్ డస్ట్ పైకి లేవకుండా మరమ్మత్తులు చేపట్టుకోవాలని, వడ్ల రైస్ మిల్ యాజమాన్యానికి ఆదేశాలు జారీ చేయాలని రత్నంపేట కాలనీ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



## అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- పెద్దపల్లిలో జరిగే సీఎం సభను విజయవంతం చేయండి.**

**ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్**

పెగడపల్లి ,ప్రభాతవార్త:



అన్ని వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ప్రభుత్వ విప్,ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. పెగడపల్లిలో సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు అందిన ఫలాల గురించి ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. ఈనెల నాలుగవ తేదీన పెద్దపెల్లి లో జరిగే సీఎం సభకు నియోజవర్గం నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ముఖ్యమంత్రి 50 వేల ఉద్యోగాలను ఒక సంవత్సరంలోపే ఇచ్చారన్నారు. రైతులకు రెండు లక్షల లోపు ఉన్న రుణాలను మాఫీ చేశామన్నారు. రైతు రుణమాఫీ కోసం ఇప్పటివరకు సుమారు 20వేల కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని, అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ చేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. గత ప్రభుత్వ పాలకులు రైతుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించలేదు, రైతులే నేరుగా మిల్లర్లతో మాట్లాడుకొని వడ్ల అమ్ముకునే పరిస్థితి ఉండేది అన్నారు. గత పాలకులు ఎక్కడైనా రైతుల గూర్చి, వడ్ల కొనుగోలు విషయంలో ఇబ్బంది ఉందని పత్రికా ముఖంగా వివరించిన దాఖలు లేవన్నారు. పాలకులు మిల్లర్లు లోపకారి ఒప్పందంతో రైతులను వడ్ల కటింగ్ తో నిండుగా మోసం చేసారన్నారు. గత ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న ఈశ్వర్ వరి ధాన్యం కొనుగోలుపై అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించలేదని, కొనుగోలు కేంద్రాల వద్దకు వెళ్లి రైతుల బాధలు పట్టించుకున్న దాఖలు లేవన్నారు. జిల్లాకు సంబంధించి 72 వేల మంది రైతులకు రుణమాఫీ చేశామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల కుప్పగా రాష్ట్రాన్ని మార్చి దివాలా స్థితిలోకి తీసుకెళ్లిందన్నారు. అయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలు చేస్తూ, ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటవ తేదీన వేతనాలు వారి అకౌంట్లో జమ చేస్తున్నామన్నారు. రైతులకు సంబంధించిన డబ్బులు సొసైటీ వారు ఏం చేశారని అడిగినందుకు మాపైన సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని పేర్కొన్నారు. రైతు భరోసా కూడా త్వరలో అమలు చేసి తీరుతామన్నారు. గత ప్రభుత్వంలో సంక్షేమ శాఖ మంత్రి వ్యవహరించిన ఒక్క వసతి గృహాన్ని అయినా నియోజవర్గంలో నిర్మించలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ధర్మపురి నియోజవర్గానికి ఇంటిగ్రేటెడ్ హాస్టల్ సముదాయం మంజూరు చేయించానన్నారు. ప్రజల సంక్షేమ విషయంలో ప్రభుత్వం ఎక్కడ రాజీ పడే ప్రసక్తి లేదని తెలిపారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇచ్చిన హామీలు 10 సంవత్సరాలు పాలనాలో ఉన్న అమలు చేయలేదని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన సంవత్సరంలోపు పథకాలన్నీ అమలు చేస్తున్నామని, హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేసి తీరుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు బుర్ర రాములు గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు ఒరుగల శ్రీనివాస్, నాయకులు సంధి మల్లారెడ్డి, కడారి తిరుపతి, బండారి శ్రీనివాస్, ఆకుల విష్ణు,ఇస్లావత్ రవి నాయక్, తడగొండ రాజు, సింగసాని స్వామి, పురుషోత్తం అనిల్ గౌడ్, కొత్త శ్రీనివాస్, మందపల్లి అంజయ్య, మద్దెల సుధీర్, చెట్ల కిషన్, మధు గౌడ్, కట్ల శ్రీనివాస్,దీకొండ మహేందర్, కట్ల సత్తయ్య, చాట్ల ప్రశాంత్, పన్నాటి నవీన్, అంజయ్య,సుంకె దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపకురాలికి దరఖాస్తుల ఆహ్వానం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీబీవీ కళాశాలలో ఖాళీగా ఉన్న నర్సింగ్ పోస్టుకు అతిథి అధ్యాపకురాలిగా పనిచేసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వసంత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల మహిళా అభ్యర్థులు కళాశాల ప్రత్యేక అధికారికి దరఖాస్తు చేసుకోవాలి కోరారు. 20242025 గాను విధులు నిర్వర్తించడానికి దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు దరఖాస్తులను మూడు రోజుల గడువులోపు స్థానిక కేజీబీవీలు కళాశాలలో సమర్పించాలన్నారు. స్థానిక జిల్లా అభ్యర్థి అయి ఉండి, ఎంఎస్సీ నర్సింగ్ లేదా బిఎస్సీ నర్సింగ్ పూర్తి చేసిన అభ్యర్థులు దరఖాస్తులకు అర్హులని పేర్కొన్నారు.

## 10 సంవత్సరాల పాలనలో అరెస్టులు,తప్పుడు పనులు చేసింది మీరే..

**-కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ**

తంగళ్ళపల్లి,డిసెంబర్ 2,ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశం సోమవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ మాట్లాడుతూ 10 సంవత్సరాల పాలనలో అరెస్టులు,తప్పుడు పనులు చేసింది బిఆర్ఎస్ పార్టీ నాయకులె అని అన్నారు.ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేసి రాక్షస ఆనందం పొందింది నిజం కాదా అని ప్రశ్నించారు.ఇప్పుడేమో పత్తిత్తు మాటలు మాట్లాడం అవివేకమని అన్నారు.దళితులను కించపరుస్తూ నానా బూతులు తిట్టినా నేత నీతులు మాట్లాడం విడ్డూరంగా ఉందన్నారు.తప్పు చేసిన వారిని అరెస్టు చేసే అధికారం పోలీసులకు లేదా అని తెలిపారు.చట్టాలు ఏ పార్టీలకు అతీతం కాదు, ఎవ్వరికి ప్రత్యేక చట్టాలు లేవు అని అన్నారు.ప్రభుత్వ భూములను కబ్జా చేసి అందినకాడికి దోచుకున్నది మీరు,రాబోయే కాలంలో అన్ని బయట పెడుతాం అని అన్నారు.ప్రజా పాలన స్ఫూర్తితో జరుగుతున్న ప్రజాపాల దినోత్సవాలను నిర్వీర్యం చేయడానికే కుట్ర పన్నారని అన్నారు. కేసులు పెట్టించి,ఇబ్బందులకు గురి చేసే సంస్కృతి కేకే మహేందర్ రెడ్డి కి లేదు అని స్పష్టం చేశారు. స్థానికుడు కాబట్టే ఈ ప్రాంతానికి మంచి చేసేందుకు తనవంతుగా కృషి చేస్తున్నాడు అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అధికారులకు పూర్తి స్వేచ్ఛను ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ఐఏఎస్ లను, ఐపీఎస్ లను తిట్టడం మానుకోవాలని సూచించారు. ఏవైనా న్యాయపరమైన అంశాలు ఉంటే నేరుగా అధికారులకు సూచించవచ్చని పేర్కొన్నారు.కేకే మహేందర్ రెడ్డి ఈ ప్రాంత వాసి ఈ ప్రాంతానికి సేవ చేయాలని దృక్పథంతో వచ్చిన వ్యక్తి అని అన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరసింగం గౌడ్,జిల్లా కమిటీ నాయకులు లింగాల భూపతి,మహేష్,మండల కమిటీ నాయకులు బైరనేని రాము,ఆసాని సత్యనారాయణ రెడ్డి, పొన్నాల పరశురాం,అరెపల్లి బాలు, మిరాల శ్రీనివాస్ యాదవ్ ఇగ్బాల్, బాలసాని శ్రీనివాస్,ఎగుర్ల ప్రశాంత్, కోల శంకర్,గుగ్గిల భరత్,చిలక శ్రీనివాస్, గట్టు లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## కార్యకర్తకు ప్రమాద బీమా చెక్కును అందజేసిన బిఆర్ఎస్ పార్టీ

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త



జగిత్యాల మండలం రూరల్ గుల్ల పేట్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త మేడపట్ల లక్ష్మణ్ ప్రమాదవశాత్తు చనిపోయారు వారికి పార్టీ సభ్యత్వ ప్రమాద బీమా ఉండటంతో ప్రమాద బీమా చెక్కు 2లక్షలు వారి కుటుంబ సభ్యులకు అందజేసిన జిల్లా తొలి మహిళ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ పార్టీకి కార్యకర్తలే కన్న బిడ్డలు అని వారికి ఏ కష్టం వచ్చినా ఎల్లవేళలా అండగా ఉంటామని కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు ఆనంద రావు గుల్లపేట మాజీ సర్పంచ్ తిరుపతి మాజీ ఎంపిటిసి సురేందర్ రెడ్డి రూరల్ మండలం నాయకులు గంగా రెడ్డి పట్టణ ప్రధాన కార్యదర్శి ఆనందరావు నాయకులు చింత గంగాధర్ మ్యకల పవన్ తదితరులు ఉన్నారు

## టీ 1104 యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

*భీమదేవరపల్లి డిసెంబర్ 2 ప్రభాతవార్త:*

టీ 1104 యూనియన్ హనుమకొండ రూరల్ డివిజన్ నూతన కమిటీ ఎన్నికయ్యారు. సోమవారం రోజున జిల్లా ప్రెసిడెంట్ వెంకటరమణ జిల్లా సెక్రటరీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కొత్తకొండ హరిత హోటల్ లో ఏర్పాటు చేయగా ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు షకీల అహ్మద్, ఎన్పీడీసీఎల్ కంపెనీ అడిషనల్ సెక్రెటరీ రంగారావు హాజరు కాగా రూరల్ డివిజన్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## 3న సదరం స్లాట్ బుకింగ్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

దివ్యాంగుల వైద్య నిర్ధారణ పరీక్షల కోసం డిసెంబర్ 3న మంగళవారం ఉదయం 11.35గంటల నుంచి మీసేవా కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఆర్.రవీందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తగా సదరం సర్టిఫికెట్ కావాల్సిన వారు, తాత్కాలిక సదరం సర్టిఫికెట్ ఉన్న వారు రెన్యూవల్ కొరకు దరఖాస్తు చేసుకోవాలని, సదరం క్యాంప్ మొదటి గురువారం డిసెంబర్ 5న, మూడవ గురువారం డిసెంబర్ 19న పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో, రెండవ గురువారం డిసెంబర్ 12న, చివరి శుక్రవారం డిసెంబర్ 27న గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కొత్తగా సదరం సర్టిఫికెట్ కావాల్సిన వారు ఇంతకు మునుపే మీ సేవ కేంద్రంలో స్లాట్ బుక్ చేసినట్లయితే మీరు ఇచ్చిన మొబైల్ నెంబర్‌కు డిపార్ట్‌మెంట్ ద్వారా క్యాంప్ యొక్క వివరాలు మెసేజ్ (ఎస్ఎంఎస్) ద్వారా వస్తాయని, మొబైల్ ఫోన్ తప్పనిసరిగా క్యాంప్‌కు తీసుకొని రావాలని ఆయన తెలిపారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం తనిఖీ

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ గ్రామం గోపాల్ రావు పేట లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు అందించే మధ్యాహ్నం భోజనని మండల ఐకేపీఎపీయం వి.గంగాధర్ పరిశీలించడం జరిగింది భోజనం నాణ్యత ప్రమాణాలు విద్యార్థులకు అందించే రోజు వారీ మెను స్టాక్ రిజిస్టర్ తదితర అంశాలను పరిశీలించి భోజన నాణ్యత గురించి విద్యార్థులను అడిగి తెలుసుకోవడం జరిగింది ఇంచార్జి హెడ్ మాస్టర్ సత్యనారాయణ సీనియర్ ఉపాధ్యాయులు ఆర్.వెంకటేష్ వారితో ఉన్నారు

## ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్

జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం జరిగి నప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి,డిఆర్ఓ విజయలక్ష్మి , వరంగల్ ,నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి లు, డిఆర్డిఓ కౌసల్య దేవి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి పాల్గొని ప్రజ ల సమస్యల పైన వచ్చి న ఫిర్యాదులను స్వీకరించి సత్వరమే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులు 10,011 కాగా 9,347 దరఖాస్తులను పరిష్కరించడమైనదని, నిన్న జరిగిన ప్రజావాణి దరఖాస్తులో కలిపి 772 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని పరిష్కరించుటకు సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ సమస్యల పై వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారు ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి లో 108 దరఖాస్తులు వచ్చాయని ఎక్కువగా భూ సంబంధిత సమస్యల పై 53 దరఖాస్తులు రాగా, జిల్లా కలెక్టరేట్ సూపరింటెంట్ 6, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ 5, పోలీస్ శాఖ 2, జిల్లా విద్యాశాఖ 4, జిల్లా, వ్యవసాయశాఖ 1, జిడబ్ల్యూసి 8, రీజనల్ కోఆర్డినేటర్స్ 1, జిల్లా ఉపాధి శాఖ 2, డిస్ట్రిక్ట్ సివిల్ సప్లై 3, డిఆర్డిఓ 17, లీడ్ బ్యాంకు మేనేజర్ 2, జిల్లా పంచాయతీ శాఖ 2, బీసీ సంక్షేమ శాఖ 1, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ 1 దరఖాస్తులు వచ్చాయని వాటిని సంబంధిత జిల్లా అధికారులు పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమానికి వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్సుల అతివేగం

*నడికూడ,ప్రభాతవార్త:*

గ్రామాలకు వచ్చే స్కూల్ వ్యాన్‌ల అతివేగం కొందరి తల్లి దండ్రులను ఆందోళన కలిగిస్తుంది.ప్రైవేటు స్కూళ్లల్లో చదివించే తల్లిదండ్రులు వారి పిల్లలను స్కూల్ వ్యాన్ ఎక్కించి స్కూల్‌కు పంపించామని అనుకు టున్నారు కాని కొందరు స్కూల్ వ్యాన్ డ్రైవర్లు వ్యాన్‌లు అతివేగంగా నడుపుతున్నారని గ్రామాల్లో పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు.పిల్లలను తీసుకెళ్లే వ్యాన్‌లు అజాగ్రత్తగా నడుపుతున్నా సంబందిత అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినపడుతున్నాయి.రోడ్డు క్రాసింగ్‌ల వద్ద గ్రామాల్లో మూలమలుపుల వద్ద డ్రైవర్లు జాగ్రత్తలు పాటించకపోతే ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి.పాఠశాల విద్యార్థులను తీసుకెళ్లే స్కూల్ బస్సులు నిబంధనలు పాటించకుండా నడుపుతున్నా సంబందిత అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.బసు డ్రైవర్లకు యూఫామ్,వ్యాన్‌లో అటెండర్ కూడా ఉండాలి కాని కొన్ని బస్సుల్లో కనపడడం లేదు.స్కూల్ యాజమాన్యాలు జాగ్రత్తలు పాటించాలని కొందరు తల్లి దండ్రులు కోరుతున్నారు.